ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 309 పేజీలు: 12 వెల: 6.50

## కాలిఫోర్నియాలో భూకంపం

## దక్షిణ కొరియా అధ్యక్షుడి కొంపముంచిన సతీమణి బ్యాగ్

5లో

# నాలెడ్జ్ హబ్‌గా ఎపి



శుక్రవారం విశాఖలో డీప్ టెక్ ఇన్నోవేషన్ సదస్సును ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

### మనిషి జీవితంలో అంతర్భాగమైన టెక్నాలజీ
### ఫ్యూచర్ సిటీగా విశాఖ
### రెండు లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్
### లాజిస్టిక్స్ వ్యయం తగ్గించేందుకు ప్రణాళికలు
### డీప్‌టెక్ ఇన్నోవేషన్ సదస్సులో సిఎం చంద్రబాబు వెల్లడి

**విశాఖపట్నం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఎపిని నాలెడ్జ్ హబ్‌గా చేయడమే లక్ష్యంగాపనిచేస్తున్నామని ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు తెలి యజేశారు. స్థానిక ఓ హోటల్లో నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్‌టెక్ ఇన్నోవేషన్ సదస్సు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ముఖ్యమంత్రి మాట్లాడుతూ 90వ దశకంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి తక్కువగా మాట్లాడుకునేవారు. ఈ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి హైదరాబాద్ లో హైటెక్ టవర్‌ను నిర్మించి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం అని అన్నారు. ఆ తర్వాత తాను 14రోజులు పాటు అమెరికాలో పర్యటించి అనేక ఐటీ కంపెనీలు ఏపీకి తీసుకు రావడంలో విజయవంతం అయ్యాయమని వివరించారు. ఆనాడు ఐటీ రంగంలో తాను తీసుకున్న విప్లవాత్మక మార్పులే ఇందుకు కారణం అని చెప్పారు. అప్పట్లో రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలు అంతంత మాత్రంగానే ఉండేవని అవి ఇప్పుడు గణనీయంగా పెరిగాయని తెలిపారు. కాలక్రమేణా రాష్ట్రంలో ఐటీ విప్లవంతోపాటు వ్యవసాయ పారిశ్రామిక విప్లవాలు కూడా వచ్చాయని ముఖ్యమంత్రి చెప్పారు. జీవితంలో టెక్నాలజీ ఒక భాగమైపోయిందని దీనిలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనించి ముందుకు సాగాలని లేకుంటే గ్లోబల్ లెవెల్‌లో టెక్నాలజీతోపాటు పడలేమని ఆయన అన్నారు. ప్రధాని మోడీ కూడా ఐటీ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో టెక్‌కంపెనీలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ,రియల్ టైం గవర్నెన్స్‌లో మన రాష్ట్రం ముందంజలో ఉందని డ్రోన్ల విప్లవానికి >>2




శుక్రవారం విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి సురేష్‌గోపి. చిత్రంలో రాష్ట్రమంత్రి దుర్గేష్

## వారసత్వ సంపద పరిరక్షణకు కృషి
### కేంద్రమంత్రి సురేష్ గోపి
### 3రోజులపాటు కృష్ణవేణి సంగీత నీరాజనం

**విజయవాడ.డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ సాంస్కృతిక,కళా వారసత్వ సంపదలను పరిరక్షించేందుకు ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని కేంద్రమంత్రి సురేష్ గోపి స్పష్టం చేసారు. సంగీత పర్యాటకం, వారసత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర,రాష్ట్రప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వశాఖలు సంయుక్తంగా విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో >>2

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై 'సిట్'

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరుగురు సభ్యులతో కూడిన సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్‌లాల్‌కు బాధ్యతలు అప్పగించారు. సిట్ సభ్యులుగా సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వర్, డీఎస్పీలు అశోక్ వర్ధన్ గోవిందరావు,డిఎస్పీలు బాలసుందర్ రావు, రత్తయ్యలను నియమించారు. ప్రతి 15 రోజులకు ఒక సారి కేసు పురోగతిపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. సిట్‌కు పూర్తి స్థాయి అధికారాలు అప్పగించింది.
పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కాకినాడలో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. >>2



### ఎపిలో రూ.1,046 కోట్లతో
## 18 ఫ్లైఓవర్లు
### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
### లోక్‌సభలో వైఎస్సార్సీ ఎంపి మిధున్‌రెడ్డి ప్రశ్నకు సమాధానం

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారులపై రూ.1,046కోట్లతో చేపట్టిన 18 ఫ్లైఓవర్ల నిర్మాణాలు వివిధదశల్లో ఉన్నాయని కేంద్ర రవాణా, రహదారి శాఖమంత్రి నితిన్ గడ్కరి తెలిపారు.ఎన్‌హెచ్216ఎపై మోరంపూడి, ఉండ్రాజవరం జంక్షన్, జొన్నాడ, తేతలి, కైకరం వద్ద నిర్మిస్తున్న ఐదువంతెనలు 2025 ఏప్రిల్ 2 నాటికి పూర్తి అవుతాయని తెలిపారు. ఎన్‌హెచ్16పై గొలగమూడి జంక్షన్, నెల్లూరు టీ జంక్షన్‌ల వద్ద నిర్మిస్తున్న 2 వంతెనలు 2025 సెప్టెంబర్ 11కి, విశాఖపట్నం ఎయిర్‌పోర్టు జంక్షన్ వద్ద నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ 2025 ఫిబ్రవరి 15కి, గుంటూరు మిర్చి యార్డు వద్ద నిర్మిస్తున్న వంతెన జనవరి 6వ తేదీ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఎన్‌హెచ్16పై నాగులుప్పలపాడు గ్రోత్‌సెంటర్, రాజుపాలెం జంక్షన్‌ల వద్ద తలపెట్టిన వంతెనల నిర్మాణాలకు అనుమతి లేఖలు ఇచ్చామని, ఇదే జాతీయ రహదారిలో రాజుపాలెం క్రాస్‌రోడ్డు, జొన్నతాళి క్రాస్‌రోడ్డు, చెవ్వూరు క్రాస్‌రోడ్డు, రణస్థలంటౌన్ పోర్షన్‌తో >>2



## విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు చర్యలు
### సిఎండిలతో సమీక్షా సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ పాలనలో నిర్వీర్యమైన విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ రంగానికి సంబంధించి ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కంల సీఎండీలతో మంత్రి గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే 6 నెలలకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, సరఫరాతో పాటు పలు అంశాలను చర్చించారు. ఆరు నెలలకు సంబంధించి విద్యుత్ వినియోగం, డిమాండ్‌లకు అనుగుణంగా ఏ విధంగా విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలి అనే దానిపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాలు ప్రజలకు భారంకాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు భారం లేకుండా విద్యుత్ కొనుగోళ్లు ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు >>2

### ఎస్సీ విద్యార్థుల శిక్షణకు
## 7 ఐఐటి, నీట్ కోచింగ్అకాడెమీలు
### సిఎం చంద్రబాబు

**విజవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:**ఐఐటీ , వైద్యవిద్య, ఇతర జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో ఎస్సీ విద్యార్థులు ప్రవేశాలు పొందడమే ఆశయంగా పరిశ్రమించే విద్యార్థుల కోసం ఏపీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు."" ఎక్స్ "వేదికగా ఆయన వెల్లడించిన సమాచారాన్ని అనుసరించి ఈ ఏడాది నుంచే కార్పొరేటు విద్యా సంస్థలకు దీటుగా 7 ఐఐటీనీట్ కోచింగ్ అకాడమీలను అందుబాటులోకి తీసుకు రానుంది. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా >>2





వాగ్గేయకారుల చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి సురేష్‌గోపి,రాష్ట్రమంత్రి దుర్గేష్

# వారసత్వ సంపద పరిరక్షణకు కృషి

>> వేదికైన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమానికి కేంద్ర మంత్రి సురేష్ గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక సలహాదారు జ్ఞానభూష్, రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్,ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పోడపాటితో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాగ్గేయకారుల చిత్రపటాన్ని కేంద్ర,రాష్ట్రమంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సురేష్ గోపి మాట్లాడుతూ కృష్ణవేణి సంగీత నీరాజనం 2వ ఎడిషన్ ప్రారంభోత్సవంలో మీ అందరితో కలిసి పాల్గొనడంగర్వకారణంగా ఉందన్నారు. కేరళలోని ట్రావెన్‌కోర్ రాయల్టీ యొక్క అమూల్యమైన సహకారం, ప్రత్యేకించి స్వాతి తిరునాల్, కొన్ని అత్యంత అద్భుతమైన కర్నాటక కృతులను స్వరపరిచారు. ఇది కేరళలో ఇలాంటి పండుగకు ఇతివృత్తం కావచ్చునన్నారు. ఇటువంటి సంఘటనలు ఈ సంప్రదాయాలకు నివాళులర్పించడం మాత్రమే కాకుండా, ప్రాంతాల అంతటా మన సాంస్కృతిక వారసత్వం యొక్క పరస్పర అనుసంధానంపై మరింతగా పెంచుతాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. విజయవాడకు రావడం నా సొంత ఇంటికి వచ్చినట్లు ఉంది. కర్నాటక సంగీతాన్ని విజయవాడ నగర వాసులకు పరిచయం చేయడం చాలా సంతోషంగా ఉంది. అన్నమాచార్య, త్యాగరాజు, రామదాసులాంటి వ్యక్తులు ఈ గడ్డమీద పుట్టారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సంగీతం, సంస్కృతి, పర్యాటకం, ఆధ్యాత్మిక సంపదను ప్రదర్శించడం ద్వారా "సంగీత పర్యాటకాన్ని" ప్రోత్సహిస్తోన్న మహత్తర కార్యక్రమంగా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని అభివర్ణించారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల ఆర్ట్ సలహాదారు జ్ఞాన భూషణ్ మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజుల పాటు (డిసెంబర్ 6,7,8,తేదీల్లో) కార్యక్రమం జరుగుతుందన్నారు. 3 రోజుల్లో 35 ప్రదర్శనలు, 140 మంది ప్రతిభావంతులైన కళాకారులు, అనుభవజ్ఞులైన మేస్త్రోలతో ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో అయితే కళలు విలసిల్లుతాయో ఆ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కళలు, సంస్కృతి దేదీప్యమానంగా వెలుగొందుతాయన్నారు. రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పోడపాటి మాట్లాడుతూ రాష్ట్ర కళలు, సంగీతం, సంస్కృతి, సంప్రదాయాలను అద్భుతంగా వివరించి చెప్పిన తేజస్వి సంగీతం గొప్పదనాన్ని చక్కగా వర్ణించారు. మలయాళంలో కేంద్ర మంత్రి సురేష్ గోపిని పొగడ్తలతో ముంచెత్తారు. కార్యక్రమంలో టూరిజం శాఖ సెక్రటరీ వినయ్ చంద్, ఎండి కే. ఆమ్రపాలి, కేంద్ర, రాష్ట్ర టూరిజం అధికారులు పాల్గొన్నారు.. తొలుత తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆహార, చేనేత, హస్తకళలు ఉత్పత్తులు ప్రదర్శించిన స్టాల్స్ ను పరిశీలించిన వారిలో కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రి టూరిజం శాఖ ఉన్నతాధికారులు, తదితరలు ఉన్నారు.

# నాలెడ్జ్ హబ్‌గా ఏపి

>> నాంది పలకడం పరిపాలన సౌలభ్యం మరింత అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఏపీ ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామని ఇందులో భాగంగా సుమారురెండు లక్షల కోట్ల రూపాయలను గ్రీన్ హైడ్రోజన్ పై ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే గ్రీన్ కారిడార్లను ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు టెక్నాలజీ రంగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని కానీ జనాభా తరోయ్ మనకు కొదవలేనంత మానవ వనరుగా మారిందని సీఎం చంద్రబాబు చెప్పారు. లాజిస్టిక్ కాస్ట్ పెరుగుతోందన్న విషయం చాలామంది తన దృష్టికి తీసుకువచ్చారని దీనిని తగ్గించేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా 1098లో విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చామని తద్వారా ఈ రంగంలోనే మంచి ఫలితాలను సాధిస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో తయారు పుతున్న వివిధ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి గుర్తింపు రావాలని తన ఆకాంక్షిస్తున్నని ఎందుకు ఆయా వర్గాలు కృషి చేయాలని చంద్రబాబు కోరారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త ఒక ఐటీ నిపుణుడు ఎదగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రతన్‌టాటాను తాను ఆదర్శంగా తీసుకొని పనిచేశా ని పారిశ్రామికవేత్తలు కూడా ఆయన మార్గాన్ని అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.

చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ మాట్లాడుతూ విజన్ 2047లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పలు లక్ష్యాలతో ముందుకు వెళుతున్నారని ప్రతి ఏడాది 15శాతం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడా నికి ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతం చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మాజీ చీఫ్ సెక్రటరీ టక్కర్ మాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో అనేక దేశ విదేశీ సంస్థలు మనతో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నాయని తెలిపారు. స్టార్టప్ కంపెనీలు పెద్ద సంఖ్యలో మన రాష్ట్రంలో ఏర్పాటు కానున్నా యని వివరించారు. జీఎంఆర్‌టీ చైర్మన్ కుటుంబ బరాపు మాట్లాడుతూ 2014-15లో ముఖ్య మంత్రి చంద్రబాబు దావోస్‌లో పర్యటించిన తర్వాత మన రాష్ట్రానికి అనేక కంప నీలు తరలివచ్చాయని చెప్పారు. టెక్నాలజీ పరంగా ముందున్న మన రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉం దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టెక్‌ఎగ్జిబిషన్‌ను సందర్శించారు.

## ఏపిలో రూ.1,046 కోట్లతో 18 ఫ్లైఓవర్లు

>> పాటు ఎన్‌హెచ్44పై కియా వద్ద తలపెట్టిన ఫ్లై ఓవర్ల నిర్మాణాలకు బిడ్లు పిలిచామని అన్నారు. ఎన్‌హెచ్16లో శ్రీసిటీ జీరో పాయింట్, చిల్లకూరు సెంటర్ వద్ద తలపెట్టిన ఫ్లై ఓవర్ల నిర్మాణాలకు బిడ్డుపిలవాల్సి ఉందని నితిన్ గడ్కరి వివరించారు.లోక్‌సభలో నిన్న వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు.వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒక ప్రకటనలో వెల్లడించింది.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై 'సిట్'

>> ఇటీవల కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు తరలిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గుర్తించారు. ఆ క్రమంలో ఆ బియ్యం న్యూ ఉన్న నౌకను సీజ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించిన విషయం విధితమే. అయితే ఇటీవల అమరావతిలో సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. వీరిద్దరి భేటీలో కాకినాడ పోర్టు నుంచి బియ్యం చర్చించారు., ఇ దే అంశంపై ఇటీవల కేబినెట్ భేటీలో చర్చించినట్లు సమాచారం. ఆ క్రమంలో తాజాగా కాకినాడ నుంచి బియ్యం అక్రమ రవాణాపై సిట్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరోవైపు కాకినాడ పోర్ట్‌లో దాదాపు 40 శాతానికి పైగా వాటాను చైర్మన్ కేవీ రావుపై గత ప్రభుత్వంలోని వైసీపీ పెద్దలు ఒత్తిడి తీసుకు వచ్చారనే ఆరోపణలు వచ్చాయి. ఇదే అంశంపై సీఎం చంద్రబాబు సైతం స్పందించారు. ఆ క్రమంలోవైకాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే సిట్‌ను ఏర్పాటు చేసారు.దర్యాప్తులో భాగంగా సిట్..వివిధ ప్రభుత్వ శాఖలు సంబం ధించిన సమాచారం అందించేందుకు సహకరించాలని సూచించింది.



శుక్రవారం ఒడిశాలోని ఉపర్‌బేద ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బాల్యస్నేహితులను కలుసుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు చర్యలు

>> సూచించారు. గత ఐదేళ్ల పాటు చేసిన చారిత్రాత్మక తప్పిదాలు ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు గుదిబండగా మారాయని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని, అందుకు అనుగుణంగానే విద్యుత్ రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలూ ఎదురు కాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో ఉత్పత్తిని డిమాండ్ మేరకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఏ ఏ ప్రాంతాల్లో, ఏఏ కాలాల్లో విద్యుత్ వినియోగం పెరుగుతుందో, ఎప్పుడు తగ్గుతుందో పరిశీలించి దానికి తగినట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు సూచించారు. అదే విధంగా లోఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా, ఫౌల్ట్రీ రంగాలకు ఇచ్చే రాయితీలపై అధికారులతో మంత్రి చర్చించారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందించే ఉచిత విద్యుత్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలన్నారు. రాబోయే 6 నెలల కాలానికి విద్యుత్ రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలు లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని మంత్రి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అలసత్వం కారణంగా గ్రామాల్లో నెలకొన్న అంధకారాన్ని తొలగించేదుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో భ్రష్టుపట్టిన ఎల్ఈడీ వీధిదీపాల ప్రాజెక్టుకు జీవం పోసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. పంచాయతీలకు గుదిబండగా మారిన వీధిదీపాల నిర్వహణను మళ్లీ కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇంధన సామర్థ్య సేవల సంస్థ (ఈఈఎస్ఎల్)కు అప్పగించే విషయాన్ని పరిశీలిస్తోంది. ఇందుకోసం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో నియమించిన కమిటీ ఇప్పటికే రంగంలో దిగింది. ఎల్ఈడీ వీధిదీపాల ప్రాజెక్టును తిరిగి ప్రారంభించేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం పూర్తిచేసి పది రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. గ్రామాల్లో సంప్రదాయ ట్యూబ్‌లైట్ల స్థానంలో ఎల్ఈడీ వీధిదీపాలు ఏర్పాటుచేసే ప్రాజెక్టును 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించారు. ఎల్ఈడీలు ఏర్పాటు చేయడానికంటే ముందు ప్రతి సంవత్సరం విద్యుత్తు ఛార్జీలకు దాదాపు రూ.338.95 కోట్లు వరకు ఖర్చు అయ్యేది. ఆ తర్వాత ప్రతి ఏడాదికి విద్యుత్తు ఛార్జీల ఖర్చు రూ.169.47 కోట్లకు తగ్గడం గమనార్హం. ఇలా రెండేళ్లు చక్కగా సాగిన ప్రాజెక్టుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అనేక అడ్డంకులను సృష్టించారు. ఈఈఎస్ఎల్‌కి బిల్లులు భారీగా బకాయి పెట్టారు. పంచాయతీలు, గ్రామ సచివాలయాలకు వీధిదీపాల నిర్వహణను అప్పగించారు. దీంతో వాటి నిర్వహణ అధ్వానంగా తయారైంది. రెండున్నరేళ్ల క్రితం గ్రామాల్లో 95 ఎల్ఈడీ దీపాలు వెలిగేవి. రాష్ట్రంలో 22.22 లక్షల ఎల్ఈడీ దీపాలంటే అందులో 15 లక్షలు వరకు వెలగడం లేదు. ఎల్ఈడీ వీధిదీపాల ప్రాజెక్టు నిర్వహణలో కీలకమైన ఈఈఎస్ఎల్‌కి చెల్లించాల్సిన బకాయిలు రూ.570 కోట్లకు చేరాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈఈఎస్ఎల్‌తో జరిగిన ఒప్పందంలో కుంభకోణం ఉందన్న అనుమానంతో గత ప్రభుత్వం అనేక విచారణలు చేయించింది. అవకతవకలకు ఆస్కారమే లేదని దర్యాప్తు సంస్థలు తేల్చేశాయి. 2017 నుంచి పదేళ్ల వరకు వాటి నిర్వహణ చేపట్టేందుకు ముందుకొచ్చింది. ఎల్ఈడీల ఏర్పాటుతో యూనిట్‌కు సరాసరి రూ.56 చొప్పున ఆదా అయిన విద్యుత్తు ఛార్జీల ఖర్చులో ఈఈఎస్ఎల్‌కి రూ.45 (80% ) చెల్లించాలి. మిగిలిన రూ.11 (20% ) తిరిగి పంచాయతీలకే జమకానుంది. సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, జెన్ కో ఎండీ చక్రధర్ బాబు, ట్రాన్ కో జేఎండీ కీర్తి చేకూరితో పాటు డిస్కం ల సీఎండీలు, పలువురు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 7 ఐఐటి,నీట్ కోచింగ్ అకాడెమీలు

>> ఏర్పాటు చేయనున్న ఐఐటీనీట్ కోచింగ్ అకాడమీలను ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా అందుబాటులోకి తీసుకురానున్నారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు సంబంధించిన 3 నీట్ ఐఐటీ కోచింగ్ అకాడమీలున్నాయి. వీటిని కూడా 201419 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో అడవితక్కెళ్ల పాడు(గుంటూరు), చిన్నటేకూరు(కర్నూలు), ఈడుపుగల్లు(విజయవాడ)లో నెలకొల్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో అదనంగా ఒక్క కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయలేదు.తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడింటిని అందుబాటులోకి తీసుకువచ్చేలే చర్యలు చేపట్టినట్లు సీఎం చంద్రబాబు వివరించారు. వీటిని విజయనగరం జిల్లా చీపురుపల్లి, తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం, అనంతపురం జిల్లాలోని బి.పప్పూరు, విశాఖపట్నంలోని శ్రీకృష్ణాపురం, ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ, పశ్చిమగోదావరి జిల్లాలోని ద్వారకా తిరుమల, చిత్తూరు జిల్లాలోని కుప్పంలో ఏర్పాటు చేయనుంది. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే ఉన్న గురుకులాల్లోనే ఈ అకాడమీలకు అదనపు వసతులు కల్పిస్తారు. 1,120 మంది విద్యార్థుల ఎంపికకు అవకాశం : కొత్తగా ఏర్పాటు కానున్న ఐఐటీనీట్ కోచింగ్ అకాడమీల్లో 1,120 మంది విద్యార్థులకు శిక్షణ అందించనున్నారు. ఈ ఏడాది ఇప్పటికే విద్యాసంవత్సరం ముగింపునకు వచ్చినందున పదో తరగతి పాసైన విద్యార్థుల నుంచి కాకుండా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల మార్కులు, తల్లిదండ్రుల అంగీకారం ఆధారంగా 560 మంది ఎంపిక చేసి ఉచిత శిక్షణ అందించాలని అధికారులు నిర్ణయించారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన మూడు ఐఐటీనీట్ కోచింగ్ అకాడమీల ఎస్సీ విద్యార్థులకు ఉచిత శిక్షణ కారణంగా ఇప్పటి వరకు 1,614 మంది ఐఐటీ, నీట్ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించారు. గత 8 ఏళ్లలో జేఈఈ ప్రవేశ పరీక్షలకు ఈ అకాడమీలకు చెందిన 1,261 మంది విద్యార్థులు హాజరుకాగా 800 మంది అర్హత సాధించారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అదనంగా మరో 7 అకాడమీలు అందుబాటులోకి రానుండటంతో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు మరింత లబ్ధి చేకూరే అవకాశముంది. పదోతరగతిలో సాధించిన మార్కులను ప్రాతిపదికగా తీసుకుని ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతమైన విద్యార్థులను ఎంపిక చేసి ఐఐటీ, నీట్ ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇస్తారు. సాధారణ గురుకులాలకు భిన్నంగా ఇక్కడి విద్యార్థులకు డిజిటల్ బోధన, ప్రత్యేక స్టడీ మెటీరియల్, ఇతర అత్యుత్తమ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురానున్నారు.ఎక్కువ మంది సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యార్థులు జాతీయ స్థాయి ప్రవేశాల్లో అర్హత సాధించేలా శిక్షణ ఇచ్చేందుకు ఇప్పటికే నైపుణ్యం కలిగిన అధ్యాపకులను ఎంపిక చేశారు. ఆర్థిక శాఖ నుంచి అనుమతి వచ్చిన వెంటనే తరగతులు ప్రారంభించేలా సాంఘిక సంక్షేమ గురుకులాల సొసైటీ అధికారులు తదుపరి చర్యలు తీసుకుంటున్నారు.ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా ఏడు ఐఐటీనీట్ కోచింగ్ అకాడమీలు అందుబాటులోకి వస్తాయని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు." ఎక్స్ "లోనే మరో పోస్టులో జీరో టాలరెన్స్ విదానంతో వెళ్తాం. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలనుకునే వారికి ముసుగు తొలగిస్తామని తెలిపారు. త్వరలో టూరిజం పాలసీ కూడా తీసుకొస్తాం. అమరావతి, పోలవరాన్ని పట్టాలెక్కించాం. గోదావరికృష్ణాపెన్నా నదులు అనుసంధానం చేస్తే రాష్ట్రంలో కరవు ఉండదు. సూపర్6 లో ఇచ్చిన దీపం2 పథకం అమలు చేశాం. 48 గంటల్లోనే సిలిండర్ కు డబ్బులు అందిస్తున్నాం. లబ్ధిదారులకు నేరుగా అందించే విధానాన్ని త్వరలో తీసుకొస్తాం 150 రోజుల్లో లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టాం. రూ.860 కోట్లతో రోడ్లపై గుంతలు పూడ్చుతున్నాం. గౌడలకు 10 శాతం మద్య షాపులు కేటాయించాం.

దూపదీపనైవేద్యాలకు రూ.10 వేలకు పెంచాం. వేద విద్య అభ్యసించిన వారికి రూ.3 వేలు భృతి అందిస్తున్నాం. రైతులకు పెట్టిన 1670 కోట్ల బకాయిలు చెల్లించాం. పాడి రైతులకు 90 శాతం రాయితీతో షెడ్లు నిర్మిస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లు, నక్కపల్లి, కృష్ణపట్నం ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నాం. ఓర్వకల్లులో 300 ఎకరాలు డ్రోన్ హబ్ కు కేటాయించాం. రైల్వే జోన్ కు భూమి కేటాయించాం..త్వరలో ప్రధాని మోదీ భూమి పూజ చేస్తాం. డిసెంబరులో లక్ష ఇళ్లు గృహ ప్రవేశాలు నిర్వహిస్తాం. గ్రామాల్లో 3, పట్టణాల్లో 2 సెంట్ల ఇంటి జాగా ఇస్తాం. సంసద సృష్టించి ఆదాయంపెంచి, మళ్లీ పేదల సాధికారతకు ఖర్చు చేస్తాం. సూపర్ 6 హామీలను పూర్తిగా నెరవేర్చడమే కాదు. అదనంగా మరిన్ని పథకాలు అమలు చేస్తాం, అని స్పష్టం చేశారు.అమరావతి, పోలవరం, విద్యుత్ రంగం విధ్వంసం చేశారు. ఐదేళ్ల పెట్టుబడి దారుల్లో నమ్మకం పోయింది. ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఏమీ కల్పించలేదు. ఐదేళ్ల పాటు రాష్ట్రం విష వలయంలో చిక్కింది. ఆస్తుల సృష్టి లేదు...ఆదాయం పెరగలేదు. ఆదాయం తగ్గింపుతో పాటు పన్నులు పెంచారు. బటన్లు నొక్కేందుకు అప్పులు తెచ్చారు...ఆస్తులు తాకట్టు పెట్టారు.

మేము అధికారంలోకి రాగానే 7 శ్వేత పత్రాలు విడుదల చేశాం. స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపకల్పన చేశాం. ప్రజలు 21 మంది ఎంపీలను గెలిపించడంతో ఢిల్లీలో పలుకుబడి పెరిగింది. కేంద్ర సహకారం లేకుంటే రాష్ట్రం ఏమయ్యేదో తెలిసేది కాదు. రాష్ట్రాన్ని వెంటిలేటర్ నుండి ఇప్పుడే వెలికి తీశాం. 150 రోజుల్లో ఎన్నో పథకాలు, నిర్ణయాలు, పాలసీలు తెచ్చాం. సంపద సృష్టించి, ఉపాధి మార్గాలు పెంచాలని ముందుకెళ్తున్నాం. ఏ రాష్ట్రంలో లేని విధంగా 6 పాలసీలు తెచ్చాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకెళ్తున్నాం. సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 5 హామీల అమలపై సంతకం చేశాం. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నా మన్నారు. రూ.4 వేలు సామాజిక పెన్షన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఏపీ. ధనిక రాష్ట్రాలు కూడా ఇవ్వడం లేదన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-12-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి ఉ.11.06
ధనిష్ఠ సా.4.50
వర్జ్యం : రా.11.47-1.20
దు.ఉ.6.33-8.06
శుభసమయం : ఉ.7.58-8.30,
సా.3.00-4.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** అరుదైన ఆహ్వానాలను అందుకుంటారు. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృషభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. భూముల వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** మానసిక వత్తిడి అధికంగా ఉంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**సింహం:** కొత్త వారితో పరిచయాలు ఏర్పడతాయి. ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**కన్య :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఋణాలు తీరుతాయి.

**తుల :** పనులు అనుకున్న రీతిలో పూర్తికాగలవు. పాత బాకీలు వసూలవుతాయి.

**వృశ్చికం:** ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. మంచి చెడులను వివరించి చెప్పే పెద్దలు సలహాలు మేలును చేకూరుస్తాయి.

**ధనుస్సు:** కార్యాలయంలో మీ శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం:** ఊహించని ఆహ్వానాలను అందుకుంటారు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలను పొందుతారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. కళారంగాల వారికి అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 06/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 543860
2nd Prize Rs.7000/- 88876
3rd Prize Rs.3500/-
00821 01137 12949 21271 28765
33334 55470 56802 71871 79383
4th Prize Rs.200/-
1460 3500 4235 4372 4694
5747 6544 6567 7527 9490
5th Prize Rs.100/-
1198 3790 4269 4514 5882
6386 6485 7074 8337 9422
6th Prize Rs.50/-
0046 1530 2946 4699 7162 8529
0054 1588 3022 4793 7189 8630
0188 1762 3028 5044 7256 8702
0241 1851 3473 5148 7309 8855
0294 1969 3720 5563 7312 8963
0342 2066 3819 5678 7333 9039
0424 2076 3829 5783 7504 9240
0505 2078 3923 5800 7537 9287
0526 2154 3950 6015 7561 9346
0638 2266 4030 6437 7582 9379
0659 2348 4040 6516 7654 9429
0671 2514 4128 6708 8026 9554
0810 2602 4176 6741 8036 9585
1097 2643 4361 6885 8081 9629
1140 2742 4425 6947 8430 9998
1276 2815 4476 7107 8444
1332 2829 4510 7125 8509

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 781886
2nd Prize Rs.7000/- 72620
3rd Prize Rs.3500/-
00067 08381 09730 26219 39547
48882 52203 59158 66509 72176
4th Prize Rs.200/-
0292 1346 2712 3724 5101
6017 6788 9275 9619 9626
5th Prize Rs.100/-
0056 3047 3764 4125 5014
8720 8748 9142 9656 9891
6th Prize Rs.50/-
0002 1252 3671 5344 6639 8757
0010 1475 3698 5350 6666 8760
0117 1688 3884 5377 6685 8879
0207 1859 4002 5414 6727 8888
0285 1888 4040 5449 7063 8959
0303 2345 4070 5458 7397 9121
0356 2346 4161 5559 7510 9159
0365 2576 4353 5633 7577 9191
0414 2622 4376 5666 7817 9258
0460 2718 4561 5792 7825 9437
0481 2727 4807 5877 7955 9495
0492 2896 5070 5922 8008 9670
0613 2911 5091 5945 8393 9676
0837 2933 5147 6053 8481 9709
1009 3214 5213 6373 8492 9934
1082 3430 5235 6524 8582
1169 3603 5260 6549 8644

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 896442
2nd Prize Rs.7000/- 26391
3rd Prize Rs.3500/-
01458 07951 11645 23971 27178
41060 45702 73902 80733 83920
4th Prize Rs.200/-
1260 2036 3552 3898 4159
5129 5399 7644 7669 8095
5th Prize Rs.100/-
2252 2726 3572 3999 4775
6466 6708 7004 7213 9282
6th Prize Rs.50/-
0053 1650 3780 5749 7679 8637
0189 1733 3825 5753 7727 8727
0266 1896 4117 5860 7844 8753
0284 1909 4138 5961 7856 8784
0645 1967 4263 6067 7868 9210
0898 2039 4326 6133 7882 9212
0900 2082 4414 6234 7911 9245
0962 2197 4572 6317 7998 9275
1119 2521 4582 6381 8072 9350
1163 2933 4599 6627 8126 9373
1237 3230 4651 7180 8201 9462
1248 3253 4684 7292 8231 9554
1249 3284 4794 7320 8232 9590
1322 3308 5043 7440 8356 9645
1365 3410 5113 7501 8434 9656
1443 3468 5441 7514 8459
1609 3535 5514 7540 8522

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 639145
2nd Prize Rs.7000/- 76545
3rd Prize Rs.3500/-
00318 03622 06332 25556 35222
35560 57791 69644 84279 98014
4th Prize Rs.200/-
1263 4064 5071 5964 6701
6859 7606 8668 8696 9367
5th Prize Rs.100/-
0506 1138 2781 3226 4245
5984 7133 7205 7533 8247
6th Prize Rs.50/-
0039 2251 4736 5911 7308 9006
0321 2298 4797 5925 7337 9007
0372 2498 4930 5946 7521 9057
0455 2626 4994 5947 7652 9070
0802 3012 5105 6086 7698 9137
0919 3346 5177 6088 7765 9185
1040 3459 5225 6128 7778 9209
1124 3774 5315 6156 7792 9212
1269 3849 5318 6315 7913 9225
1367 4207 5338 6548 8103 9268
1715 4236 5470 6570 8226 9284
1849 4378 5665 6585 8229 9286
1913 4419 5739 6647 8482 9346
2107 4524 5747 6668 8534 9458
2137 4546 5767 6850 8656 9836
2180 4562 5774 7125 8687
2184 4640 5860 7166 8802

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 596411
2nd Prize Rs.7000/- 57072
3rd Prize Rs.3500/-
00555 10892 27243 40080 61476
68811 72597 83892 92184 96034
4th Prize Rs.200/-
0070 2103 3416 3743 4635
4704 5148 6746 7575 8153
5th Prize Rs.100/-
0087 0627 2884 3647 5179
6212 6423 7312 9027 9129
6th Prize Rs.50/-
0061 2063 4024 5711 7089 8721
0230 2267 4300 5742 7135 8735
0263 2571 4333 5865 7178 8936
0542 2936 4410 5880 7198 9092
0618 3082 4571 5895 7225 9113
0656 3178 4911 6125 7282 9221
0673 3213 4968 6239 7455 9305
0835 3404 4984 6456 7527 9397
1008 3516 5025 6478 7553 9463
1052 3594 5072 6509 7693 9545
1067 3674 5086 6663 8290 9566
1226 3774 5258 6744 8323 9806
1390 3779 5294 6779 8416 9911
1426 3815 5357 6959 8442 9927
1892 3881 5359 6986 8510 9964
1944 3949 5395 6997 8542
2041 3975 5542 7049 8585

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 174119
2nd Prize Rs.7000/- 61717
3rd Prize Rs.3500/-
06582 12801 28852 31494 59720
65077 70926 74303 82040 99237
4th Prize Rs.200/-
0157 1246 2848 5557 5904
6019 7332 7449 7789 9293
5th Prize Rs.100/-
2213 2650 3292 3882 3906
4177 4750 6547 8441 9663
6th Prize Rs.50/-
0075 1397 2855 5384 6686 8559
0186 1562 2873 5470 6731 8590
0200 1629 2980 5520 6891 8595
0393 1674 3996 5811 6964 8696
0427 1679 4295 6105 7032 8837
0527 1740 4371 6112 7155 8984
0734 1860 4492 6122 7229 9104
0812 1901 4586 6169 7257 9115
0972 1905 4682 6294 7430 9154
0979 1920 4753 6322 7468 9340
0987 1967 4954 6328 7533 9373
1140 2171 5016 6331 7730 9527
1204 2312 5052 6371 7764 9627
1228 2390 5068 6466 7775 9817
1286 2549 5091 6586 8147 9899
1305 2561 5202 6636 8263
1376 2660 5264 6684 8360

## THE GOVERNMENT OF BODOLAND
Results of 06/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 228450
2nd Prize Rs.7000/- 54471
3rd Prize Rs.3500/-
05255 06641 08080 29492 42109
45862 61489 65619 80379 94009
4th Prize Rs.200/-
2211 3205 4849 5306 6535
7164 7537 8292 9551 9926
5th Prize Rs.100/-
2950 3004 3840 4296 4668
5446 5894 6389 6815 8664
6th Prize Rs.50/-
0016 1578 3408 4353 6523 8576
0094 1718 3424 4384 6579 8686
0125 1833 3433 4409 6687 8786
0215 1919 3543 4837 7170 8844
0263 1998 3592 4855 7287 9057
0285 2015 3660 5210 7308 9212
0522 2023 3743 5229 7403 9233
0533 2029 3809 5254 7484 9321
0802 2068 3936 5484 7671 9336
1074 2100 3946 5526 7811 9355
1177 2159 3985 5584 7896 9594
1371 2351 4176 5748 8059 9607
1388 2369 4223 5811 8134 9622
1399 2698 4231 6198 8207 9629
1416 2700 4268 6438 8310 9726
1427 3169 4317 6440 8380
1567 3233 4330 6519 8386

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 415291
2nd Prize Rs.7000/- 14617
3rd Prize Rs.3500/-
21087 37427 49958 56687 70131
88450 94864 95419 95829 97042
4th Prize Rs.200/-
0829 1543 2188 2628 4440
4467 5121 5773 8888 9098
5th Prize Rs.100/-
0691 1317 2349 2870 3463
4116 4728 5396 8021 8291
6th Prize Rs.50/-
0046 2118 3620 5649 6903 8052
0097 2236 3716 5673 6985 8242
0135 2458 3900 5809 7060 8256
0517 2607 3916 5887 7080 8382
0647 2609 3935 6163 7185 8389
0751 2611 4226 6242 7282 8502
0788 2612 4278 6448 7439 8540
0858 2902 4592 6450 7444 8709
0968 3124 4760 6472 7452 8727
1147 3227 4838 6542 7574 8782
1308 3234 4878 6554 7593 9080
1377 3257 4920 6559 7618 9313
1515 3354 5038 6577 7649 9504
1631 3369 5236 6579 7684 9601
1706 3556 5312 6795 7708 9634
1844 3562 5314 6797 7710
2106 3583 5566 6806 8020

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 723844
2nd Prize Rs.7000/- 76159
3rd Prize Rs.3500/-
05784 09182 21795 39743 61553
84150 88762 92257 96024 98655
4th Prize Rs.200/-
0826 0900 1566 2761 2934
3193 3417 5883 6519 9142
5th Prize Rs.100/-
0841 2237 2357 6232 6983
7163 7367 7783 9253 9713
6th Prize Rs.50/-
0113 2175 3684 4719 6897 8082
0114 2185 3746 4875 6908 8181
0202 2206 3754 4880 7074 8351
0331 2286 3799 4926 7107 8397
0848 2298 3817 5059 7419 8538
1111 2352 3818 5143 7564 8643
1175 2425 3840 5223 7614 8679
1372 2648 3953 5232 7662 8722
1424 2749 3993 5556 7698 8728
1684 2788 4074 5745 7717 9084
1804 2948 4165 5793 7745 9324
1819 2963 4204 5905 7746 9454
1909 3026 4263 5972 7815 9680
1968 3071 4391 6136 7824 9753
1993 3239 4393 6641 7994 9804
2070 3295 4595 6815 8006
2126 3552 4656 6843 8044

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 338585
2nd Prize Rs.7000/- 45504
3rd Prize Rs.3500/-
04268 08812 14291 19511 27169
30444 66101 68557 90901 99335
4th Prize Rs.200/-
1180 4027 5901 6031 6188
6498 6555 7547 8025 8624
5th Prize Rs.100/-
0825 0864 0917 0923 3621
5123 5854 6459 6904 9029
6th Prize Rs.50/-
0216 1831 3603 4823 6783 8304
0396 1865 3624 4924 6826 8427
0408 2179 3646 4955 7046 8472
0449 2197 3705 5110 7088 8722
0479 2372 3714 5152 7123 8732
0486 2374 3753 5156 7243 8796
0487 2376 4032 5167 7253 8813
0673 2389 4057 5386 7256 8844
0770 2440 4092 5413 7481 8965
0835 2512 4134 5428 7631 9084
1348 2794 4206 5653 7803 9143
1363 2817 4225 6046 7818 9464
1448 2977 4277 6124 7830 9603
1450 3092 4360 6489 7915 9706
1589 3150 4362 6547 7927 9956
1766 3228 4445 6581 8002
1791 3428 4484 6588 8205

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 795240
2nd Prize Rs.7000/- 84410
3rd Prize Rs.3500/-
16774 27160 38625 49837 51904
62504 73449 73647 73810 95638
4th Prize Rs.200/-
0228 1446 5760 6484 6675
6892 6913 8066 8096 9168
5th Prize Rs.100/-
1009 1146 1479 2911 3245
4548 5354 5426 8804 9100
6th Prize Rs.50/-
0001 1681 3867 6010 7558 8682
0075 1774 3977 6297 7761 8711
0575 1950 4018 6450 7765 9113
0617 2191 4117 6468 7780 9150
0618 2396 4289 6473 7848 9162
0859 2461 4512 6504 7854 9355
0940 2527 4545 6614 7859 9385
0969 2680 4724 6626 7978 9401
0970 2682 4727 6667 8037 9417
0976 2826 4826 6777 8045 9419
1036 3089 5089 6854 8099 9542
1095 3095 5225 6984 8114 9547
1243 3139 5425 7050 8131 9555
1245 3171 5584 7068 8166 9601
1334 3269 5598 7091 8284 9771
1491 3395 5772 7193 8556
1511 3467 6001 7296 8587

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 859924
2nd Prize Rs.7000/- 59139
3rd Prize Rs.3500/-
15807 26161 37761 48208 59559
61681 72656 83508 83600 94520
4th Prize Rs.200/-
0400 1062 3018 3467 3654
4324 4896 6517 7610 8992
5th Prize Rs.100/-
0546 0682 3548 4856 6123
6346 7805 8321 8811 9461
6th Prize Rs.50/-
0025 2530 4030 5584 6375 8193
0066 2693 4286 5741 6383 8217
0231 2756 4294 5766 6414 8460
0262 2942 4512 5778 6628 8677
0296 2949 4565 5837 6707 8684
0629 3194 4829 5869 6711 8701
0684 3334 4832 5920 6801 8878
0901 3486 4901 5943 6802 9032
1052 3630 4905 5960 7079 9054
1188 3662 4944 6004 7106 9197
1269 3671 5051 6045 7156 9336
1508 3711 5087 6095 7287 9344
1699 3803 5093 6105 7486 9660
2171 3850 5261 6137 7703 9798
2241 3881 5262 6196 7817 9960
2294 3947 5359 6347 7976
2375 3959 5424 6354 8105



డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రఘురామ

## డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు

**విజయవాడ,,డిసెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి::**భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా. బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం అసెంబ్లీ సమావేశ మందిరంలో రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి రఘురామ కృష్ణ రాజు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ కమిటికి అధ్యక్షునిగా అంబేద్కర్ అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో రాజ్యాంగాన్ని రచించుటలో కీలక పాత్ర పోషించారని ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు. ఆనాడు సమాజంలోని పలు కులాల వెనుకబాటు తనాన్ని గుర్తించి త్వరితగతిన ఆయా కులాల వెనుకాటు తనాన్నిరూపు మాపేందుకు రాజ్యాంగంలో ప్రత్యేకంగా రిజర్వేషన్లను పొందుపర్చారని అన్నారు. మన దేశానికి ప్రపంచంలోనే ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఘణత అంబేద్కర్ కే దక్కుతుందని ఉప సభాపతి పేర్కొన్నారు. నేడు దేశమంతా అంబేద్కర్ సేవలను కొనియాడుతోందని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంబేద్కర్ సేవలకు గుర్తుగా మన రాష్ట్రంలో ఒక జిల్లా పేరును అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేయడం జరిగిందని ఉప సభాపతి రఘురామ కృష్ణ రాజు తెలిపారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్న కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఇంకా పలువురు అసెంబ్లీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై వైఎస్సార్సీ ఆందోళన డిసెంబర్ 13కు వాయిదా

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యలపై ఉద్యమ బాటలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 11న తలపెట్టిన రైతుల సమస్యలపై ఆందోళన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోడ్ కారణంగా డిసెంబర్ 13కి వాయిదా వేసినట్లు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం పార్టీ శ్రేణులకు సమాచారం పంపింది. డిసెంబర్ 11న 5 జిల్లాల్లో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోడ్ అమలులో ఉంది. కూటమి ప్రభుత్వ మోసాలను నిలదీసి, ప్రజా సమస్యలపై ఉద్యమబాటకు శ్రీ వైయస్ జగన్ ఇప్పటికే పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా రైతు సమస్యలపై ఈ నెల 13న, కరెంటు ఛార్జీల మోతపై 27న, విద్యార్థులకు బాసటగా జనవరి 3 న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది.

## తిరుమలలో స్టీల్‌కడియంపై అన్యమత గుర్తు, పేరు - దుకాణం సీజ్



**తిరుమల,డిసెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన తిరుమలకొండపై హిందువులు గోవింద నామం తప్ప మరొకటి వినిపించకూడదని, భక్తితో భక్తులు కూడా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకునేందుకు భక్తితో వస్తుంటారు. అయితే అందుకు భిన్నంగా తిరుమలలో అన్యమత ప్రచారాలు, వీడియోలు,ఫోర్న్‌వెబ్‌సైట్‌లలో అన్యమత వీడియోలు వంటివి హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా తిరుమలలోని ఓ దుకాణంలో భక్తులు కొనుగోలుచేసిన చేతికి ధరించే స్టీల్‌కడెయంలో అన్యమత గుర్తు, ఆ మతం పేరు ఉండటంతో భక్తులు నివ్వెరపోయారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీధర్‌కుటుంబం తిరుమలకు వచ్చారు. శుక్రవారం ఉదయం షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఓ దుకాణంలో స్టీల్‌కడెయం కొన్నారు. ఆ కడెయంను గదికి వెళ్ళి పరిశీలించిన భక్తులు ఆశ్చర్యపోవాల్సిన విషయం జరిగింది. కడెయంపై అన్యమత గుర్తు, అన్యమతం పేరు ఉండటంతో షాక్‌కు గురయ్యారు. దీనిపై వెంటనే బాధిత భక్తులు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు, విలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన విజిలెన్స్, తిరుమల పోలీసులు ఆరా తీసి దుకాణాన్ని సీజ్‌చేశారు. ఇంతకీ అన్యమత కడెయం ఎలా కొండపైకి వచ్చిందని, ఇక్కడ ఎలా విక్రయించారనేది విజిలెన్స్ అధికారులను విస్మయం చెందారు.

# బంగ్లాదేశ్ పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు



### - చిన్మయ్ కృష్ణ ప్రభు విషయంలో బంగ్లాదేశ్ తీరుపై ఆగ్రహం
### - యావత్ ప్రపంచ స్పందనతో మానవత్వాన్ని చాటాల్సిన అవసరంపై పిలుపు

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఇస్కాన్‌కు చెందిన బంగ్లాదేశ్ స్వామి చిన్మయ్ కృష్ణ ప్రభు విషయంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ దేశానికి వ్యతిరేకంగా హిందు వులను రెచ్చగొడు తున్నారన్న ఆరోపణతో చిన్మయ్ కృష్ణ ప్రభును బంగ్లాదేశ్ ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఈ అంశంపై భారత ప్రభుత్వం ఎన్ని వినతలు చేసినా బంగ్లా స్పందించలేదు. ఈ అంశంపై చిన్మయ్‌కు ఎలాంటి న్యాయపరమైన సాయం చేయడం లేదు. జైల్లో ఆయనను హింసిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ ఆయనకు మద్దతుగా గతంలోనూ ఎక్స్‌వేదికగా ట్వీట్ చేస్తూ బంగ్లాదేశ్‌పై తీవ్రస్థాయిలో అభియోగం చేసారు.. తాజాగా మరోసారి ఆయన చిన్మయ్ కృష్ణ ప్రభు కోసం ప్రపంచం అంతా స్పందించాల్సిన అవసరం ఉందని పిలుపునిస్తూ శుక్రవారం సుదీర్ఘమైన మరో ట్వీట్ పెట్టారు. ముంబై దాడుల్లో పట్టుబడిన అత్యంత క్రూరమైన ఉగ్రవాది కసబ్ విషయంలో మనం (భారతదేశం) అత్యంత ప్రజాస్వామ్యంగా వ్యవ హరించా మన్నారు. అన్ని రకాల న్యాయ సహాయాలు అందేలా చూశామని పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో గుర్తు చేశారు. తన ట్వీట్ లో కేస్ నెంబర్ వన్ గా కసబ్ అంశాన్ని ప్రస్తావించారు. అతను దేశంపై దాడికి వచ్చినప్పటికి అతనికి హక్కుల పరంగా రావాల్సినవి కల్పించారని ..మంచి పటిష్ఠమైన భద్రత కల్పించారన్నారు. భాషాపరంగా వచ్చే సమస్యలను సైతం అధిగమించేందుకు ఏర్పాట్లు చేసి అన్ని అధారాలను ప్రపంచం ముందు పెట్టి శిక్షించారని అన్నారు. ఓ ఉగ్రవాది విషయంలో భారత్ ఇంత సహనంగా వ్యవహరించిన విషయాన్ని ప్రపంచం మొత్తం ఆనాడు చూసిందన్నారు. భారత్ లో ఉన్న హ్యూమన్ రైట్స్, సోషల్ టోలరెన్స్, పారదర్శక విచారణను ప్రపంచం మొత్తం గమనిం చిందని గుర్తుచేశారు. చిన్మయ కృష్ణ విషయంలో మాత్రం భిన్నంగా వ్యవహరిస్తు న్నారన్నారు. ఇక్కడ రెండో కేసు విషయాని అరెస్టు చేసిన చిన్మయకృష్ణ ప్రభు అంశాన్ని పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. నోబుల్ శాంతి బహుమతిగ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో ఉన్న దేశంలో హిందువుల కోసం గొంతెత్తిన చిన్మయ్ కృష్ణ ప్రభును అరెస్టు చేశారని. దేశ ద్రోహం కేసులు పెట్టారని గుర్తు చేశారు. ఆయనకు న్యాయపరంగా ఎలాంటి అవకాశాలు లేకుండా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం కోర్టులోనూ హాజరు పెట్టడంలేదన్నారు. పారదర్శక విచారణకు అవకాశం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ స్పందించాలని పవన్ పిలుపు ఈ అంశంపై ఇప్పుడు ప్రపంచం మొత్తం స్పందించాల్సిన అవసరం ఉందని పవన స్పష్టం చేశారు. సూడో సెక్యూలరిస్టులు, మానవ హక్కుల చాంపియన్లుగా ప్రకటించు కునేవారు, ప్రపంచ లీడర్లుగా కిరీటాలు పెట్టుకున్నవారు ఇప్పుడు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. సందర్భాలను బట్టి న్యాయం వేర్వేరుగా ఉంటోందని ప్రశ్నించారు. చిన్మయ్ కృష్ణ ప్రభుకు కనీస హక్కులు కల్పించాలని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. ప్రపంచం మొత్తం ఈ విషయం పై స్పందించాలన్నారు.

# విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో అంబేద్కర్ వర్ధంతి 24వసారి రక్తదానం చేసిన మంత్రి డాక్టర్ నిమ్మల



అంబేద్కర్ చిత్రానికి నివాళులర్పించిన మంత్రి డాక్టర్ నిమ్మల

**విజయవాడ డిసెంబర్6 ప్రభాతవార్త ప్రతినిధి:**డా బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జలవనరుల శాఖా మంత్రి డాక్టర్‌నిమ్మల రామానాయుడు 24 వసారి రక్తదానం చేశారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత 18 సంవత్సరాలుగా పాలకొల్లు లో అంబేద్కర్ వర్ధంతి రోజున ధర్మారావు ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. అదే రోజున శిబిరం నందు రక్త దానం చేస్తూ వస్తున్నారు. ఈ రోజు కూడా పాలకొల్లు అంబేద్కర్ భవనం నందు 101 వ రక్త దాన శిబిరం నిర్వహించారు. దానిలో భాగంగా నేడు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి కి వెళ్ళి రక్తదానం చేశారాయన. తరువాత ఆస్పత్రిని తనికీ చేసి ,రోగులతో మాట్లాడి , వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నిమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను తూ చా తప్పకుండా తెలుగు దేశం పార్టీ అమలు చేస్తుందన్నారు. దేశంలో మొదటి సారిగా దళిత వ్యక్తి జి.ఎం.సి బాలయోగి ని లోక్ సభ స్పీకర్ గానూ,ప్రతిభా భారతిని శాసన సభ స్పీకర్ గా చేసిన ఘనత కూడా టిడిపిదేనని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీగా, దళిత బిడ్డ కాకి మాధవరావు ను,ఎస్సీ కమీషన్ ను ఏర్పాటు చేసి జస్టిస్ పున్నయ్య ను నియమించడం ద్వారా అంబేద్కర్ స్ఫూర్తితో నాడు చంద్రబాబు పని చేశారు అని గుర్తు చేశారు. ఇంక నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా నాడు ఎన్టిఆర్ ఉండగానే డా.బి.ఆర్ అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించారు అని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీ సబ్ ప్లాన్ ను సమర్ధవంతంగా అమలు చేస్తే, ఆ తరువాత వచ్చిన వైసిపి పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్ళించారని విమర్శించారు. నా ఎస్సి,నా బిసి ,నా ఎస్టీ అంటూ 27 దళిత స్కీమ్స్ ను రద్దు చేసి,జగన్ దళితులకు వెన్నుపోటు పొడిచాడన్నారు. ఒక దళిత వ్యక్తిని వైసిపి ఎమ్మెల్సీ చంపేసి,ఇంటికి డోర్ డెలివరీ చేస్తే, అతనికి సన్మానం చేసిన ఘనుడు జగన్ అన్నారు. గత ఐదేళ్లలో దళితుల సంక్షేమ పథకాలను మాజీ సీఎం జగన్ రద్దు చేసి వారికి వెన్నుపోటు పొడిచారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో ఆయన రక్తదానం చేశారు. అంతకుముందు ఆసుపత్రిని తనిఖీ చేసి రోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గత 18 ఏళ్లుగా అంబేద్కర్ వర్ధంతి రోజు తమ తండ్రి పేరుతో ఉన్న ధర్మారావు ఫౌండేషన్ పేరిట రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను రక్తదానం చేయడం ఇది 24 వ సారి అని తెలిపారు. గతంలో తెదేపా హయాంలో ఎస్సీ సబ్‌ప్లాన్‌ను సమర్థంగా అమలు చేస్తే వైకాపా పాలనలో ఆ నిధులను సైతం దారి మళ్లించారు. దళిత వ్యక్తిని వైకాపా ఎమ్మెల్సీ చంపి డోర్ డెలివరీ చేస్తే అతడిని సన్మానించిన ఘనుడు జగన్. పార్లమెంట్ అసెంబ్లీలో దళితులకు ఉన్నత పదవులు కట్టబెట్టిన ఘనత తెదేపాది. అంబేద్కర్ స్ఫూర్తితో చంద్రబాబు పనిచేస్తున్నారు. జీఎంసీ బాలయోగిని లోక్‌సభ్ స్పీకర్‌గా ప్రతిభా భారతికి శాసనసభ స్పీకర్ పదవి ఇచ్చాం.

## కుల గణనపై పెమ్మసానికి విజ్ఞప్తి చేసిన ఎపి, తెలంగాణ బిసి నేతలు:కేశన శంకరరావు



కేంద్రమంత్రిని కలిసిన ఏపి, తెలంగాణా బిసి నేతలు

**న చివాలయం,డి సెంబర్ 6,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈసారి నిర్వహించే జనగణనతో పాటే సమగ్ర కులగణన జరపాలంటూ, ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార ప్రసార శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను, ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలోని ఆంధ్ర మరియు తెలంగాణ ఓబిసి ప్రతినిధిబృందం కలసి ఆ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ఒప్పించి, పార్లమెంట్‌లో చట్టం చేయాలని కోరామని తెలిపారు. డిసెంబర్ 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కులగణన అంశంపై మహాధర్నాను నిర్వహించామని కేశన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాతుడూ అనాధిగా అణగారిన వర్గాలుగా ఉన్న ఓబిసిల సమగ్రాభివృద్ధితోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందని, భవిష్యత్తులో భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా కేంద్ర ప్రభుత్వం తీర్చిదిద్దాలంటే ముందుగా ఈసారి జనగణనతో పాటే సమగ్ర కులగణన జరపాల్సి ఉందన్నారు. మున్ముందు ఓబిసిలకు వారి జనాభా దామాషా మేరకు విద్య ఉద్యోగాలతోపాటు చట్టసభలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలుచేయాలన్నా, బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించటానికి ఓబిసి సబ్‌ప్లాన్ రూపొందించి అమలు చేయాలన్నా, కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పరిచి వివిధ ఆర్థిక పథకాల ద్వారా విధానపర రాయితీలు ప్రకటించాలన్నా, మహిళా రిజర్వేషన్ చట్టంలో బిసి మహిళలకు సబ్ కోటా నిస్తూ సవరణ చేయించాలనా న్న, ఓబిసిల సాధికాతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నా తప్పనిసరిగా సమగ్ర కులగణన జరపాల్సిందేనన్నారు. అందుకే ఈసారి జనగణనలో ప్రత్యేక ఫార్మేట్ తో ఓబిసి కులం కాలం పెట్టి దేశంలోని అన్ని కులాల జనాభా వివరాలను లెక్కించాలన్నారు.

## రాష్ట్ర పంచాయతీలకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ వికాస్ పురస్కారాలు

**విజయవాడ డిసెంబర్ 06 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం అందించే దీన్ దయాళ్ ఉ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ ఆంధ్రప్ర దేశ్ నుంచి నాలుగు పంచాయతీలు అగ్రస్థా నంలో నిలిచి పురస్కారాలు కైవసం చేసు కున్నాయి. హెల్దీ పంచాయత్ అనే విభాగంలో చిత్తూరు జిల్లాలోని బొమ్మ సముద్రం వాటర్ సఫిషియెంట్ విభాగంలో అనకాపల్లి జిల్లాలోని న్యాయంపూడి క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో అనకాపల్లి జిల్లాలోని తగరంపూడి , సోషల్లీ జస్ట్ అండ్ సోషల్లీ సెక్యూర్డ్ పంచాయత్ విభాగంలో ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్ళ పంచాయతీలు అవార్డులు పొందాయి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ పురస్కారాలు పొందిన పంచాయతీలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర పంచాయతీలకు పంచాయతీల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పంచాయతీలు సాధిస్తునన విజయాలు స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయి. పురస్కారాలు సాధించి గొప్ప విజయాన్ని పొందిన పంచాయతీల సర్పంచులు, పంచా యతీ కార్యదర్శులు సిబ్బందికి అభినందనలు . క్షేత్ర స్థాయిలో స్థానిక సంస్థల పాలనను బలోపేతం చేసి అభివృద్ధి సాధనకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా గ్రామ పంచా యతీలు దృఢ చిత్తంతో పని చేస్తున్నా యన్నారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు 15న చలో కడప



ముఫ్తీనయీం సాహెబ్

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 6 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం మైనారిటి ముస్లిం ఆస్తులపై కన్నెసి ప్రభుత్వ పరం చేయాలంటూ తీసుకుంటున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మైనారిటి ముస్లింలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారు. మసీదుల్లో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాయలసీమ వ్యాప్తంగా ఉన్న ముస్లింలతో ఈ నెల 15న కడప పట్టణంలో భారీ ఎత్తున బహిరంగ సభను నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ బహిరంగ సభకు శ్రీకాళహస్తి నుంచి కనీసం 20 బస్సుల్లో జనాన్ని తరలించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు శుక్రవారం పట్ట ణంలోని ప్రతి మసీదుల్లోనూ మత గురువులు ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న చట్టంను అమలు పరిస్తే మసీదులు, మదరసాలు, వక్ఫ్‌బోర్డు ఆస్తులన్ని ప్రభుత్వ పరం అవుతాయని ముఫ్తి నయిం సాహెబ్ వివరించారు. కడపలో జమియత్ ఉలమా సారథ్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10వరకు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో కేంద్ర ప్రభుత్వ కుచ్చిత వ్యవహారాన్ని హజ్రత్ మౌలానా సయ్యద్ అర్షద్ మదని ముస్లింలకు వివరిస్తారని వివ రించారు. అంతేకాక ఈ బహిరంగ సభను రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జాతీయ ఐక్యత కోసం పిలుపు నిచ్చారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న నుండి పద్మావతికి సాంప్రదాయ సారె

### - మంగళవాయిద్యాల నడుమ కాలినడకన తరలింపు



**తిరుమల,డిసెంబర్ 6 ప్రభాత వార్త ప్రతినిధి:** అమ్మలగన్నఅమ్మ అలివేలు మంగమ్మ కొలువైన తిరుచానూరులో అమ్మవారికి జరిగిన బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టమైన పంచమీ తీర్థానికి శుక్రవారం ఉదయం తిరుమలలో శ్రీవారి నుండి సాంప్రదాయంగా సారేను ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ప్రతి ఏటా అమ్మవారికి జరిగే పంచమీతీర్థం రోజు తన స్వామివారి నుండి సారేను తీసుకురావడం ఆనవాయితీ. శుక్రవారం వేకువజామున 2.30గంటలకు నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ,కిచిలిగడ్డ సుగంధద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం విమానప్రాకారంలో ఊరేగింపు చేపట్టారు. అనంతరం శ్రీవారి వక్షస్థలలక్ష్మీ అమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించారు. ఆలయంనుండి అమ్మవారికి పసుపు,కుంకుమ, గాజులు, ప్రసాదాలు, తులసి, వస్త్రాలు ,ఆభరణాలతో కూడిన సారేను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తలపై పెట్టుకుని భక్తితో కాలినడకన తిరుమల నుండి బయలుదేరారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ వర్గాలు ,మంగళవాయిద్యాలనడుమ అలిపిరి మెట్లమార్గంలో తిరుపతికి వెళ్ళారు. ఎంతో భక్తితో సారేను సమర్పించారు. అలిపిరి వద్ద టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు సారేను స్వీకరించి తిరుచానూరుకు తీసుకెళ్ళి అమ్మవారి పంచమీతీర్థంకు అందజేశారు.


## దేవదేవుడి నుండి దేవేరికి రూ.1.11కోట్ల విలువైన ఆభరణాలు



**తిరుమల,డిసెంబర్ 6 ప్రభాత వార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా ఖ్యాతి చెందిన ఏడుకొండల వేంకటేశ్వర స్వామి తన దేవేరి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారికి విశేష విలువైన ఆభర ణాలు పంపారు. తిరుచా నూరులో కన్నులపండువగా జరిగిన పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరగా శుక్రవారం ఉదయం పవిత్రంగా విశిష్ఠమైనదిగా నిర్వహించిన పంచమీతీర్థంరోజు ఈ విలువైన ఆభరణాలను తన దేవేరికి పంపారు. పద్మావతిఅమ్మవారికి టిటిడి స్వయంగా తయారుచేయించిన పాండ్యన్‌కిరీటం, లక్ష్మీపతకం, డైమండ్‌నెక్లెస్, వజ్రాలగాజులు, వజ్రాలుపొదిగిన కమ్మలను దాదాపు మూడుకిలోలపైగా 1.11కోట్లు రూపాయలు విలువైన నగలను అమ్మవారికి శుక్రవారం సమర్పించారు. అంతకుముందు వేకువజామున ఈ ఆభరణాలను ఆలయంలో శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. తిరుమల నుండి తిరుచానూరుకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తీసుకురాగా అక్కడ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ శ్యామలరావుకు అందజేశారు. ఈ ఆభరణాలన్నీ అమ్మవారికి అలంకరింపజేశారు.

## పటిష్ట ఏర్పాట్లతో ప్రశాంతంగా పంచమితీర్థం

### - లక్షమంది భక్తులు పుణ్యాస్నానాలు





**తిరుపతి,డిసెంబర్ 6పభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచా నూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ఎంతో విశిష్టమైన పంచమీతీర్థం ఘట్టం శుక్రవారం మధ్యాహ్నం పటిష్ట ఏర్పాట్లు నడుమ ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం వేకువజాము నుండే తిరుపతి,తిరుచానూరు పరిసర ప్రాంతాల ప్రజలేగాక తమిళనాడు, నెల్లూరు ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుండే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు , టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, తమ సిబ్బందితో భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. తిరుచానూరు ప్రవేశద్వారం నుండే పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు క్యూలైన్లు, హోల్డింగ్ ప్రాంతాలతోబాటు ప్రవేశ,నిష్క్రమణ పాయింట్లు సాఫీగా ఉండటంతో భక్తులు సంతోషంగా పవిత్ర స్నానాలాచరించారు. పుష్కరిణిలో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు పుణ్యస్నానాలాచరించారు. 12వేలమంది భక్తులు ఒక్కసారిగా పుణ్యస్నానాలాచరించే అవకాశం ఉండటంతో భక్తులను పూర్తిగా నియంత్రిస్తూ వరుసక్రమంలో చిన్నపాటి లోపాల లేకుండా సాఫీగా ముగించారు. 1,800మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధులునిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుచానూరుకు ప్రవేశించే ప్రధాన మార్గాలు ట్రాఫిక్ మళ్ళించారు. గ్రామం లోపలకు .బయటకు వాహనాలు రాకుండా బారీకేడ్లుతో మూసేశారు. మెరుగైన సౌకర్యాలతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### మంత్రి వాసంశెట్టి సుభాష్



**తిరుమల,డిసెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వెంకన్న కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సంతోషంగా వుండాలని రాష్ట్రమంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకాంక్షించారు. శుక్రవారం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆయన వెంకన్నను దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకులు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలంగాణలో ఇందిరాగాంధీ కలలుగన్న రాజ్యం

### అందరికీ మంచి జరగాలి: టిజి మంత్రి పొంగులేటిసుధాకర్‌రెడ్డి



**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాలో ప్రజలకు మంచి చేస్తున్నామని, అభివృద్ధిపథంలో రాష్ట్రం నడుస్తోందని తెలంగాణామంత్రి పొంగులేటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాలు అమలుచేసి అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండటం తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇరురాష్ట్రాల్లో ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ఆయన తెలిపారు. విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు.

వార్త


ఈ ప్రయత్నం లేకుండా నిన్ను ఎవరైనా మరొకరి పైకి తీసుకెళ్లలేరు. అలా చేస్తే నీవక్కడ ఉండలేవు. నీవు సొంతంగా ప్రయత్నిస్తే పర్వతాలే అధిరోహించగలవు.

-బెర్నార్డ్ షా

# అవినీతికి అంతెక్కడ!

చెవిటి ప్రభుత్వం, మూగ ప్రజలుంటే ప్రజాస్వామ్యం వర్ధిలదంటారు. బహిరంగంగా ఎదిరించే ధైర్యసాహసాలు లేక ప్రజలు మౌనవ్రతం పాటించినా అన్యాయాలను, ప్రజల సొమ్ము దోపిడీని నివారించి, నిరోధించి ప్రతిపైసా కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రభువులపై ఉంది. ప్రజాసేవకులమని చెప్పుకునే పాలకులు ప్రతిపైసా ప్రజాధనానికి రక్షకులమనే విషయాన్ని ఎప్పుడూ విస్మరించకూడదు. అలాగే ప్రజాహిత కార్యక్రమాలకు వెచ్చించే ప్రతిపైసాకు తాము జవాబుదారీగా ఉండాలనే విషయాన్ని కూడా పాలకులు ఎన్నడూ మరిచిపోరాదు. గతంలో పాలకులు ఈ సూత్రాలను సాధ్యమైనంతవరకు పాటించేందుకు ప్రయత్నించేవారు. కానీ రానురాను పరిస్థితులు మారిపోతున్నాయి. ఎంత అభివృద్ధి చేసినా, ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా మరెన్ని పథకాలకు అంకురార్పణ చేసినా వాటి పేరుతో ప్రజల సొమ్ము అక్రమ మార్గంలోకి మళ్లడాన్ని అడ్డుకోకపోతే నిష్ప్రయోజనం అవుతుంది. వేలాది కోట్ల రూపాయలు అప్పులు తెచ్చేది అభివృద్ధి పేరుతో అవినీతిని ప్రోత్సహించడం కోసమేనని ప్రజలకు అనుమానం కలిగితే ప్రభుత్వ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. ఇంతకుముందు అవినీతి లేదని చెప్పడం లేదు. ఇదేదో కొత్తగా ప్రారంభమైందని అనడంలేదు. కానీ రోజురోజుకు పెరిగిపోతున్నది. అవినీతిని నియంత్రించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. అవినీతి భరతం పడతాం, ఉక్కుపాదంతో అణచివేస్తాం, కూకటివేళ్లతో పెకిలించివేస్తాం అని దేశ ప్రధాని నుండి రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎంతగా కేకలు వేస్తున్నా మాటలుతప్ప చేతలు లేవని పలు రకరకాల కారణాలతో అవినీతి రోజురోజుకు ప్రబలిపోతుందనే చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి మరింత దిగజారుతున్నదేమోననిపిస్తున్నది. ఊదురుగొట్టంవాడు ఉదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లు ఎన్ని హెచ్చరికలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా అవినీతి మాత్రం తగ్గడం లేదు. రోజురోజుకు మరింత విజృంభిస్తున్నది. అవినీతి అధికారులకు భయం, భక్తి లేకుండాపోతున్నది. ఇటీవల కాలంలో శృతిమించిందనే చెప్పొచ్చు. తాజాగా నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న ఒక ఎఈఈపై ఎసిబి అధికారులు జరిపిన దాడుల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం పదేళ్ల ఉద్యోగ కాలంలో వందల కోట్లకుపైగా ఆస్తులు కూడబెట్టారనే విషయం వెలుగు చూసింది. మొన్న ఆయన బంధువుల ఇళ్లల్లో దాదాపు పంతొమ్మిదిచోట్ల అధికారులు మెరుపుదాడులు చేశారు. ఆదివారం ఉదయానికి తనిఖీలు పూర్తికాగా పదిహేడుకోట్ల డెబ్భైమూడు లక్షల విలువైన ఆస్తులు, పత్రాలు, బంగారం తదితరాలను ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ ప్రస్తుత మార్కెట్లో దాదాపు నూటడెబ్భైకోట్ల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. వాస్తవంగా ఆరునెలల క్రితమే ఈ అధికారిని ఎసిబి అధికారులు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఆ తర్వాత ఆయనపై నిఘాపెట్టి వివరాలు సేకరించి మొన్న శనివారం ఒక్కసారిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో ఈ బాగోతం బయటపడింది. ఇక్కడే కాదు అంతకుముందు గత నెలలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక మాజీ మంత్రివద్ద పిఎగా పనిచేసిన ఒక చిరుద్యోగి ఆస్తులపై దాడులు, ఆకస్మిక తనిఖీలు చేస్తే దాదాపు డెబ్భై,ఎనభై కోట్ల రూపాయల విలువైన నగదు, బంగారం, ఆస్తులు పట్టుబడ్డాయి. ఇక్కడేకాదు ఎక్కడ ఎసిబి దాడులు చేస్తున్నా భారీఎత్తున పట్టుబడుతూనే ఉన్నాయి. అవినీతి పొగమంచులా ఇక్కడ, అక్కడ అనికాదు అంతటా వ్యాపిస్తున్నది. అవినీతి రకరకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశాలుండవు. సమయం, సందర్భం బట్టి వదంతులు,ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత, ప్రస్తుత స్థితిగతులను బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకాని ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యలతోనో సామాన్యులు రుజువుచేయడం సాధ్యంకాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు, తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరూ కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి కొంత కష్టపడాల్సివస్తుంది. మరోరకం అవినీతిబాహాటంగా ప్రజల ముందు వికృతరూపం ధరించి నాట్యం చేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇలాంటి అవినీతే పాలకులను ప్రభుత్వాన్ని తీవ్ర అప్రతిష్టపాలు చేస్తుంది. గతంలో పాలించిన కొందరు నేతలు ఇలాంటి అవినీతి విషయంలో తీవ్ర అప్రతిష్టపాలైన సంగతి అందరికి తెలిసిందే. ఇప్పుడు ఇరిగేషన్ శాఖలో పట్టుబడిన ఒక ఉద్యోగి చాలా చిన్నస్థాయిలో ఉన్నాడు. ఆయన ఒక్కడే నూటడెబ్భై కోట్ల వరకు అక్రమాస్తులను సంపాదించాడంటే మిగిలిన అధికారులకు ఎంతెంత వాటాలున్నాయో చెప్పకనే చెబుతున్నది. వారికి తెలియకుండా కింది అధికారి ఇంత పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడే అవకాశం లేదు. ఆ కోణంలో సమగ్రమైన దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉంది. అంతే కాదు ఏ శాఖలో ఎంత అవినీతి ఉన్నదో ఎసిబి అధికారులకే కాదు ప్రజలకు కూడా తెలిసిన బహిరంగ రహస్యమే. పాలకపెద్దలు వాస్తవ దృష్టితో ఆలోచించాలి. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఎందరినో ఒప్పించి, మెప్పించి వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి తెస్తున్న అప్పులు ప్రజల వద్ద నుండి ముక్కుపిండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న నిధులు అవినీతిపరుల పాలైతే ప్రజలు క్షమించరు.

దూరంగా ఏముందో ఆలోచన చేయని వారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్. లాంగ్‌ఫెలో

ప్రతిభావంతుడు సముద్రపు గట్టులాంటివాడు. అలలవంటి సమస్యలకు వెనుతిరిగి పోడు.



టి. ఎడిసన్

# నేతల ఫీట్లు-పేదల పాట్లు

**ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి, నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంతపెరిగినా చీకు చింత లేకపోవచ్చు. కానీ రెక్కాడితే డొక్కాడని కూలీనాలీ చేసుకొని జీవనం సాగించే నిరు పేదలు, నెలజీతాల మీదనే ఆధారపడే మధ్యతరగతి, పరిమితి ఆదాయవర్గాలదే సమస్య అంతాపాలకులు ఆలోచించాలి. ఒక్క ఆహారదినుసులే కాదు, కరెంటు, బస్సు, ఇంటిఅద్దెలు, గ్యాస్ సిలిండర్, మందులు, ఆసుపత్రి ఖర్చులు ఇదీఅదీ అని కాదు, అన్నీ ఊహించని రీతిలో పెరిగాయి..పెరుగుతున్నాయి. మండుతున్న ధరలు అదుపు చేసేందుకు ఇప్పడు కావాల్సింది మాటలు కాదు చేతలు కావాలి.**

దామెర్ల సాయిబాబ

'దగ్గరికి వస్తే చస్తావు, లేస్తే బతకవు' అంటూ దారిన పోయేవారెందరిని బెదిరిస్తే వెనుకటికి ఒక ఆయన కాలం గడుపుకునేవారట. ఒకనాడు ఒక వ్యక్తి ధైర్యం చేసి ఆయన దగ్గరకు వెళ్లి లేచి నిలబడు ఏమి చేస్తావో చేయి అన్నాడట. తీరా చూస్తే ఆయనకు రెండు కాళ్లూ లేవట. ఆ విషయం అందరికి తెలిసి పోవడంతో తమను ఇంతకాలం అలా బెదిరించాడని, తమ భయ మంతా వట్టి భ్రమేనని తేలిపోయింది. ఆతర్వాత ఆయన మాటను కానీ, ఆయనను కానీ పట్టించుకునేవారు లేకుండా పోయారు. అలా ఉంది పాలకుల వ్యవహారశైలి. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, ఎస్మా చట్టాన్ని ప్రయోగించి కటకటాల్లోకి పంపుతాం అంటూ ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతున్న పాలక పెద్దలను చూసి సామాన్యుడు సైతం ముక్కున వేలేసుకుంటున్నాడు. ఇప్పుడే కాదు అధికారంలో ఏ పార్టీ ఉన్నా ధరలుపెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ప్రతిపక్షంలో ఉన్నవారు ఈ ధరల పెరుగుదలను అధికార పక్షాన్ని ఇరకాటంలో పెట్టేందుకు విమర్శనాస్త్రాలు సంధించడం ఆందోళనాకార్యక్రమం చేపట్టడం మామూలుగా మారిపోయింది. అదే పార్టీ అధికారంలోకి వస్తే స్వరం మారిపోతుంది. అధికారంలో ఉన్న పార్టీ ప్రతిపక్షంలోకి వస్తే మళ్లీ ధరల పెరుగుదలపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేసి నిరసనలు, ధర్నాలు లాంటి కార్యక్రమాలు చేస్తుంటారు. ఇది ఏనాటి నుంచో జరుగుతున్న తంతుగానే పేర్కొనవచ్చు. అలా అని ఈ విషయంలో ఎవరూ, ఎప్పుడూ చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా అక్రమార్కులు గడగడలాడే సందర్భాలు లేకపోలేదు. వరంగల్ జిల్లాలో గతంలో పనిచేసిన ఒక జాయింట్ కలెక్టర్ ఆనాడు నల్ల బజారుదారుల గుండెల్లో నిద్రపోయేవాడు. ఆయన పేరు చెబితే చాలు. బ్లాక్‌మార్కెట్లర్లు గడగడలాడే వారు. అప్పట్లో చిన్న పిల్లలకు అవసరమయ్యే పాలకు చాలా డిమాండ్ ఉండేది. అలాంటి పసిపిల్లలకు ఆకలి తీర్చే పాలపొడిని ఒక బడా వ్యాపారి అప్పట్లో బ్లాక్ చేసి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా రేట్లు పెంచి అమ్ముకుంటుంటే జాయింట్ కలెక్టర్ స్వయంగా తన సిబ్బందితో రైడ్ చేసి పట్టుకోవడమే కాదు, పాలడబ్బాలు ఆ బడావ్యాపారి నెత్తిమీద పెట్టి బజార్ల వెంబడి న్యాయస్థానం వరకు నడిపించుకు తీసుకు వెళ్లారు. ఇలాంటి సంఘటనలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పట్లో ఎన్నో జరిగాయి. వాటి గురించి కథలు కథలు ఇప్పటికి చెప్పుకొంటుంటారు. నల్లబజారుదారు గుండెల్లో కొందరు అధికారులు నిద్రపోయేవారు. అలాంటి అధికారుల పేర్లు చెబితేనే బ్లాక్ మార్కెట్లర్లు వణికిపోయేవారు. ప్రస్తుతం అలాంటి అధికారులు లేరని కాదు. కానీ మారిన పరిస్థితులు వారి ముందరి కాళ్లకు బంధాలు వేస్తున్నాయి.

అన్నింటికంటే మించి మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫారసులకు ఒత్తిళ్లకు లొంగని సమర్థులను బదలీ వేటుతో శంకరగిరిమాన్యాలు పట్టిస్తున్నారు. నల్లబజారు వ్యాపారులు కూడా తమకు అడ్డువచ్చే అధికారులను కూడా బదలీ చేయించి తమకు అన్నివిధాల అనుకూలంగా ఉండే ఇష్టులైన వారికి పోస్టులను ఇప్పించుకోగలుగుతున్నారు. రాజకీయ సిఫారసు లేకుండా పోస్టింగ్‌లు రాని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఇవి ఇప్పటికిప్పుడు ప్రారంభంకాకపోయినా రెండు,మూడు దశాబ్దాలుగా జరుగుతున్నా రాను రాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఫలితంగా

ఒక్క మాట

పాలకుల అరుపులు, కేకలు, హెచ్చరికలు అన్నీ నామమాత్రంగానే మిగిలిపోతున్నాయి. గతంలో ఉన్న భయభక్తులు నేడు కన్పించడం లేదు. ఇందుకు మరో కారణం రాజకీయాల్లో కీలకపాత్రవహిస్తున్న కొందరుపెద్దలు. మరికొందరి అక్రమవ్యాపారులతో మమేకం అవ్వడమే. వారి అండదండలతో ఈ అక్రమ వ్యాపారస్తులు విజృంభిస్తున్నారు. మరి కొన్ని ప్రాంతాల్లో అయితే కొందరు రాజకీయ నాయకులే కుటుంబ సభ్యుల పేరుతో వ్యాపారాలు చేస్తున్నారు. అసలు రాజకీయమే వ్యాపకంగా జీవించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బే సంపాదన ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. పెట్టుబడి, సంపాదన, తిరిగి పెట్టుబడి రాజకీయం, ఇలా ఒక విషవలయంగా మారింది. చివరికి ఈ భారమంతా ప్రజలు భరించకతప్పడం లేదు. ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా అక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది. ధరలు పెరగడానికి ఇదొక ముఖ్యకారణం. ద్రవ్యోల్బణంతో పాటు మార్కెట్ మాయాజాలం ఉందనేది నిర్వివాదం. ఇక సరుకులు రహస్యంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించి ధరలను ఇష్టానుసారంగా పెంచుకోవడం పరిపాటిగా వస్తున్నది. రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పెరగకపోగా తగ్గించే ప్రయత్నం చేస్తారు. రైతులఉత్పత్తులు అమ్ముకున్న తర్వాత గోదాముల్లోకి చేర్చుకున్న పిదపనే ఈ ధరలు పెంచే కార్యక్రమం ఆరంభమవుతుంది. కొరత ఎంతగా సృష్టించుకోగలిగితే ధరలుఅంతగా పెంచుకోవచ్చనే వ్యూహంతో పావులు కదుపుతున్నారు. బియ్యం, నూనెలు, కంది పప్పు, పెసరపప్పు లాంటి పప్పుదినుసులే కాదు. ఉప్పు, కారం లాంటి వాటి ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. రైతులు అమ్ముకున్న ధరకు, వినియోగదారులకు అందుతున్న ధరకు తేడా పరిశీలిస్తే ఒక్క యేడాదిలోనే వేలాది కోట్ల రూపాయలు తేడా కన్పిస్తున్నది. ఈ విషయం పాలకులకు కూడా తెలియంది కాదు. అప్పుడప్పుడు ప్రజల కోసం వ్యాపారస్తులు హెచ్చరిస్తూ ప్రకటనలు చేస్తున్నారే తప్ప మరేమీకాదు. ఆ లాబీ పవర్ అలాంటిది. ఉల్లి ధరనే తీసుకోండి రెండు,మూడునెలల కిందటరైతుల వద్ద ఉల్లిగడ్డ ఉన్నప్పుడు కిలో పదిహేను, ఇరవై రూపాయలు అమ్ముకున్నారు. దేశంలోని రైతులందరి దగ్గర నుంచి ఉల్లి కొనుగోలు చేసిన తర్వాత ఇప్పుడు ధర డెబ్భై, ఎనభై రూపాయలకు చేరింది. ఆసియాలోనే అతిపెద్ద ఉల్లి వ్యాపార కేంద్రంగా పేరున్న మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతంలో ఈ ఉల్లి ధరను కొందరు పెద్దలు నియంత్రిస్తున్నారు. మహారాష్ట్రలో ఉన్న గోదాముల్లో ఎన్నివేల టన్నుల ఉల్లి నిల్వలు పేరుకుపోయి ఉన్నాయో అంచనాలకే అందదు. గతంలో ప్రతి పంట విషయంలోనూ ఇదే పరిస్థితి. బియ్యాన్నే తీసుకోండి. తెలంగాణ రాష్ట్రంలో ఈయేడాది వర్షాకాలంలో రికార్డుస్థాయిలో పంట దిగుబడివచ్చింది. నిల్వ చేసుకోవడానికి గోదాములు సరిపోని పరిస్థితి నెలకొన్నది. మరొక పక్క వేలాది కోట్ల రూపాయల సబ్సిడీతో నిరుపేదల ఆకలితీర్చేందుకు నెలనెలా వేలాది టన్నుల బియ్యం అందిస్తున్నారు. ఈ బియ్యం అంతా ఏమౌతున్నది?ఎటుపోతున్నది? అన్నీ ప్రశ్నలే ఈ పరిస్థితుల్లో వాస్తవంగా బియ్యం ధరలు తగ్గాలి. కానీ ఇప్పుడు కూడా బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కూడా ఏమాత్రం ధరలను నియంత్రించలేకపోతున్నాయి. దళారుల ఆధిపత్యం రోజు రోజుకు పెరిగిపోతున్నది. తమ ఉత్పత్తులను రైతులు నేరుగా అమ్ముకునేందుకు ఏనాడో ఏర్పాటు చేసిన రైతు బజారులు దళారులే ఆక్రమించుకున్నారు. ఒక్క ఆహార దినుసులే కాదు, కరెంటు, బస్సు, ఇంటి అద్దెలు, గ్యాస్ సిలిండర్, మందులు, ఆసుపత్రి ఖర్చులు ఇదీఅదీ అని కాదు, అన్నీ ఊహించని రీతిలో పెరిగాయి..పెరుగుతున్నాయి. జీవనానికి అవసరమైన అన్నీ అందుకోలేని స్థాయికి పెరిగి చుక్కల్లోకి చేరుతున్నాయి. ఈ ధరలు పెరగడంలో తిలాపాపం, తలాపిడికెడు అన్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భాగస్వాములే. ప్రజలు మోయలేని విధంగా విధిస్తున్న పన్నుల భారం కూడా ఈ ధరలు పెరగడానికి ఒక కారణం. పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాల్లో మండిపోతున్న ఈ ధరల విషయం పెద్దగా ప్రస్తావనకు రాకపోవడం దురదృష్టకరం. ఉన్న డబ్బును ఇలా ఖర్చుపెట్టాలో తోచని వారికి, నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకూ చింత లేకపోవచ్చు. కానీ రెక్కాడితే డొక్కాడని కూలీనాలి చేసుకొని జీవనం సాగించే నిరుపేదలు, నెల జీతాల మీదనే ఆధారపడే ఆధారపడే మధ్యతరగతి, పరిమితి ఆదాయ వర్గాలదే సమస్య అంతా పాలకులు ఆలోచించాలి. మండుతున్న ధరలు అదుపు చేసేందుకు ఇప్పుడు కావాల్సింది మాటలు కాదు చేతలు కావాలి. •

# అధిక సంతానమే ఆర్థిక వృద్ధికి తోడ్పాటు

డా.డి.వి.జి. శంకరరావు

దేశంలో ప్రతీ కుటుంబం ముగ్గురు పిల్లల్ని కనాలంటూ ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ పిలుపునిచ్చారు. తగ్గుతున్న జనాభాకి ఇదే సరైన పరిష్కారం. ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కొన్ని నెలల క్రితం పిలుపునిచ్చారు. అయితే ఇది మన దేశానికి మాత్రమే పరిమితమైన సమస్య కాదు. ప్రపంచవ్యాప్తం. చైనా అధ్యక్షుడు, రష్యా అధ్యక్షుడు వారి వారి దేశాల్లో ఇదే పిలుపునిచ్చారు. జపాన్ కూడా ఇదే దారి. మన దేశం వరకూ చూస్తే మనది ప్రపంచంలో అత్య ధిక జనాభా కలిగిన దేశం. నూటనలభై కోట్ల జనాభా. జనాభాలో అధిక శాతం యువత. కాబట్టి ప్రపంచంలో శక్తివంతమైన ఆర్థిక దేశంగా తయారయ్యే అవకాశాలున్నాయి. అయితే ఈ అనుకూలత ఎంతో కాలం ఉండదు. ఇప్పుడే ఒడిసిపట్టాలి. ఇంకొన్నాళ్లు పోతే అత్యధిక వృద్ధుల సంఖ్య ఉన్న దేశంగా మారబోతోంది. అప్పుడు పని చేసే వారి కన్నా, ఆసరా అవసరమైన వాళ్లే ఎక్కువ అవుతారు. వారి కోసం సామాజిక బీమా, ఉచిత వైద్య సదుపాయాలు లాంటివి ఎక్కువ అవసరం పడి ఖజానాకు రాబడికన్నా ఖర్చు ఎక్కువ అవుతుంది. అందుకు తగినట్టు ఆర్థిక స్థితి పెంచుకోవాల్సి ఉంటుంది. మరో వైపు చూస్తే ప్రస్తుతం సంపూర్ణ సంతాన సాఫల్య రేటు ( ఫెర్టిలిటీ రేటు) 2.2 నుండి 2కి తగ్గింది. ఇది మంచి ట్రెండ్ కాదు. కనీసం 2.1 ఉంటే జనాభా స్థిరీకరణ ఉంటుంది. అంటే ఒక మహిళ



ఇద్దరి కన్నా ఎక్కువ మంది (ముగ్గురు)ని కంటేనే ఇప్పుడున్న జనాభా ఇక ముందు ఇలాగే కొనసాగుతుంది. లేదంటే తక్కువకు నియంత్రించబడుతుంది. అలా జరగడం వల్ల సామాజికంగా, ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. ఫెర్టిలిటీ రేటు తగ్గుదలని ఇలాగే కొనసాగనిస్తే దేశం 2050సంవత్సరం నాటికి 1.2కి చేరుతుందని అంచనా. ప్రస్తుతం దక్షిణ కొరియా ఇలాంటి ప్రమాదకర స్థాయికి చేరుకుంది. చిన్న కుటుంబం, చింతలు లేని కుటుంబం అని అనుకోవచ్చు. జనాభా తగ్గితే మంచిదే కదా అని కూడా అనుకోవచ్చు. అది సరికాదు. మానవ వనరులు విలువైనవి. కుటుంబం గానీ, దేశం గానీ బలమైన శక్తిగా తయారయ్యేది మానవ వనరుల శ్రమ మీదే. ప్రభుత్వమైనా, సామాజిక నాయకత్వమైనా ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని పిలుపునిస్తే సరిపోదు. తక్కువ మంది పిల్లలతో సరిపెట్టడానికి కారణం ఆర్థిక శక్తి లేకపోవడం, ఉద్యోగాలు, ఉపాధి వేటలోపడి పిల్లల్ని సాకే సమయం లేక వద్దనుకోవడం, వారు ఎదగడానికి వనరులు కొరత ఉండడం, లాంటివి చాలా ఉన్నాయి. కాబట్టి పిల్లల్ని పెంచడం భారం కాదు అనిపించేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి. ఉచిత విద్య, వైద్యం, పౌష్టికాహార పంపిణీ, శిశు, మహిళా రక్షణ కార్యక్రమాలు, ప్రోత్సాహకాలు తదితర అంశాలపై దృష్టి పెట్టాలి. అప్పుడే అధిక సంతానం వైపు, తద్వారా సంపద వైపు భావి భారతం వడివడిగా అడుగులు వేస్తుంది. లేదంటే వృద్ధ భారతమై భారంగా అడుగులు వేస్తుంది. ఇది నిర్ణయాత్మక మలుపు. •

# రక్షణ రంగంలో దూసుకెళ్తున్న ఆధునిక క్షిపణులు

డి జె మోహన రావు

నేటి ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో ఆర్థికాభివృద్ధితో పాటుగా రక్షణ రంగంలో కూడా వేగంగా పురోగతి సాధించడం మన దేశానికి చాలా ముఖ్యం. దీనిలో భాగంగా 2024 నవంబర్‌లో స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన దీర్ఘశ్రేణి అణ్వాయుధ సామర్థ్యం గల బాలిస్టిక్ క్షిపణి కె4ను అణుశక్తితో నడిచే జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి విశాఖ తీరం బంగాళాఖాతంలో విజయవంతంగా పరీక్షించడం జరిగింది. మన దేశ క్షిపణి సామర్థ్యాన్ని పెంపొందించుకునే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది ఈ విజయం. జలాంతర్గామినుంచి ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణి (ఎస్ఎల్బీఎం)ను పరీక్షించడం ఇదే తొలిసారి. ఈ క్షిపణి రెండు దశల ఘన రాకెట్ మోటారు, ఘన రాకెట్ ప్రొపెల్లెంట్‌ను ఉపయోగించి 2 టన్నుల పేలోడ్‌ను మోసుకెళ్లే సామర్థ్యంతో 10 మీటర్ల పొడవు, 20టన్నుల బరువు, 1.3మీటర్ల వ్యాసం కలిగి ఉంది. ఈ ప్రయోగంతో నేల, నింగి, సముద్రగర్భం నుంచి అణుక్షిపణిని ప్రయోగించే సామర్థ్యం ఉన్న దేశాల సరసన మన దేశం చేరినట్లైంది. 3,500 కిలోమీటర్ల దాడి పరిధి కలిగిన కె4 క్షిపణి బలమైన అణు త్రయాన్ని( న్యూక్లియర్ ట్రయాడ్) అభివృద్ధి చేయడానికి భారతదేశ విస్తృత వ్యూహంలో భాగం. ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి విజయవంతంగా పరీక్షించిన ఈ ప్రయోగం అణు జలాంతర్గామి నౌకాదళాన్ని విస్తరించి ఆధునీకరించనుంది. దీనిని జలాంతర్గామి ప్లాట్ఫారం నుంచి గత కొన్నేళ్లలో కనీసం ఐదుసార్లు పరీక్షించారు. వ్యూహాత్మక రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ పరిణామం చోటు చేసుకుంది. గత కొన్నేళ్లుగా మన దేశంవివిధ పరిధుల్లో క్షిపణులను పరీక్షిస్తోంది. పదిరోజుల క్రితం ఒడిశా తీరంలో సుదూర హైపర్ సోనిక్ క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించింది. కె4 అనేది భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) అభివృద్ధి చేసిన జలాంతర్గామి నుంచి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణి (ఎస్ ఎల్బీఎం). కె4 వంటి జలాంతర్గామి ప్రయోగ బాలిస్టిక్ క్షిపణులు ముఖ్యంగా వాటి అంతర్లీన మనుగడ కారణంగా విలువైనవి. భూ ఆధారిత క్షిపణి లేదా వాయు అణువేదికల మాదిరిగా కాకుండా ఇవి ఎక్కువ కాలం సముద్రజలాల్లో మునిగి ఉండగలవు. శత్రు దేశాలు వీటిని గుర్తించడం, నాశనం చేయడం చాలా కష్టం. ఒకవేళ అణుదాడి జరిగిన కూడా తర్వాత వినాశకరమైన శక్తితో ప్రతీకారం తీర్చుకోగల వు. ఈ క్షిపణి మూడువేల ఐదు వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. పది మీటర్ల పొడవు, ఒకటిన్నర మీటర్ల వ్యాసం, ఇరవై టన్నుల బరువు కలిగిన ఇది రెండున్నర



టన్నుల వరకు వార్ హెడ్లను మోసుకెళ్లగలదు. భూ ఆధారిత అగ్ని3 క్షిపణికి ఆధునిక రూపాంతరం ఇది. అణుశక్తితో నడిచే జలాంతర్గాములకు ఆయుధాలు అందించడానికి రూపొందించబడింది. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం పేరు మీద రూపొందించిన ఈ క్షిపణి 3,500కు పైగాస్ట్రైక్ రేంజ్ కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేధించగలదు. ఈ క్షిపణి స్టెల్త్ అండర్ వాటర్ ప్లాట్ఫామ్ నుంచి ప్రయోగించే సమయంలో శత్రుభూభాగంలోకి లోతుగా దాడిచేస్తుంది. మునుపటి కె15తోపోలిస్తే ఎక్కువ కార్యాచరణ సౌలభ్యాన్ని అందిస్తాయి. భారతదేశ సముద్ర ఆధారిత న్యూక్లియర్ ట్రయాడ్‌ను అమలుచేసే మొదటి క్షిపణి ఇది. భూ ఆధారిత ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు (ఐసీబీఎంలు), జలాంతర్గామి నుంచి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణులు (ఎస్ఎల్బీఎంలు), అణుబాంబుల క్షిపణులతో వ్యూహాత్మక బాంబర్లతో కూడిన త్రిముఖ సైనిక దళ నిర్మాణాన్ని న్యూక్లియర్ ట్రయాడ్ (అణ్వస్త్ర త్రయం) అంటారు. నాలుగు దేశాలైన అమెరికా, రష్యా, భారత్, చైనాలు మాత్రమే అణ్వస్త్ర త్రయం కలిగి ఉన్నాయి. అణుబాంబులు లేదా అణ్వాయుధ క్రూయిజ్ క్షిపణులను కలిగి ఉన్న విమానాలు, భూమి లేదా సముద్ర లక్ష్యాలపై ఉపయోగించే వాటిని బాంబర్ ఎయిర్‌క్రాఫ్ట్ అని ద్రవ లేదా ఘన ఇంధన రాకెట్లతో నడిచే డెలివరీ వాహనాలు ప్రధానంగా బాలిస్టిక్ మార్గంలో ప్రయాణించే వాటిని భూ ఆధారిత క్షిపణులని, నౌకలు లేదా జలాంతర్గాముల నుండి ప్రయోగించే అణుక్షిపణులను బాలిస్టిక్‌క్షిపణి జలాంతర్గాములని అంటారు. ఈ త్రయం ఒక దేశం భూమి లేదా సముద్రంనుండి వాయుమార్గం ద్వారా అణుదాడిచేయడానికి వీలు కల్పిస్తుంది. అరిహంత్ శ్రేణికి చెందిన రెండోదశ జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్. ఈ ఏడాది ఆగస్టు 29న విశాఖపట్నంలో భారతీయ నౌకాదళంలో అధికారికంగా అరిఘాత్ చేరింది. ఉన్నతమైన రూపురేఖలు, తయారీ సంబంధి సాంకేతికత, విస్తృత పరిశోధనఅభివృద్ధి, ప్రత్యేక పదార్థాలను ఉపయోగించి క్లిష్టమైన ఇంజినీరింగ్ ప్రక్రియల ద్వారా అధిక ప్రావీణ్య పనితనంతో ఐఎన్ఎస్ అరిఘాత్ నిర్మాణం చేయబడింది. ఈ జలాంతర్గామిపై దేశీయంగా చేసిన సాంకేతికపురోగతి దాని పూర్వీక అరిహంత్‌తోపోలిస్తే గణనీయంగా అభివృద్ధి చెందింది. ఐఎన్ఎస్ అరిహంత్ 750 కిలోమీటర్ల పరిధిగల కె15 క్షిపణులను కలిగి ఉండగా ఐఎన్ఎస్ అరిఘాత్ 3,500కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల మరింత అధునాతన కె 4 క్షిపణులను మోహరించగలదు. ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి విజయవంతంగా పరీక్షించిన ఈ ప్రయోగం అణు జలాంతర్గామి నౌకాదళాన్ని విస్తరించడానికి,ఆధునీకరించడానికి భారతదేశం చేస్తున్న విస్తృత ప్రయత్నంలో భాగం. ఆగస్టు 2024 లో ప్రారంభించిన ఐఎన్ఎస్ అరిఘాత్ భారతదేశ ఆయుధాగారంలో రెండవ ఎస్ఎస్బిఎన్ పన్నెండు కె5క్షిపణులు,నాలుగు కె4క్షిపణులు,ముప్పై టార్పెడోలను మోసుకెళ్లగలదు. అణ్వాయుధ నిరోధక వైఖరిని పటిష్టంచేసుకునే భారత్ ప్రయత్నంలో ఇది కీలకముందడుగు. వచ్చే ఏడాది ప్రవేశపెట్టనున్న ఐఎన్ఎస్ అరిధమాన్ భారత్ తన అణ్వస్త్ర నిరోధకతను మరింత మెరుగుపరుచుకునే పనిలోఉంది. ఇది5,000 కిలోమీటర్లకు మించిన పరిధి కలిగిన క్షిపణులను మోసుకెళ్లగల ఎస్ఎస్బీఎన్ల ఫ్లీట్ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ వెసెల్ (ఏటీవీ) ప్రాజెక్టులో భాగం. •

# ప్రజావాక్కు



## గ్రంథాలయాలకు సొంత భవనాలు

నేడు రాష్ట్రంలోని అనేక శాఖా గ్రంథాలయాలకు సొంత భవనాలులేవు. ఇరుకైన అద్దె రూముల్లో సరైన వసతులు లేకుండానే ప్రభుత్వగ్రంథాలయాలను కొనసాగిస్తున్నారు. ఆ భవనాలు మరీ చిన్నవిగా ఉండటంతోపాటు శిధిలావస్థకు చేరుకోవడంతో పాఠశాలకు తీవ్రఅసౌకర్యం కలుగుతోంది. దిన,వార, మాసపత్రికలు ఎన్నివస్తున్నాయి. ఎన్ని రావడం లేదు. ఎవరికీ తెలియదు. శాఖా గ్రంథాలయాల నిర్వహణ అగమ్యగోచరంగా ఉంది. శిథిలమవుతున్న పాత పుస్తకాల స్థానంలో కొత్తవి రావటం లేదు. ఇలాంటి దుస్థితులను తొలగించడానికి గ్రంథాలయ అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఇకనైనా గ్రంథాలయాలకు సొంత భవనాలు నిర్మించి, కొత్తఫర్నీచర్ కొనుగోలు చేసి ఇవ్వాలి. బ్రాంచ్ లైబ్రేరియన్ పోస్టులు భర్తీ చేయాలి. పాఠశాలకు అన్ని తెలుగు దినపత్రికలు చదివే భాగ్యం కల్పించాలి. ప్రజల నుంచి వసూలు చేసే ఇంటి పన్నులో గ్రంథాలయ సెస్ కూడా ఉంటుంది.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

## ప్రణాళికలు రూపొందించాలి

విపత్కర పరిస్థితులు దాపురించడానికి, పర్యావరణ కాలుష్యంలో కలుగుతున్న పెనుమార్పులే ప్రధాన కారణం. పట్టణాలు, నగరాలు అతివేగంగా విస్తరిస్తున్నాయి. చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేస్తున్నారు. పర్యావరణానికి నష్టం కలుగుతుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించి, అమలు చేసినప్పుడే భావితరాలకు సహజ వనరులు అందించే అవకాశం ఉంది. ఈదిశగా ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు ప్రణాళికలు రూపొందించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పెరిగిన మాతాశిశు మరణాలు

తెలంగాణ రాష్ట్రంలో మాతా శిశు మరణాలు అధికమైనవి అని వివిధ వర్గాలు తెలుపుతున్నాయి. దీనిపై ప్రభుత్వం నివేదిక తయారు చేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు నిర్లక్ష్యం వహించకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. రవాణాసౌకర్యం లేని మారుమూల ప్రాంతాలకి వైద్యులను కేటాయించి గర్భిణీ స్త్రీలకు వైద్యపరమైన సూచనలుచేస్తూ నాణ్యమైన, వైద్యసదుపాయాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం మాతాశిశు మరణాల రేటు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలి.

-ఎం. సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## ప్రైవేటీకరణ దిశగా భారత రైల్వేలు

భారతదేశంలో కరోనా వైరస్‌వ్యాప్తి నుండి కేంద్రప్రభుత్వ విధానాల కారణంగా రైల్వే సామాన్యుడికి దూరమవుతూ వస్తోంది. ఓ పథకం ప్రకారం రైల్వేను ప్రైవేట్‌పరం చేయడానికి కేంద్రం అనుసరిస్తున్న విధానాలతో సామాన్య ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయి. నిత్యం దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రయాణికులు రైళ్ల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఉంది. సీట్లు తక్కువగా ఉండటం, స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు,గాయాలు, కొన్నిసందర్భాల్లో ఊపిరాడక చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలున్నాయి. రెండో అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఉన్న రైల్వేలు ప్రజలకు అందిస్తున్న సేవలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. అదేసమయంలో దూరప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేక రైళ్లలో స్లీపర్ క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. లాభార్జన కోసం జనరల్ బోగీలను కుదించడంతో సామాన్య ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు. కొద్ది రోజులైతే టిక్కెట్ రాయితీలను కూడా ఎత్తివేసినా ఆశ్చర్యపోనవసరం లేదు.

-ఎ. అప్పన్న, విశాఖపట్నం

## ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలి

ప్రకృతి వైపరీత్యాలకు తోడు ఫార్మా కంపెనీల్లో అకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటి దుష్ఫలితాలు భయంకరంగా ఉంటున్నాయి. ప్రాంతం ఏదైనా కార్మికుల సంఖ్యను బట్టి లోపల ఫైర్ సేఫ్టీ పరికరాలు, అంబులెన్స్ అత్యవసర వైద్యం ఖచ్చితంగా ఉండాలి. ప్రమాదాల నివారణకు విధుల నిర్వహణలో ప్రత్యేక నిపుణత గలిగేటట్లు జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వాలి. పరిహారం ఎంత ఇచ్చినా ప్రాణం కోల్పోయిన కార్మికుడి లోటు ఎవ్వరం తీర్చలేరు. కనుక యాజమాన్యాలు తగిన చర్యలు ఏర్పాటు చేసుకోవాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## హుందాగా వ్యవహరించాలి

ఇటీవల ప్రసార మాధ్యమాల్లో పాన్ మసాలా యాడ్స్ విపరీతంగా వస్తున్నాయి. సమాజంలో హోదా కలిగిన సెలబ్రిటీలు వీటిలో నటించడం చాలా బాధాకరం. వీటివల్ల యువత పెడదారి పట్టే అవకాశం ఉంది. సమాజ హితం కోసం ప్రభుత్వ యంత్రాంగంవీటిని నిషేధించాలి. డబ్బు కోసం ఇలాంటి ప్రకటనలు చేయకుండా హుందాగా వ్యవహరించాలి.

-ఎమ్.రామకృష్ణ, నెల్లూరుజిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నేను కోరితేనే డిప్యూటీ సీఎంగా షిండే

## మీడియాతో మహారాష్ట్ర సిఎం ఫడ్నవీస్



**ముంబయి, డిసెంబరు 6:** నేను స్వయంగా అడిగితేనే ఉపముఖ్యమంత్రిగా కొనసాగేందుకు మాజీ సీఎం ఏక్‌నాథ్‌షిండే అంగీకరించారని మహారాష్ట్ర హ్యాట్రిక్ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ పేర్కొన్నారు. ఎన్నికల్లో విజయం తర్వాత జరిగిన మహాయుతి తొలిసమావేశంలో సీఎం అభ్యర్థి బిజెపినుంచి ఉండేందుకు ఏక్‌నాథ్‌షిండే అంగీకరించారు. అయితే శిండే ప్రభుత్వంలో భాగం కాకూడదని, మహాయుతి కూటమి సజావుగా సాగేందుకు నేతృత్వం వహిస్తే చాలని శివసేనలోని ఒక వర్గం భావించింది. తమ పార్టీనుంచ సీఎంకావాలని శివసైనికులు కోరుకున్నారని, వ్యక్తిగతంగా షిండేతో నాకు మంచి సంబంధాలున్నాయని అన్నారు. ప్రమాణ స్వీకారోత్స వానికి రెండురో జులముందే షిండేతో భేటీ అయ్యానని అప్పుడే ఆయన ఉపముఖ్య మంత్రిగా ఉండేందుకు అంగీకరించారని ఫడ్నవిస్ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 230 స్థానాల్లో మహాయుతి కూటమి విజయం సాధించిన విషయం తెలి సిందే. ఈ క్రమంలో సీఎం ఎవరన్న అంశంపై కూటమి నేతలమధ్య తీవ్రమైన చర్చలు జరి గాయి. బిజెపి సీనియర్ నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్‌కే బాధ్యతలు కట్టబెట్టనున్నట్లు అం దరూ ఊహించారు. అందుకు తగ్గట్టుగానే బిజెపి కోర్‌కమిటీ సమావేశంలో ఫడ్నవిస్ పేరును ప్రతి పాదించగా అంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. రెండున్నరేళ్లపాటు సీఎం పదవిలో కొనసాగిన షిండే డిప్యూటి సీఎం బాధ్యతలు స్వీకరించేందుకు తిరస్కరించారన్న వార్తలువచ్చాయి. చివరకు డిప్యూటీగా కొనసాగేందుకు అంగీకరించడంతో అనిశ్చితికి తెరపడింది. గురువారం సాయంత్రం ఫడ్నవిస్‌తోపాటు డిప్యూటీలుగా ఏక్‌నాథ్‌షిండే, అజిత్‌పవార్‌లు కూడా ప్రమాణం చేసారు.

# శ్వేతసౌధం క్రిప్టో జార్‌గా 'పేపాల్' సభ్యుడు!




**వాషింగ్టన్, డిసెంబరు 6:** ఓ పక్క బిట్‌కాయిన్ విలువ లక్ష డాలర్లు దాటగా.. మరోవైపు కృత్రిమ మేధ, క్రిప్టో కరెన్సీలకు జార్‌గా పేపాల్ మాజీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డేవిడ్ శాక్స్‌ను ట్రంప్ నియమించారు. ట్రంప్ కార్యవర్గంలో ఈ పదవిని సరికొత్తగా సృష్టించారు. ఎఐ, క్రిప్టో అంశాలపై ఆయన దేశాధ్యక్షుడికి సలహాలు ఇస్తారని ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. అమెరికా భవిష్యత్తుకు సంబంధించి ఈ రెండు అంశాలు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. 'పెద్ద టెక్ కంపెనీలు పక్షపాత ధోరణులను కట్టడి చేసి వారి వాక్‌స్వేచ్ఛను కాపాడతారు' అని పేర్కొన్నారు. దీంతోపాటు అధ్యక్షుడి సైన్స్ అండ్ టెక్ కౌన్సిల్‌ను కూడా డేవిడ్ నడిపిస్తారని ట్రంప్ తెలిపారు. డేవిడ్ శాక్స్ నూతన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌కు అత్యంత బలమైన మద్దతుదారు. తన పాడ్‌కాస్ట్‌లకు కూడా వాన్స్ ఆహ్వానించాడు.

**ఏమిటీ పేపాల్ మాఫియా?:** డేవిడ్ వందల కోట్ల డాలర్లకు అధిపతి. అతడు ఫార్చ్యూన్ పత్రిక ప్రచురించిన ప్రముఖ 'పేపాల్ మాఫియా' ఫొటోలో సభ్యుడు. సాధారణంగా చెల్లింపుల్లో విప్లవాత్మక మార్పు లకు శ్రీకారం చుట్టిన 'పేపాల్' సంస్థలో వ్యవస్థాపకులు, అందులో మొదటి నుంచి పని చేసిన కీలక ఉద్యోగులను పేపాల్ మాఫియాగా వ్యవహరిస్తారు. ఈ బృందంలో ఎలాన్ మస్క్, పీటర్‌థేల్ వంటి ప్రతిభావంతులు కూడా ఉన్నారు. ఈ బృందంలోని వారు తర్వాత పలు టెక్ కంపెనీలను ఆరంభించి సిలికాన్ వ్యాలీ ముఖ చిత్రాన్నే మార్చేశారు. అమెరికాలోని శక్తిమంతమైన వ్యక్తుల్లో వీరు ఒకరు. 2002లో ఈబే సంస్థ పేపాల్‌ను కొనుగోలు చేశాక డేవిడ్ మరిన్ని టెక్ కంపెనీలను ఏర్పాటు చేశారు. దీనిలో యమ్మర్ కూడా ఒకటి. దీనిని ఆ తర్వాత మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేసింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ అధిపతి ఎలాన్ మస్క్‌తో శాక్స్‌కు మంచి స్నేహబంధం ఉంది.

**పని ప్రారంభించిన మస్క్:** గురువారం మస్క్ కీలక చట్టసభ సభ్యులతో భేటీ అయ్యారు. ప్రభుత్వ వృథా వ్యయాలను కట్టడి చేయడంపై ఆయన వారితో చర్చలు జరిపారు. అమెరికా ప్రభుత్వం చేస్తున్న 2 ట్రిలియన్ డాలర్ల అనవసర ఖర్చును తాను తగ్గిస్తానని ట్రంప్ ఎన్నికల్లో వాగ్దానం చేశారు. ఈ బాధ్యతలను ఎన్నికల తర్వాత మస్క్, వివేక్ రామస్వామిలకు అప్పగించిన విషయం తెలిసిందే.

# సరిహద్దుల్లో ఉద్రిక్తంగా రైతుల ఆందోళన



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** రైతు సమస్యల పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ పంజాబ్ హర్యానా మధ్య ఉన్న శంభూ సరిహద్దుల్లో రైతులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. వివిధప్రాంతాల నుంచి వచ్చిన రైతులు శంభూ సరిహద్దులకు చేరుకుని ఢిల్లీలోప్రవేశించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్‌గ్యాస్ ప్రయోగించారు. దీనితో ఆందోళనకారులు పరుగులుతీసారు. పలువురు సొమ్మసిల్లి కిందపడిపోయారు. పోలీసులు రైతులు ఉరుకులు, పరుగులతో ఆప్రాంతం అంతా నిరసన నినాదాలతో మారుమోగింది. కాగా వ్యవసాయ సంస్కరణల ద్వారా తమకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని పంటలకు కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళనకు దిగారు. ఇవాళ ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారు.

# అధ్యక్షుడు కొంపముంచిన సతీమణి బ్యాగ్

## దక్షిణ కొరియాను కుదిపేసిన స్కామ్!



**సియోల్, డిసెంబరు 6:** అకస్మాత్తుగా దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించి పీకల్లోతు కష్టాల్లో చిక్కుకున్నారు దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్. ముంచుకొస్తున్న అభిశంసన ముప్పు నుంచి తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు పోరాడుతున్నారు. అయితే ఈ దేశాధినేత ఇలాంటి వివాదాల్లో ఇరుక్కోవడం ఇదే తొలిసారి కాదు. ఆ మధ్య సతీమణి అందుకున్న ఓ కానుక ఆయనను చిక్కుల్లో పడేసింది. దేశ రాజకీయాలను కుదిపేసిన ఆ కుంభకోణం ఆయ న ప్రతిష్ఠను మసకబార్చింది. ఇంతకీ ఏమిటా వివాదం?

**బ్యాగు తెచ్చిన రాజకీయ సునామీ:** అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ సతీమణి కిమ్ కియోన్ హీ రెండేళ్ల క్రితం ఓ పాస్టర్ నుంచి ఖరీదైన డియోర్ బ్యాగ్‌ను గిఫ్ట్‌గా అందుకున్నారు. దాని విలువ 2250 డాలర్లు ఉంటుందని (భారత కరెన్సీలో దాదాపు రూ.1.9లక్షలు) అంచనా. ఉత్తర కొరియాపై అధ్యక్షుడి కఠిన వైఖరిని తీవ్రంగా వ్యతిరేకించే పాస్టర్ చాయ్ జే యంగ్ దీన్ని ప్రథమ మహిళకు కానుకగా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు 2023 నవంబరులో వెలుగులోకి వచ్చాయి. 2022లో ఫస్ట్‌లేడీ కిమ్ కియోన్ ఆఫీసుకు వెళ్లిన పాస్టర్ చాయ్ ఆమెకు ఈ బ్యాగ్ ఇస్తున్నట్లు ఆ వీడియో ఉంది. 'ఎందుకు ఇవన్నీ తీసుకొస్తున్నారు? ఇలాంటి ఖరైదన దాన్ని నేనెప్పుడు కొనలేదు' అని అన్నట్లు అందులో వినిపించింది. ఈ వీడియోను పాస్టర్ తన చేతికున్న వాచ్‌లోని రహస్య కెమెరాతో రికార్డ్ చేశారు. కొన్ని నెలల తర్వాత ఈ వీడియో ఓ లెఫ్ట్ వింగ్ పొలిటికల్ సైట్‌లో కన్పించడంతో ఇది కాస్తా వైరల్‌గా మారింది. దీంతో అధ్యక్షుడు, ఆయన సతీమణిపై అవినీతి ఆరోపణలు వచ్చా యి. వ్యక్తిగత ప్రయోజనాలను సాధించుకు నేందుకు కొందరు ప్రథమ మహిళకు లంచం ఇచ్చారని ప్రతిపక్షాలు దుయ్యబట్టాయి.

దక్షిణకొరియా చట్టాల ప్రకారం ఒకేసారి 750 యుఎస్ డాలర్లు లేక ఒక యేడాదిలో 2,200 డాలర్ల విలువైన బహుమతులను స్వీకరించడం చట్టవిరుద్ధం. దాంతో ఈ అంశం అక్కడి రాజకీయాలను కుదిపేస్తోంది. దీనిపై అప్పట్లో అధ్యక్ష కార్యాలయం స్పందిస్తూ ఆ గిఫ్ట్ తీసుకోవడం నిజమేనని ధ్రువీకరించింది. అలాగే దానిని ప్రభుత్వ ఆస్తి కింద భద్రపరిచినట్లు తెలిపింది. ఈ క్రమంలోనే ఈయేడాది జూలైలో ప్రథమ మహిళ కిమ్‌ను దర్యాప్తు అధికారులు దాదాపు 12 గంటలపాటు విచారించారు. ఆ బ్యాగ్‌ను లంచంగా తీసుకున్నారన్న ఆరోపణల్లో ఎలాంటి సాక్ష్యాలు లభించకపోవడంతో ఆమెకు క్లీన్‌చిట్ ఇచ్చారు. అయినా ప్రతిపక్షాలు ఇప్పటికీ దానిపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూనే ఉన్నాయి.

**కొంపముంచిన ఎమర్జెన్సీ ప్రకటన:** సతీమణి బ్యాగు వివాదం తర్వాత దక్షిణ కొరియా ప్రజల్లో అధ్యక్షుడిపై వ్యతిరేకత ఎదురైంది. ఈ క్రమంలోనే ఇటీవల ఆయన చేసిన 'మార్షల్ లా' ప్రకటన పెను దుమారం రేపింది. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నా యని ఆరోపిస్తూ.. యూన్ సుక్ యోల్ 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో పార్లమెంట్‌లో ఓటింగ్ పెట్టి అత్యవసర స్థితికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించారు. చేసేదేం లేక వెనక్కి తగ్గిన అధ్యక్షుడు తన ప్రకటనను విరమించుకున్నారు. అయితే, ఈ పరిణామాల నేపథ్యంలో ఆయన రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ఈ క్రమంలోనే ఆయనపై అభిశంసన తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాయి.

అసలు సొంత పార్టీ నుంచి కూడా ఆయనకు మద్దతు కరవైంది. అధ్యక్షుడి రాజ్యాంగ హక్కుల్లో కోత విధించేందుకు అధికార పార్టీ సుముఖత వ్యక్తం చేసింది. ఇవన్నీ చూస్తే యూన్‌ను పదవి నుంచి దించేయడం ఖాయంగానే కన్పిస్తోంది.

# జాతీయ రహదారిపై టైర్‌పేలి కారు బోల్తా

## ముగ్గురు మరణం, మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**రాయ్‌పూర్, డిసెంబరు 6:** జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న కారు ముందు టైరు పేలింది. దీంతో అది బోల్తా పడగా ముగునగరు మరణించారు. మరో ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లోని సూరజ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది.

శుక్రవారం ఉదయం పెళ్లి వేడుకకు హాజరైన కొందరు మనేంద్రగఢ్ నుంచి అంబికాపూర్‌కు కారులో వెళ్తున్నారు. జాతీయ రహదారి 43లోని చంద్రపూర్ గ్రామ సమీపంలో వేగంగా వెళ్తున్న ఎస్‌యువి ముందు టైర్ పేలింది. దీంతో ఆ కారు బోల్తాపడింది.

కాగా, ఆ కారులో ప్రయాణించిన ఐదుగురిలో ముగ్గురు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. మృతులను ఒడిశాలోని ఝర్సు గూ డకు చెందిన ఆనంద్ చౌదరి (28), అంబికా పూర్‌కు చెందిన రీటాచౌదరి (46), కోర్బాకు చెందిన పుష్పా మాంఝీ (40)గా గుర్తించారు.

మరోవైపు ఈ ప్రమాదంలో అజయ్‌నాథ్ చౌదరి (38), అతడి కుమారుడు అనికేత్ (10) తీవ్రంగా గాయపడ్డారు. వారిని సూరజ్‌పూర్‌లోని ఆస్పత్రికి తొలుత తరలించారు.

మెరుగైన చికిత్స కోసం అంబికాపూర్‌లోని మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.






# రాజస్థాన్‌లోని శ్రీకృష్ణ దేవాలయం హుండీలో బంగారు బిస్కెట్లు, రూ.23 కోట్ల నగదు!

**జైపూర్, డిసెంబరు 6:** రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ సమీపంలోని ప్రసిద్ధ శ్రీకృష్ణుడి ఆలయ హుండీకి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. రెండు నెలల తర్వాత హుండీ లెక్కింపు చేపట్టగా కిలో బంగారు బిస్కెట్లు, రూ.23 కోట్లకు పైగా విలువైన నగదు కానుకలుగా వచ్చినట్లు అధికారులు తెలిపారు. శ్రీకృష్ణ భగవానుడికి చిన్న చిన్న బంగారు బిస్కెట్లు, వెండి కళాఖండాలు, వెండి పిస్టల్, వేణువులు వంటి ప్రత్యేక వస్తువులను సైతం భక్తులు ప్రేమతో కానుకలు సమర్పించుకున్నారని అధికారులు వివరించారు. ఆలయానికి ఇప్పటివరకు వచ్చిన ఆదాయంలో ఇదే అతిపెద్ద మొత్తమని పేర్కొంటున్నారు. విరాళాలు భారీగా ఉండటంతో దశల వారీగా లెక్కిస్తున్నారు. ఇప్పటివరకు రూ.23 కోట్లకు పైనే నగదు విరాళాలు అందినట్లు పేర్కొన్నారు. ఇంకా లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బంగారం, వెండి వస్తువులు, హుండీల నుంచి సేకరించిన వివిధ వస్తువులను తూకం వేసి వాటి విలువను మదింపు చేస్తున్నారు. చిత్తోర్‌గఢ్, ఉదయ్‌పూర్ హైవేలో ఉండే సన్వాలియా సేఠ్ ఆలయం. చిత్తోర్‌గఢ్, ఉదయ్‌పుర్ హైవేలో ఉండే సన్వాలియా సేఠ్ ఆలయం. చిత్తోర్ ఘర్ నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.

## శబరిమల అయ్యప్ప క్షేత్రంలో నటుడికి ప్రత్యేక దర్శనం

# తప్పుపట్టిన కేరళ హైకోర్టు




**తిరువనంతపురం, డిసెంబరు 6:** శబరిమలలోని అయ్యప్ప క్షేత్రంలో నటుడికి విఐపి దర్శనం కల్పించడాన్ని కేరళ హైకోర్టు తప్పుబట్టింది. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డుపై ఆగ్రహం వ్యం చేసింది. మలయాళ నటుడు దిలీప్ శబరిమలలోని అయ్యప్ప క్షేత్రాన్ని దర్శించుకున్నారు. టిడిబి ఆయనకు విఐపి దర్శనం కల్పించింది. ఈ సమయంలో భక్తులు గంటల తరబడి క్యూలైన్లో వేచి చూడాల్సి వచ్చింది. కొందరు భక్తులు దేవుడిని దర్శించుకోకుండానే వెనుదిరిగారు. దీనిపై మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగా కేరళ హైకోర్టు ఈ విషయాన్ని సుమోటోగా తీసుకుని విచారించింది. చాలా సమయంపాటు నటుడు ఆలయంలో ఉండటానికి ఎలా అనుమతిచ్చారని టిడిబిని ప్రశ్నించింది. ఆయన వల్ల పిల్లలు, వృద్ధులు సహా ఇతర భక్తులు గంటల తరబడి లైన్లలో వేచి ఉండాల్సి వచ్చిందని పేర్కొంది. యాజమాన్యమే ఇలా ప్రవర్తిస్తే భక్తులు ఎవరికి ఫిర్యాదు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులకు మాత్రమే విఐపి దర్శనం కల్పించాల్సి ఉంటుందని, ఇతరులకు ప్రత్యేక దర్శనం కల్పించడం నిబంధనలకు విరుద్ధమని టిడిబిపై కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టి శనివారంలోగా ఈ విషయానికి సంబంధించిన వీడియో ఫుటేజీ, నివేదికను కోర్టుకు సమర్పించాలని న్యాయమూర్తులు జస్టిస్, నరేంద్రన్, జస్టిస్ మురళీకృష్ణలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. నటుడిని ప్రతివాదిగా చేర్చాలని వస్తున్న డిమాండ్లను పరిశీలిస్తామని తెలిపింది. కాగా ప్రస్తుతం కేరళలో కొనసాగుతున్న వార్షిక మండలం, మకరవిళక్కుయాత్ర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు దర్శనానికి పోటెత్తుతున్నారు.

## ఛత్తార్‌పూర్‌లో పాఠశాల ప్రిన్సిపాల్‌ను కాల్చి చంపిన విద్యార్థి

# మరొకరితో బైక్‌పై పరార్

**భోపాల్, డిసెంబరు 6:** స్కూల్ ప్రిన్సిపాల్‌ను ఓ విద్యార్థి కాల్చి చంపాడు. ఆ తర్వాత మరో విద్యార్థి కలిసి ఆయన బైక్‌పై పరారయ్యాడు. కాల్పుల శబ్దానికి స్కూల్‌లోని టీచర్లు, విద్యార్థులు భయాందోళన చెందారు. మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ధమోరా ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుడైన సురేంద్రకుమార్ సక్సేనా (55) ఐదేళ్లుగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం స్కూల్‌లోని టాయిలెట్‌కు వెళ్తున్న ఆయనను 12వ తరగతి విద్యార్థి వెన్నంటి వెళ్లాడు.

ఆ తర్వాత ప్రిన్సిపాల్ తలపై గన్‌తో కాల్పులు జరిపాడు. ఆ తర్వాత మరో విద్యార్థితో కలిసి సురేంద్రకుమార్ సక్సేనా బైక్‌పై అక్కడి నుంచి పారిపోయాడు.

కాగా, కాల్పుల శబ్దానికి స్కూల్‌లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళన చెందారు. రక్తం మడుగులో పడి ప్రిన్సిపాల్ మరణించడాన్ని చూశారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ స్కూల్‌కు చేరుకున్నారు. సురేంద్ర కుమార్ సక్సేనా మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మరోవైపు ఆ స్కూల్‌లోని సిసిటివి ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. ప్రిన్సిపాల్‌పై కాల్పుల తర్వాత మరో విద్యార్థితో కలిసి ఆ విద్యార్థి పారిపోవడాన్ని గమనించారు. క్రమశిక్షణారాహిత్య చరిత్ర ఉన్న ఆ ఇద్దరు విద్యార్థులు ధిలాపూర్ గ్రామానికి చెందిన వారుగా గుర్తించినట్లు పోలీసు అధికారి తెలిపారు. వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## కొడనాడు కేసుకు సంబంధించి పళనిస్వామి, శశికళ విచారణకు

# సిబిసిఐడి పోలీసులకు అనుమతిచ్చిన మద్రాస్ హైకోర్టు



**చెన్నై, డిసెంబరు 6:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కొడనాడు హత్య, దోపిడీ కేసులో మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి ప్రతిపక్ష ఎఐఎడిఎంకె నేత ఎడప్పాడి పళనిస్వామి, శశికళ తదితరులను విచారించేందుకు సిబిసిఐడి పోలీసులకు అనుమతిచ్చింది. వారిద్దరినీ విచారించకుండా ఊటిలోని జిల్లా కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

2017లో కొడనాడు ఎస్టేట్‌లో జరిగిన హత్య, దోపిడీ కేసుపై తొలుత పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దాదాపు అయిదేళ్లపాటు దర్యాప్తు కొనసాగినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ప్రభుత్వం మారిన తర్వాత కేసు దర్యాప్తును సిఐడికి అప్పగించారు. ఈ కేసులో ఇప్పటి వరకు 10 మందిని అరెస్టు చేయగా సుమారు 100 మందిని విచారించారు. ఈ కేసులో పళనిస్వామి, శశికళను విచారించేం దుకు గతంలో దిగువ కోర్టు అనుమతి అనుమతి ఇవ్వలేదు. దీంతో సిబిసిఐడి మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

అంతేకాకుండా ఎస్టేట్‌లో కనిపించకుండాపోయిన కొన్ని విలువైన వస్తువుల గురించి శశికళ, ఇళవరసిని ప్రశ్నించాలని ఆదేశించింది. దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన కొడనాడు ఎస్టేట్‌లో 2017లో గుర్తుతెలియని వ్యక్తులు చొర బడి కాపలాదారుడు ఓం బహదూర్‌ను హత్య చేసి పలు వస్తువులను దోచుకెళ్లిన సంగతి తెలిసిందే.

## న్యూయార్క్ టైమ్స్ 'మోస్ట్ స్టైలిష్ పీపుల్ ఆఫ్ 2024' లిస్టులో


# అనంత్ అంబానీ, రాధిక మర్చంట్



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, ఫార్మా దిగ్గజం వీరేన్ మర్చంట్ కుమార్తె రాధికా మర్చంట్ వివాహం ఈ యేడాది అంగరంగవైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. ఇక ప్రతి వేడుకలో వధూవరులు ధరించిన దుస్తులు, ఆభరణాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫ్యాషన్ ప్రియులను మంత్రముగ్ధులను చేశాయి. కాగా ప్రస్తుతం న్యూయార్క్ టైమ్స్ మోస్ట్ స్టైలిష్ లిస్టులో అనంత్, రాధిక చోటు సంపాదించుకుని మరో ఘనతను సొంతం చేసుకున్నారు. మోస్ట్ స్టైలిస్ పీపుల్ ఆఫ్ 2024 జాబితాలో అనంతర్, రాధిక అత్యంత స్టైలిస్ వ్యక్తుల్లో ఒకరిగా చోటు సంపాదించుకున్నట్లుగా న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. వివాహ సమయంలో వారు ధరించిన దుస్తులు, నగలు, అత్యంత వైభవంగా జరిగిన వారి వివాహ కార్యక్రమాలు మొదలైన విషయాలను పరిగణనలోకి తీసుకున్నట్లు వెల్లడించింది. అనంత్, రాధిక నిశ్చితార్థం 2023 జనవరిలో ముంబయిలోని అంబానీ నివాసం యాంటిలియాలో జరిగింది. వివాహం ఈ యేడాది జులైలో సంగీత్, మెహందీ, హల్దీ వేడుకలతో పాటు అంగరంగవైభవంగా జరిగింది. దీనికి ముంబయిలోని జియో వరల్డ్ సెంటర్ వేదికైంది. వారి పెళ్లికి దేశదేశాల నుంచి ప్రముఖ నటీనటులు, ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు పొందిన రిహన్నా, కేటీపెర్రి, ఆండ్రియా బోసెల్లి వంటి సెలబ్రిటీలు, ప్రపంచ దేశాల నేతలు, రాజకీయ నేతలు, పారిశ్రామిక వేత్తలు అతిథులుగా వచ్చారు. మూడు రోజుల పాటు జరిగిన ప్రీ వెడ్డింగ్ వేడుకల్లో వీరిరువురు పలు విలువైన ఫాషన్ దుస్తుల్లో మెరిశారు. వారి ఆచారాల ప్రకారం ముఖ్య ఘట్టమైన శుభ్ వివాహ్‌తో మొదలైన వివాహ వేడుకలు శుభ్ ఆశీర్వాద్, మంగళ్ ఉత్సవ్‌తో ముగిశాయి. వీరి వివాహాన్ని పురస్కరించుకుని అంబానీ కుటుంబం 50 పేద జంటలకు దగ్గరుండి వివాహం జరిపించింది. వారికి బంగారం, దుస్తులను కానుకగా అందించింది. భవిష్యత్‌లో మరిన్ని జంటలకు అండగా ఉంటామని తెలిపి తమ గొప్ప మనసును చాటుకుంది.

# కాలిఫోర్నియాలో భూకంపం

## రిక్టర్‌స్కేలుపై 7 గా నమోదు



**కాలిఫోర్నియా, డిసెంబరు 6:** అమెరికాలోని కాలిఫోర్నియా తీరప్రాంతంలో అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10.44 గంటలకు భారీ భూకంపం సంభవించింది. భూకంపతీవ్రత రిక్టర్ స్కేలుపై ఏడుగా నమోదయింది. ఫెర్నడెల్‌పట్టణంలో భూకంప కేంద్రం నమోదయింది. ఈ సమాచారాన్ని అమెరికా జియోగ్రాఫికల్ సర్వే విభాగంప్రకటించింది. తీరప్రాంతంలో భారీ భూకంపం రావడంతో అమెరికా సునామీ కేంద్రం ముందస్తు చర్యగా సునామి హెచ్చరికలు చేసింది. భూకంపప్రభావంతో పెట్రోలియా, స్కాటియా, కాబ్ తదితర ప్రాంతాల్లో తీవ్రస్థాయి ప్రకంపనలు నమోదయ్యాయి. ఉత్తరదిశలో వచ్చిన ప్రకంపనలు దక్షిణప్రాంతంలోని శాన్‌ఫ్రాన్సిస్కో దాకా వచానచయంటే తీవ్రత అర్థంచేసుకోవచ్చు. భూకంపం వల్ల భవనాల్లోని ప్రజలు కొంతసేపు అటూ ఇటూ ఊగిపోయారు. భూకంపం ముగిసిన తర్వాత కూడా అనంతరప్రకంపనలు వచ్చాయి. భూకంపం ధాటికిప్రాణ ఆస్తినష్టాలు ఏమాత్రం సంభవించాయన్నది తెలియాల్సి ఉంది.



# మహారాష్ట్ర ప్రొటెం స్పీకర్‌గా కొలాంబ్‌కర్

**ముంబయి, డిసెంబరు 6:** బిజెపి సీనియర్ నాయకుడు కాళిదాస్ కొలాంబ్‌కర్ మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేసారు. రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ కొలాంబ్‌కర్ చేత ప్రమాణంచేయించారు. రాజ్‌భవన్‌లో సాదాసీదాగా ఈప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. సీఎం దేవేంద్రఫడ్నవిస్ సమక్షంలో కాళిదాస్ కొలాంబ్‌కర్‌ప్రమాణం చేసారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలందరిచేత కొలాంబ్‌కర్ ప్రమాణం చేయిస్తారు. ఆ తర్వాత అసెంబ్లీకి శాశ్వతస్పీకర్, డిప్యూటిస్పీకర్‌ను ఎన్నుకుంటారు.

# ప్రోబా-3 విజయంతో ఈసాతో ఇస్రో ఒప్పందం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 6 ప్రభాతవార్త:** పిఎస్‌ఎల్‌వి-సి59 రాకెట్ ద్వారా యూరోపియన్ శాస్త్రవేత్తలు రూపొందించిన ప్రోబా-3 ఉపగ్రహాలను నిర్ణీత అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టడంతో ఇస్రో, ఈసాల బంధం మరింత బలపడింది. ప్రస్తుతం ప్రోబా-3 ఉపగ్రహాలు క్షేమంగా పని చేస్తున్నాయని ఇస్రోకు ఈసా శాస్త్రవేత్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో భారత్ ప్రయోగించే గగన్‌యాన్ ప్రాజెక్టులో ఈసా సహకారాన్ని ఇస్రో కోరింది. గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించి ట్రాకింగ్ వంటి సాంకేతిక సహాయాన్ని యూరోపియన్ అంతరిక్ష కేంద్రాల నుంచి ఇస్రో కోరింది. ఈ మేరకు ఈసా శాస్త్రవేత్తలు ఇస్ట్రాక్ డైరెక్టర్ ఎ.అనిల్‌కుమార్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, ఇతర కేంద్రాల డైరెక్టర్లు కూడా ఇందులో పాల్గొన్నారు.



ఈసా శాస్త్రవేత్తలతో ఒప్పందం కుదుర్చుకుంటున్న ఇస్రో శాస్త్రవేత్తలు

# రైల్వే ఎన్నికలలో 86.73శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 6,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలతో సహా,దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై జరిగిన సార్వత్రిక ఎన్నికలు-3-2024 తుదిరోజు పోలింగ్ ముగిసే సమయానికి 86.73శాతంగా పోలింగ్ నమోదైంది. గత బుధవారం నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ శుక్రవారం సాయంత్రం 6గంటలకు ముగిసింది. పోలింగ్ ముగిసే సమయానికి అత్యాధికంగా పోలింగ్ నమోదు కావడం గత రికార్డులను బద్దలుకొట్టి పటాపంచలు చేస్తూ సరికొత్తగా రికార్డును తిరగరాసింది. దీంతో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. ఏపి,తెలంగాణ,కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 10డివిజన్‌లలో 170పోలింగ్ కేంద్రాలలో 78,434మంది ఓటర్లకు గాను తొలిరోజు బుధవారం 41,342మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా రెండోరోజున గురువారం పోలింగ్ ముగిసే సమయానికి అదనంగా 24,529మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో రెండ్రోజులకు కలిపి 65,871మంది ఓటర్లు(83.94 శాతం పోలింగ్ నమోదైంది)ఇక మూడవ రోజైన శుక్రవారం సాయంత్రానికి 2,158మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం 68,029మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పోలింగ్ శాతం 86.73కు చేరుకుంది. డివిజన్ల వారిగా నమోదైన పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి. రైల్వే వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు..రైల్వే జీఎం కార్యాలయంలో(హెడ్‌క్వార్టర్స్) 87.86శాతం ఓట్లు పోల్ కాగా,సికింద్రాబాద్ డివిజన్‌లో-83.55శాతం,విజయవాడ-89.08శాతం,గుంతకల్లు డివిజన్-12,364మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 86.11శాతం పోలింగ్ రికార్డు అయింది. గుంటూరు-90.28శాతం,నాందేడ్-83.79శాతం ,తిరుపతి వర్క్‌షాప్- 95.43శాతం, గుంటుపల్లి (రాయనపాడు) వర్క్‌షాప్-93.46శాతం

చొప్పున మొత్తం మూడురోజులకు కలిపి 68,029మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఓటింగ్ 86.73శాతంగా నమోదైంది.

## డా.బిఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన సిఎం చంద్రబాబు



**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త** డాక్టర్ అంబేద్కర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘన నివాళులు శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేదక్కర్ 68వవర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బాల వీరందజనేయ స్వామి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, చిరంజీవి రావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జి , జనరల్ సెక్రటరీ పొలమరశెట్టి శ్రీనివాసరావు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు పంచకర్ల రమేష్‌బాబు గణబాబు ఆరోగ్యశ్రీ కార్పొరేషన్ ఛైర్మన్ విఎంఆర్డిఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయ్ అధ్యకత వహించారు.

## దేశవ్యాప్తంగా ఉర్జావీర్ కార్యక్రమం ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా అమలు చేసే ఉర్జావీర్ కార్యక్రమాన్ని 7వతేదీ శనివారం ఉదయం కృష్ణాజిల్లా పోరంకిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర ఇంధనశాఖామంత్రి మనోహర్‌లాల్‌లు ప్రారంభించనున్నారు. ఈమేరకు పోరంకిలోని మురళీరిసార్ట్ స్‌లో సభ ఏర్పాట్లను ఇంధనశాఖ కార్యదర్శి కె.విజయానంద్ శుక్రవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈసందర్బంగా విజయానంద్ మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఇంధన సామర్థ్యం సుస్థిరతను పెంపొందించే లక్ష్యంలో భాగంగా ఆర్థికాభివృద్ధితోపాటు ఇంధన పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇంధన సమర్ధవంతమైన ఉపకరణాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఉర్జావీర్ కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వంతోపాటు కేంద్రప్రభుత్వసంస్థ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్) సహకారంతో ఈకార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

## తెలుగమ్మాయి సుస్మిత సోమిరెడ్డి మిసెస్ న్యూయార్క్ ఎలైట్ యూనివర్స్2025 విజేతగా ఎంపిక



విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి: గోదావరి తీరంలో పుట్టిన తెలుగు అమ్మాయి సుస్మిత సోమిరెడ్డి న్యూయార్క్ అందాల వనితగా ఎంపికయ్యారు.ఆంధ్రప్రదేశ్‌కు విశ్వవిఖ్యాత గుర్తింపును తీసుకుని వచ్చారు.ఆమె తొలిసారిగా పాల్గొన్న పోటీల్లోనే ప్రథమ స్థానంలో నిలిచి అందరి ప్రశంసలందుకున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన సుస్మిత సోమిరెడ్డి మిసెస్ న్యూయార్క్ ఎలైట్ యూనివర్స్ 2025 విజేతగా ఎంపికయ్యారు. సుస్మిత రాజమహేంద్రవరంలోని బాలవిజ్ఞాన మందిర్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశారు. 2007లో గెయిట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ పూర్తి చేసి టాపర్‌గా నిలిచారు. 2011లో వివాహమయ్యాక ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేసేవారు. భర్త కూడా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావడంతో ఇద్దరూ ఉద్యోగంలో మరింత ఎదుగుదలకు 2014లో న్యూయార్క్ వెళ్లి అక్కడే స్థిరపడ్డామని చెప్తున్నారీ మిసెస్ న్యూయార్క్ ఎలైట్ యూనివర్స్ 2025 తెలిపారు. అందాల పోటీల్లో మొదటిసారి ఎల్‌కేజీలో ఉండగా నాలుగేళ్ల వయసులో తొలిసారిగా ఆనం కళాకేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో మొదటి బహుమతి పొందినట్లు తెలిపారు.ఆ తర్వాత మరెప్పుడు ఎలాంటి పోటీలకు వెళ్లినా కూడా సరైన గుర్తుంపు రాలేదందన్నారు సుస్మిత.. తనకు డ్యాన్స్ అంటే చాలా ఇష్టమని తెలిపారు. పాఠశాల, కళాశాలల్లో జరిగే వార్షికోత్సవాలతో పాటు న్యూయార్క్‌లో తాను పని చేసే సంస్థలో ఏడాది కోసారి జరిగే వేడుకలో డ్యాన్స్ చేస్తుంటాని తెలిపారు.భర్త ప్రోత్సాహంతోనే తాను ఈ విజయాన్ని సాధించామన్నారు. గతేడాది ఇక్కడే జరిగిన మిసెస్ భారత్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైనా అనారోగ్య కారణంతో వెళ్లలేకపోయానని తెలిపారు. భర్త సుధాకర్ ప్రోత్సాహంతో ఈసారి న్యూజెర్సీ వేదికగా జరిగిన ‘మిసెస్ న్యూయార్క్ ఎలైట్ యూనివర్స్ 2025 పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. టాలెంట్ రౌండ్, ర్యాంప్ వాక్, నేషనల్ టాలెంట్ రౌండ్, ర్యాంప్ వాక్, నేషనల్ కాస్ట్యూమ్స్ తదితర విభాగాల్లో ప్రతిభ చూపించారు. ప్రశ్నల విభాగంలో గృహహింస, స్త్రీ స్వేచ్ఛ తదితర అంశాలకు బదులిచ్చి తుది పోటీలకు ఎంపికయ్యారు. డిసెంబరు 1న న్యూజెర్సీలోని రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో జరిగిన తుది పోటీల్లో విజేతగా కిరీటం అందుకున్నారు.

## ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కృషి

### ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు గారపాటి

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కృషి చేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఎంఏ శాఖకు 22 వేల మందికిపైగా సభ్యులు ఉన్నారని.. 26 జిల్లాలలో 99 శాఖలు ఉన్నాయని తెలిపారు. ప్రతి జిల్లాలో ఐఎంఏ కనీసం నాలుగు గ్రామాలను దత్తత తీసుకొని, అక్కడ ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.

ఏ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న అక్కడ ప్రజల ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణలో తమ సభ్యులు ప్రభుత్వానికి చేయూతనిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇప్పుడు క్యాన్సర్ , రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాల వ్యాధులు పెరిగిపోతున్నాయన్నారు. అలాగే మన దేశంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎం.ఆర్) ప్రమాదం పొంచి ఉందన్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో అంటు వ్యాధుల నుంచి ప్రజల్ని రక్షించటం కష్టమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విచక్షణారహితంగా యాంటీబయాటిక్స్ వాడటమే అందుకు కారణమని చెప్పుకొచ్చారు.మోతాదు ప్రకారం మందులు వాడకపోతే యాంటీ మైక్రోబియల్ రెసిడెన్స్‌కు దారితీస్తుందన్నారు. ఇప్పటికే ఈ రెసిస్టెన్స్ కారణంగా క్షయ వ్యాధిని నిర్మూలించలేక పోతున్నమన్నారు. రాష్ట్రంలోని ఫార్మసీలలో పనిచేస్తున్న ఫార్మసిస్టులు, అసిస్టెంట్లను ఏఎంఆర్‌పై శాస్త్రి అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం నుంచి కూడా కొన్ని విషయాలలో వైద్యులకు సహకారం అవసరమని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్తు చార్జీలు కమర్షియల్‌గా వేయడం, బిల్డింగ్ ఆస్తిపన్నులలో, మందులపై, వైద్య పరికరాలపై జీఎస్టీ తగ్గించటం ద్వారా వైద్యాన్ని భారం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వైద్యులు అన్ని వ్యాధులను, యాక్సిడెంట్లో రోగులను అన్ని సందర్భాల్లో బతికించడం సాధ్యం కాదన్నారు. అనివార్య కారణాల వల్ల వ్యాధితో ఉన్న పేషెంట్ చనిపోతే డాక్టర్లపై దాడులు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2011లో ఒక చట్టం తీసుకు వచ్చిందని.. ఆ చట్టంలో ప్రస్తుతం మరికొన్ని మార్పులు చేసి కఠినంగా అమలు చేయడం ద్వారా వైద్యులపై దాడులను అరికట్టాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ పేర్కొన్నారు.

## ప్రతిభావంతుడు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

### - ప్రశంసలతో ముంచెత్తిన ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం , డిసెంబర్ 6, ప్రభాతవార్త** డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ను ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా ప్రశంసలతో ముంచెత్తారు. జాతీయ స్థాయిలో అనేకమంది ప్రశంసలు అందుకుని ప్రత్యేక వ్యక్తిగా ప్రతిభావంతునిగా పవన్‌కళ్యాణ్ కు గుర్తింపు ఉందని కొనియాడారు.

రాష్ట్రంలోని ఎన్‌డిఏ కూటమిలో ఉన్న నాయకుల కన్నా పవన్‌కళ్యాణ్ కు నాయకత్వ లక్షణాలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. పాపులారిటీతో పాటు పవన్‌కు వయసు కూడా ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ యంగెస్ట్ స్టేట్ , దీనిని 75ఏళ్ల వయసు కలిగిన నాయకులు నడిపించడం సాధ్యం కాదు అని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి



కేంద్రమంత్రి సురేష్‌గోపి కి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 6, ప్రభాత‘వార్త’ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో 2 రోజులపాటు కృష్ణవేణి సంగీత నీరాజనం జరుగుతుందని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శనివారం ఉదయం 8 నుండి 10.30 వరకు దుర్గాఘాట్‌నందు, ఆదివారం 8వ తేదీ ఉదయం 8 నుండి 10.30 వరకు మహామండపంలోని 7వ అంతస్తులోని కళావేదికపై జరుగుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ సంగీత నీరాజనంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. దుర్గమ్మ సేవలో కేంద్రమంత్రి: దుర్గమ్మను శుక్రవారం కేంద్ర పెట్రోలియం మరియు నాచురల్‌గ్యాస్ మరియు టూరిజం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - దుర్గమ్మకు నృత్య నీరాజనం: దుర్గమ్మకు శుక్రవారం విశాఖపట్నంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శ్రీ జిల్లాభవన్ కు చెందిన నాట్యాచార్యులు లలిత శ్రీనివాస్ తమ 30 మంది శిష్యబృందంతో కలిసి అందించిన నృత్యనీరాజనం అలరించింది. ఏకదంతాయ, మూషికవాహన, కనకాచలములో శ్రీ అమ్మవారి పాట, ప్రణవములో నివశించే పరమేశ్వరి, జయజనార్ధన కోలాటం, అమ్మలగన్నమ్మ నీవమ్మ, లక్ష్మివైభవం, నమస్తేస్తు మహామాయే లక్ష్మిస్తుతి, సరస్వతి స్తుతి, గణపతి తాళం, బాలగోపాల తరంగం, యిట్టి ముద్దులాడ బాలుడు, డోలాయం చలా తదితర కీర్తనలకనుగుణంగా నృత్యరీతులందించి ఆహుతుల మన్ననలందుకున్నారు. కళాకారులకు ఇఓ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు, ముఖ్య అర్చకులు చెరువు ఆదినారాయణలు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.

## పరిష్కారం కాని సమస్యలకు ప్రత్యేక ప్రణాళిక

### - భూహక్కు భరోసా రెవిన్యూ సదస్సులో రెవిన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా



రెవిన్యూ సదస్సులో ప్రసంగిస్తున్న రెవిన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, వేదికపై ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ కలెక్టర్ లక్ష్మీషా

**జగ్గయ్యపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్ళి సత్వర సమస్యల పరిష్కారం చూపుతుందని, భూహక్కు భరోసా రెవిన్యూ సదస్సుల్లో తక్షణమే పరిష్కారం కాని సమస్యలను ప్రత్యేక ప్రణాళికతో పరిష్కరిస్తామని రాష్ట్ర రెవిన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూహక్కు భరోసా రెవిన్యూ సదస్సులో సిసోడియాతోపాటు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పాల్గొన్నారు. తొలుత సభలో సిఎం సందేశాన్ని చదివి వినిపించారు. రాష్ట్ర రెవిన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా మాట్లాడుతూ ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్ళి సత్వర సమస్యల పరిష్కారం చూపుతుందని, భూహక్కు భరోసా రెవిన్యూ సదస్సుల్లో తక్షణమే పరిష్కారం కాని సమస్యలను ప్రత్యేక ప్రణాళికతో పరిష్కరిస్తామని అన్నారు. గతంలో ప్రతి సంవత్సరం రెవిన్యూ సదస్సులు జరిగేవని 2017లో చివరి సారిగా సదస్సు జరిగిందన్నారు. భూమి అనేది ప్రత్యేక ఒనరని, దాదాపు 60 శాతం మంది భూసాగు ఆధారంగా జీవిస్తున్నారని అన్నారు. మిగిలిన 40 శాతం మంది ఏదో విధంగా భూమితో అనుసంధానమై ఉన్నారన్నారు. పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీల్లో నలభైశాతం అవే ఉంటున్నాయన్నారు. అధికారులు, సిబ్బందిపై గౌరవం పెరిగేలా ప్రజలకు సేవలందించాలని ఆయన సూచించారు. సభలో ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ఈసదస్సులు మంచి వేదికలవుతున్నాయన్నారు. మీ భూమి-మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొబిహిషన్) చట్టం-2024ను ప్రవేశపెట్టినట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీని కొనసాగింపుగా జనవరి 8వ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతికుటుంబానికి భూమి అనేది ఒక భరోసా అయితే గత ప్రభుత్వం ఐదేండ్ల కాలంలో భూకబ్జాలు, రికార్డుల మార్పు, రీసర్వే అంటూ కష్టాలు తెచ్చిపెట్టిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవిన్యూ సదస్సుల నిర్వహణ ప్రభుత్వం తలపెట్టిందని, ప్రజల ఆస్థులను కాపాడేందుకే కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసిందని, అదే విధంగా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్-2024ను ప్రవేశపెట్టిందన్నారు.

ఇనాం భూములు, సీలింగ్ భూములు తదితరాలకు సంబంధించిన సమస్యలు కూడా పరిష్కారం కానున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీ శా మాట్లాడుతూ భూ సమస్యలకు చరమగీతంతో సమాజం బాగుపడుతుందన్నారు.

## అంబేద్కర్‌కు నివాళి అర్పించిన మాజీ సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** పేద ప్రజల సంక్షేమానికి రాజ్యాంగ రచన ద్వారా భారత రత్న అంబేద్కర్ అందించిన సహకారం మరువలేనిదన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా తమ అయిదేళ్ళ ప్రభుత్వ పాలనలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మహిళా సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టామన్నారు.పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించమన్నారు.ఆరు నెలల్లోనే ప్రస్తుత ప్రభుత్వం దళిత,బహుజన సంక్షేమాన్ని నీరుగార్చిందన్నారు.విద్యా,ఆరోగ్యరంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ నివాళులర్పించారు. ఈ సందర్భంగాఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, వైఎస్సార్సీపీ నాయకులు వరికూటి అశోక్‌బాబు, కాకుమాను రాజశేఖర్, కొమ్మూరి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో 14న మహానటుడు డాక్టర్ నందమూరి తారక రామారావు చలనచిత్ర వజ్రోత్సవాలు

### - ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్ధన్



**విజయవాడ, డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో 14న మహానటుడు,రాజకీయ వైతాలికులు డాక్టర్ నందమూరి తారక రామారావు చలనచిత్ర వజ్రోత్సవాలు జరుగుతాయని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్ధన్ తెలిపారు. ఎన్టీఆర్ సినీ జీవితంలోకి వచ్చి 75 ఏళ్ల అయిన సందర్భంగా ఘనంగా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నామని విజయవాడలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఎన్టీఆర్ కుమారులు, కుమార్తెలు హాజరవుతున్నారని వెల్లడించారు.అక్కినేని కుటుంబం, చిరంజీవి కుటుంబం నుంచి కొంతమంది హాజరవుతారన్నారు. వీరే కాక నిర్మాతలు, సినీ ఇండస్ట్రీ వారు కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ తో కలిసి పని చేసిన వారిని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజు అని, అన్ని రాజకీయ పక్షాల వారిని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామన్నారు. త్వరలో ఎన్టీఆర్ జీవిత విశేషాలతో కూడిన పుస్తకాలను అన్ని భాషలలో విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ చరిత్ర త్వరలో పాఠ్యపుస్తకాలలో కూడా వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఎన్టీఆర్‌తో అనుబంధం ఉన్న అనేక మంది కళాకారులు,సాహిత్యవేత్తలు,అభిమాన సంఘాల నేతలకు ఈ కార్యక్రమంలో సముచిత రీతిన గౌరవిస్తామని తెలిపారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి

### - రైల్వేలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి



**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 6,ప్రభాతవార్త** దేశ ప్రజలు స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలతో,పరస్పర గౌరవభావంతో కలిసిమెలసి జీవనం సాగించాలనే వసుధైక కుటుంబ దృక్పథాన్ని తన రాజ్యాంగం ద్వారా సమాజానికి అందించిన గొప్ప మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని డిఆర్ఎం ఎం.విజయకుమార్ అన్నారు. ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్బంగా స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహా పరినిర్వాన్ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు డిఆర్ఎం సుధాకర్,డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,జయశంకర్ చౌహాన్ తదితరులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ నాడు తాను స్వయంగా అనుభవించిన సామాజిక వివక్షపై తన కృషి,పట్టుదలతో అత్యున్నత విద్యావంతుడై విజయం సాధించి విశ్వ మానవ సౌభ్రాతత్వానికి దిక్సూచిగా నిలిచారన్నారు. సామాజిక అసమానతల నిర్మూలనకై నిత్యం పోరాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో దర్శానికేతతో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అలాగే స్థానిక శాంతినగర్‌లోని అంబేద్కర్ పార్క్‌లో జరిగిన కార్యక్రమంలో డిఆర్ఎం ఎం.విజయకుమార్,అదనపు డిఆర్ఎం సుధాకర్,డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇ మంగాచార్యులు,సీనియర్ డిపిఓ చౌహాన్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో రైల్వే అధికారులు క్యాప్రిల్ అరోరా,వీరయ ,మంగాచార్యులు,మనోజ్,శ్రావణ్‌కుమార్, మురళీకృష్ణ,వాలి,రాజశేఖర్ నాయక్,రంజిత్‌కుమార్,పిఐ(ఆర్)ఎం.విజయ్‌కుమార్,కార్మిక సంఘాల నాయకులు సాయిబాబా,మురళీకృష ్ణ,వెంకటేశ్వర్లు,జిఎస్ కిషోర్ కుమార్,కె ప్రభాకర్,యస్ విజయకుమార్,మల్లికార్జున,శ్రీనివాస శర్మ,రాజశేఖర్,తిక్కస్వామి,అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది,రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో భక్తుడు మిస్సింగ్



**తిరుమల,డిసెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తుడు కనిపించకుండా పోవడంతో కుటుంబసభ్యులు ఆలస్యంగా తిరుమల పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన అనిల్‌మార్థాకెర్ కుటుంబంతో కలసి నవంబర్ 27న తిరుమలకు వచ్చారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించిన అనంతరం సర్వదర్శనంలో వెళ్ళారు. మహద్వారం వద్ద భక్తుల రద్దీతో తప్పిపోయాడు. ఆ తరువాత కుటుంబసభ్యులు సొంతగ్రామంలో వెదికినా దొరకలేదు. దీంతో శుక్రవారం తిరుమలకు చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్ కేసు నమోదు చేశాడు.

## ఎర్ర చందనం అమ్మకాలు, ఎగుమతికి సింగిల్ విండో విధానం మేలు

### - డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ -వేలంలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు.ఆ దిశలో కేంద్రంపై వత్తిడి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు..‘ఎక్స్” వేదికగా పవన్ ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న విధానాల మీద కేంద్రం చర్చించినట్లు తెలిపారు. బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇటీవల ప్రతిపాదించిన ప్రకారం ఎర్రచందనం అమ్మకం, ఎగుమతి చేసే విషయంలో సింగిల్ విండో విధానం ఉంటే మేలు జరుగుతుంది. ఈ విధానానికి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కస్టోడియన్ గా వ్యవహరిస్తుంది. ఈ ప్రతిపాదనకు కేంద్రం నుంచి సముఖత లభిస్తుందనుకుంటున్నామన్నారు.ఆ దిశలో కేంద్రం స్పందించనున్నదన్నారు.. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో ఎర్రచందనం గ్రేడింగ్, వేలం, ఎగుమతి సాగిస్తుంది. తద్వారా ఈవేలం ద్వారా రెవెన్యూ పెరుగుతుంది.ఎర్రచందనం అరుదైన వృక్ష సంపద. ఆంధ్ర ప్రదేశ్ అటవీ ప్రాంతంలోనే పెరుగుతుంది. ఈ క్రమంలో కేంద్రం నిబంధనలను సవరించి ఆంధ్రప్రదేశ్ వెలుపల పట్టుబడిన ఎర్రచందనం సైతం సింగిల్ విండో వేలంలో భాగం కస్టోడియన్ గా ఉండే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికే దక్కేలా చూడాలి. దీనివల్ల ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పట్టుబడిన ఎర్రచందనం అమ్ముకోవడానికి కుదరదు. అమ్మకాలు, ఎగుమతులు ఒకే విధానం ద్వారా కొనసాగుతుంది. కేంద్ర పర్యవేక్షణతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కస్టోడియన్ గా కొనసాగుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు.

## నేటి తరానికి మార్గదర్శి అంబేద్కర్ : యనమల



**తొండంగి , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

నేటి తరానికి మార్గదర్శి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కరని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరూ ముందడుగు వేయాలని, తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు,శాసన మండలి సభాపక్షనేత యనమల రామకృష్ణుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ముఖ్యఅతిధిగావిచ్చేసిన ఆయన దళిత నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ ,అంబేద్కర్ పేదిరికంలోనే పుట్టినప్పటికీ విద్యాసంపన్నుడయి , ప్రపంచం మెచ్చిన అపర మేధావిగా పేరు గాంచారని ,రామకృష్ణుడు అన్నారు.అంబేద్కర్ కృషి, పట్టుదలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.విద్యతోనే పేదిరికం నిర్మూలన అవుతుందని ఆయన నిరూపించారన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం నవ సమాజ నిర్మాణానికి పాటుపడుతుందన్నారు.ఈకార్యక్రమంలో కొత్తపాకల సర్పంచ్ అంగులూరి సుధాకర్, దళిత నాయకులు కూరపాటి రఘు,బోడపాటి శ్రీను,పెదపాటి గవరయ్య ,బోడపాటి అప్పారావు , బొడపాటి సత్యనారాయణ, సోమాల ప్రసాద్,పిల్లి బాబ్జీ,బండి చిట్టిబాబు, సాక రామకృష్ణ, కిరణ్,కూటమి నేతలు యనమల రాజేష్,సుర్ల లోవరాజు,చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్,చోడిశెట్టి గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ,మల్ల గణేష్ దంతులూరి శ్రీనివాసరాజు, కుక్కడపు బాలాజీ,పోలిశెట్టి రామలింగేశ్వర రావు, చిటికెల శ్రీనివాసరావు,అరిగెల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు మార్షల్ ఆర్ట్స్ లో ఉచిత శిక్షణ : డా. మల్లాడి రాజేంద్ర



**కాకినాడ , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ నగరంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో బాలికల స్వీయ రక్షణ కొరకు మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మార్షల్ ఆర్ట్స్ లో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కాకినాడ పార్లమెంట్ జనసేన ఎన్నికల కమిటీ ఇన్చార్జి, ట్రస్టు చైర్మన్ డా. మల్లాడి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఒక ప్రకటనలో మల్లాడి మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రంలో బాలికలపై జరిగిన దాడులు, పలు అవాంచనీయ సంఘటనలు తనకు బాధ కలిగించాయని , మహిళలపై అటువంటి అమానవీయ సంఘటనలు పునరావృతం కాకుండా బాలికలు విద్యార్థి దశ నుండి ధైర్యంగా ఎదుర్కొనేలా బాలికల్లో ఆత్మరక్షణ కళలపై శిక్షణ ఇచ్చేందు కు తమ ట్రస్ట్ తరపున ఒక మహిళా శిక్షకురాలిని నియమి ంచామని, దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ నుండి ప్రాథమిక అను మతులు పొందామన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళలపై జరుగుతున్న సంఘటనలపై వేగంగా స్పందిస్తున్న విధానాలను, జిల్లా కలెక్టర్ ఆశయాన్ని ఆదర్శంగా ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మల్లాడి రాజేంద్ర చేస్తున్న సామాజిక సేవలు పట్ల పలు ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్ చిరస్మరణీయుడు

**కాకినాడ రూరల్ , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త )**



కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, దాదాసాహెబ్ ఫాల్కే వార్డు గ్రహీత బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకుని డివిజనల్ అభివృద్ధి అధికారి పి వాసుదేవరావు ,మండల పరిషత్ అధికారి పసుపులేటి సతీష్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంలో డిఎల్‌డిఓ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ చిరస్మరణీయుడని, ఆయన రచించిన రాజ్యాంగ ఫలాలను నేడు అనుభవిస్తు న్నామని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో గుత్తుల భీమశంకర్, సీనియర్ అసిస్టెంట్ వీరెష్,సుధీర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలు కాపాడేందుకు కృషి చేయాలి

- శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప
- అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**పెద్దాపురం , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామ స్వామి బాబు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రాజా సూరిబాబు రాజు, పలువురు దళిత యువకులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పూలమలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజప్ప మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను భారతదేశం నుండి తరిమి కొట్టడంలో అంబేద్కర్ తనదైన పోరాట పటిమను చూపారు అన్నారు. దేశానికి స్వాతంత్రం తో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ అంబేద్కర్ వంటి మేధావులు భౌతికంగా దూరమైన వారి యొక్క ఆలోచన విధానాలాతో నిరంతరం ప్రజల్లో జీవించే ఉంటారు అన్నారు. దేశానికి దిశా దశ నిర్దేశించే విధంగా మహోన్నత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వాతం త్రం సిద్ధించి 75 వసంతాలు పూర్తి అయిన సందర్భంలో అంబేద్కర్ మహాశయుని స్మరించుకోవడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడలను అనుసరించి రాజ్యాంగబద్ధమైన జీవనం సాగించాలని సూచించారు.



అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి సమాజ అభివృద్ధికి పాటు పడాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పక్షాలు నాయకులు పై ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళి

అంబేద్కర్ ఆశయాలను సాధించడం ద్వారా మాత్రమే ఆయనకు ఘన నివాళులు అర్పించేందుకు అవకాశం ఉంటుందని సిపిఎం సిఐటియు నాయకులు పేర్కొన్నారు అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని మున్సిపల్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవడమే డా. బి.ఆర్ అంబేద్కర్ కు మనం ఇచ్చేఘనమైన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి డి. క్రాంతికుమార్ అన్నారు. మున్సిపల్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం - సిఐటియు కార్యకర్తలు పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజలు తమను తాము పరిపాలిం చుకోవడానికి అవసర మైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ అందిం చారన్నారు. చదువుకో వడానికి పాఠశాలకు రానివని స్థితి నుండి నేడు అంబేద్కరే పాఠశాలలో విద్యార్థులకు ఒక పాఠంగా చెప్పుకునే స్థాయికి ఎదిగా రన్నారు. చదువుకోసం ఆయన పడిన ఇబ్బందులను ఎవరు పడకూడనే ఉద్దేశంతోనే చదువు పూర్తిగా ప్ర ప్రభుత్వ నిర్వహణలో ఉండాలని అంబేద్కర్ పేర్కొన్నారు. భారీ పరిశ్రమలు, ఘనులు, ఆర్థిక రంగానికి సంబంధించిన అన్ని కూడా ప్రభుత్వ రంగంలోనే ఉండాలని కోరుకున్నారన్నారు. తనుపడిన భాదలు ఇబ్బందులు మరొకరు పడకూడదని భారత రాజ్యాంగంలో సమానత్వం, సౌభ్రాతృత్వం చేర్చారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, లౌకికత త్వాన్ని, సోషలిజాన్ని మనం కాపాడు కోవాలన్నారు. రాజ్యా ంగంపై జరుగుతున్న దాడిని ప్రతిఘటించడమే అంబేద్కర్‌కు ఇచ్చేనిజమైన నివాళి అని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగం పైన, లౌకికతత్వం పైన దాడులు పెరిగిపోయాయని వాటిని ప్రతిఘటించాల్సిన భాద్యత మనమీద ఉందని అన్నా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నీలపాల సూరి బాబు, సిరిపురపు శ్రీనివాస్, దారపురెడ్డి కృష్ణ, ఎన్ .నరసింహమూర్తి, కె. అప్పన్న, వడ్డి సత్యనారాయణ, హనుమంతు, సుబ్బలక్ష్మి, ఆర్. వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



**రౌతులపూడి , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని రౌతులపూడిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ హాస్టల్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, మార్కెట్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు ఉద్యోగ ఉపాధ్యాయులు పూ లమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమ అధికారులు వీరభద్రరావు, అప్పారావు, ఉపాధ్యాయులు హరిబాబు, సింహాచలం, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే బండారు

**అమలాపురం , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

రావులపాలెంలో బెతెస్థా ప్రార్థనా మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు.ఈ సందర్భంగాసత్యానందరావు మాట్లాడుతూ క్రీస్తు జీవితం శాంతికి,సమాధానానికి ప్రతీకగా నిలిచిందని చెప్పి క్రిస్మస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.క్రైస్తవ సోదర సోదరీమణులంతా గొప్ప వేడుకగా జరుపుకునే క్రిస్మస్ పండగ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని సత్యానందరావు అన్నారు.అనంతరం క్రిస్మస్ కేకును ఎమ్మెల్యే కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభి రామయ్య, కాస సాగర్,జక్కంపూడి వెంకటస్వామి, సాధనల శ్రీనివాస్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశానికి దిశానిర్దేశం చూపిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్

- గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు

**దేవరపల్లి , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి దేశ పరిపాలనకు దిశా నిర్దేశం సూచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బి హెచ్ ఎస్ ఆర్ మరియు వివిఎం డిగ్రీ పీజీ కళాశాల కరస్పాండెంట్ గోపాల పురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డిగర్ల సువర్ణ రాజు మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన అంబే ద్కర్ పట్టుదలతో కష్టపడి, ఎన్నో అవమానాలు ఎదుర్కొని వీధి దీపాల కింద కూర్చుని చదువును కొనసాగించి , ఎన్నో డిగ్రీలు సంపాదించి భారత దేశ చరిత్రలోనే ఎక్కువ డిగ్రీలు పూర్తిచేసిన వ్యక్తిగా ఖ్యాతి గడించారని, రాజ్యాంగ నిర్మాణం లో ఆయన కృషి మరువలేనిదని. ఆ రాజ్యాంగ ఫలితమే భారతదేశంలో వివిధ మతాలు, కులాలు, భాషలు,



సంస్కృతులు ఎన్ని ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం గా భారతదేశం మనుగడ సాగించగలుగుతుందని. అది ఆయన రాసిన రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల ఫలితమేనని, ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా రాజ్యాంగ ఫలితాలను పొందుతున్న విద్యార్థిని విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి, మీ భవిష్యత్తు తీర్చిదిద్దుకున్నప్పుడే ఆయనకు ఘనంగా నివాళులు అర్పించినట్లు అవుతుందని డి. సువర్ణ రాజు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో డి.ఆనంద్ ప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.డి.యన్. కుమార్, ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ ఎం. విక్రమ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఇంటర్, డిగ్రీ విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు.



## నిండు శోకంతో బీబీ ఫాతిమా జహెరా వర్ధంతి

**మామిడికుదురు , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

ముస్లిం మతస్తుల ఆరాధ్యదైవం మొహమ్మద్ ప్రవక్త తనయురాలు బీబీ ఫాతిమా జహెరా వర్ధంతిని ముస్లింలు నిండు శోకంతో జరుపుకున్నారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని మామిడికుదురు మండలం లోని పాశర్లపూడి దర్గాలో శుక్రవారం మజ్లిస్లు జరిగాయి.దక్షిణ భారతదేశంలో ఇటువంటి దర్గా మరొకటి లేకపోవడంతో సుదూర ప్రాంతాలనుండి,ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా మహిళలు తరలివచ్చారు.ఈ దర్గాలో మహిళలకు మాత్రమే ప్రవేశం ఉంటుంది.పురుషులకు గాని గర్భిణీ స్త్రీలకు గాని దర్గాలో ప్రవేశం ఉండదు.ఉదయం నుండి సాయంత్రం వరకు మహిళల మజ్లిస్లు చదివి మాతం చేశారు. దర్గా ప్రాంగణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతం అంతా మహిళలతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుండి రాత్రి వరకు వచ్చిన వేలాదిమందికి స్థానిక భక్త బృందాలు,దర్గా నిర్వాహకుల ఆధ్వర్యంలో భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు.

## రాజ్యాంగ రూప శిల్పి అంబేద్కర్‌కు ఘన నివాళి

- నివాళులర్పించిన ఆర్డీవో శ్రీ రమణి



**పెద్దాపురం , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

డిసెంబరు 6న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతిక సందర్భంగా ఆర్డీఓ గారి కార్యాలయంలో భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి, సామాజిక న్యాయం కోసం పోరాడిన అంబేద్కర్ గారిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్య క్రమం లో డాక్టర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజాన్ని సాధించడంలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేశారు. ఆయన ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలన్నారు.

## దళితుల ఆశాజ్యోతి అంబేద్కర్

**తొండంగి , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

దళితుల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కరని ప్రముఖ న్యాయవాది రాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా, శుక్రవారం తొండంగి మండలం సీతారామపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత ప్రజల పురోభివృద్ధికి అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో బండి రాజు , అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వాడవాడల అంబేద్కర్ కు ఘననివాళులు

**గోపాలపురం , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని గోపాలపురం మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. అన్ని పాఠశాలలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా పెద్దగూడెం నవచైతన్య అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ.. సమసమాజ నిర్మాణ దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు. సామాజిక అసమానతలు రూపుమాపడానికి అంబేత్కర్ నిరంతరం శ్రమించారని గుర్తుచేసుకున్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపింది అంబేద్కర్ మాత్రమే అని చెప్పారు. ఆయన వర్ధంతి సందర్భంగ ప్రతిఒక్కరు ఆయన్ను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అంబేద్కర్ జీవితం నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



## ఎమ్మెల్సీ కుడిపూడి సంతాపం

**అమలాపురం , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

అమలాపురం అగ్రహారానికి చెందిన ప్రముఖ,రైల్వే సాధన సమితి నాయకుడు,ఫోటోగ్రాఫర్ దొమ్మేటి సత్యనారాయణమూర్తి మృతి పట్ల ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు సంతాపం వ్యక్తం చేశారు. సాయి విశ్వాష్ ఆసుపత్రి లో అనారోగ్యం తో చికిత్స పొందుతూ మృతి చెందిన దొమ్మేటి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ శుక్రవారం పరామర్శించారు.

కోనసీమ రైల్వే సాధన సమితి సభ్యులతో కలిసి ఆయన గత 20 ఏళ్లుగా రైల్వే పనులకు సంబంధించి ముక్తేశ్వరం రేవు నుండి చించినాడ బ్రిడ్జి వరకు ఫోటోలను ప్రజలకు అందించిన ప్రముఖ వ్యక్తి సత్యనారాయణ మూర్తి అని ఎమ్మెల్సీ ఈ సందర్భం గా తెలిపారు.సంతాపం వ్యక్తం చేసిన వారిలో కోనసీమ రైల్వే సాధన సమితి సభ్యులు ఈ ఆర్ ఎస్ సుబ్రమణ్యం,కలవకొలను తాతాజీ,సప్ప నాగేశ్వరరావు, మట్టపర్తి నాగేంద్ర,కుడుపూడి త్రినాథ్,వాకపల్లి రాజు తదితరులు ఉన్నారు.



# కస్తూర్బా విద్యార్థినులు విద్యలో రాణించాలి : ఎపిసి వేణు



**తొండంగి , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

కస్తూర్బా గాంధీ విద్యార్థినులు విద్యలో రాణించాలని అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి. వేణుగోపాలరావు సూచించారు. శుక్రవారం జిసిడివో, ఉమా మహేశ్వరరావు, ఏయస్వో రాంబాబు తో కలసీ తొండంగి మండలం వాకదారిపేటలో గల కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థినులు వీరికి స్వాగతం పలికారు. రాబోయే టెన్త్ ,ఇంటర్ పరీక్షల యందు వంద శాతం ఫలితాలు సాధించాలని విద్యార్థినులకు సూచనలు చేశారు. విద్యాలయం పరిసరాలు, స్టోర్ రూం, మెస్ లను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి, వారికి సూచనలు చేశారు. విద్యార్థినుల ప్రగతి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధ్యాపకులను ఆదేశించారు. శనివారం విద్యాలయం నందు నిర్వహిం చనున్న మెగా పేరెంట్ , టీచర్స్ సమావేశ ఏర్పాటపై చర్చించారు. ఈ సమావేశంలో స్టూడెంట్స్ తల్లిదండ్రుల సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతుందన్నారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు

- ఇందు ఆగ్రో ఏజెన్సీస్ పై కేసు నమోదు
- 11020 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్

**శంఖవరం , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎం. స్నేహిత ఆధ్వర్యములో విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ మరియు లీగల్ మెట్రాలజీ అధికారులతో సంయుక్తముగా జిల్లాలలోని శంఖవరం మండలంలో రెండు విత్తనముల షాపులపై తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో 11020 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు దీనికి సంబంధించి ఎం స్నేహిత తెలిపిన వివరాల ప్రకారంఇందు ఆగ్రో ఏజెన్సీస్ ను తనిఖీ చేయగా, గ్రౌండ్ బ్యాలెన్స్(భౌతిక నిల్వలు) మరియు రిజిస్టర్ ప్రకారం వున్న నిల్వలకు వ్యత్యాసం వుండుట చేత మండల వ్యవసాయ అధికారి సదరు షాపు యజమాని పై 6-ఏ క్రింద కేసు నమోదు చేసి సుమారు రూ 1,34,213/-విలువ గల 11.020 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసియున్నారు



మరియు పారామెక్స్ క్రిమిసంహారక ప్యాకేజీలపై యూనిట్ విక్రయ ధర లేనందున శివచెమ్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్పై లీగల్ మెట్రాలజీ అధికారులు ఒక్క కేసు నమోదు చేసామని తెలిపారుశ్రీ వీరభద్ర ఏజెన్సీస్ తనిఖీ చేయగా, సదరు షాపు నందు ఎటువంటి వ్యత్యాసములు కనుగొనబడలేదు. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎం. స్నేహిత మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో ఎరువులు, విత్తనములు మరియు పురుగుమందుల దుకాణలలో నిరంతరం తనిఖీలు కొనసాగుతాయి అని, ఎవ్వరైనా ఎరువులు, విత్తనములు మరియు పురుగుమందులను గరిష్ట అమ్మకపు ధర కన్న ఎక్కువ ధరకు అమ్మకము చేసిన, అక్రమ నిల్వలు వుంచిన, నకిలీ విత్తనములు అమ్మకములు చేసిన స్టాక్ రిజిస్టర్లు సక్రమముగా నిర్వహించక పోయిన, సదరు దుకాణలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపి యున్నారు. ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు వెంకట నాగ రాజు, నవీన్ కుమార్, వీరబాబు, కిషోర్, మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి ఈశ్వర రావు లీగల్ మెట్రాలజీ అధికారి మోహన్ పాల్గొన్నారు.

# నూతన ఫిలిం డైరెక్టర్లను ప్రేక్షకులు ఆదరించాలి

- కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు



**పెద్దాపురం , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

నూతన దర్శకులకు ప్రేక్షకులు ఆదరించాలని కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పేర్కొన్నారు. శుక్రవారం పెద్దాపురం జనసేన పార్టీ కార్యాలయంలో బెట్టింగ్ గ్యాంగ్ కేరాఫ్ కాకినాడ అనే నూతనంగా నిర్మించిన చిత్రానికి ట్రిజర్ రిలీజ్ చేశారు. ఎస్ఎస్ ఫిలింఅకాడమీ బ్యానర్తో వారెవ్వా జాతగాళ్ళ సినిమా డైరెక్టర్ సలాది సత్య డైరెక్ట్ చేసిన 2వ చిత్రం బెట్టింగ్ గ్యాంగ్ కేరాఫ్ కాకినాడ సినిమా టీజర్ రిలీజ్ వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నూతన వరవడితో యువతకు దిశా నిర్దేశాన్నిస్తూ ఇటువంటి సినిమాలు చిత్రీకరిస్తున్న డైరెక్టర్ సలాది సత్య కి కృతజ్ఞతలు చెబుతూ ప్రతి ఒక్కరూ సినీ రంగంలో రాణించి తన స్వగ్రామానికి మంచి పేరు తీసుకొచ్చి విధంగా కృషి చేయాలని. అదేవిధంగా ప్రేక్షకులందరూ కదా నాయకుల్ని ఆదరిస్తూ నూతన డైరెక్టర్లకు సినీరంగంలో చోటు ఇవ్వాలని వాళ్లకి ప్రతి ఒక్కరు సపోర్ట్ చేయాలని కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. ఎస్ఎస్ ఫిలిం అకాడమీ మరింత అభివృద్ధి చెంది సినీ రంగంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో హీరో లక్ష్మణ్ ప్రొడ్యూసర్ పిట్టా మనిరాజు సలాది శ్రీనివాస్ బాబు, సామర్లకోట జనసేన నాయకులు జిల్లా కార్యదర్శి పిట్టా జానకి రామారావు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ బస్ షెల్టర్ ప్రారంభోత్సవము



**రాజమహేంద్రవరం , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజమండ్రిలో జనసందోహం గల ఐదు రోడ్ల జంక్షన్ నందం గనిరాజు జంక్షన్ లో స్టేడియం కి వెళ్లే దారి మొదటిలో లయన్ గొల్లపూడి వీర వెంకట రమణమూర్తి –గొల్లపూడి వీరస్వామి సన్ బుక్ పబ్లిషర్స్ వారి సహకారంతో బస్సు షెల్టర్ నిర్మాణము ప్రారంభము నిర్వహించారు. సుమారు 15000 మంది పబ్లిక్ కి ఉపయోగకరంగా ఉంటున్న బస్ షెల్టర్ ప్రారంభోత్సవమునకు ముఖ్యఅతిథిగా లైన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఈశ్వర్ కుమార్ మరియు గౌరవ అతిథిగా రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ మరియు లైన్స్ వైస్ గవర్నర్ లయన్ శ్రీనివాస్ లయన్స్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మాటూరి మంగతాయారు లయన్స్ రీజినల్ చైర్ పర్సన్ లయన్ ముదునూరి వాణిశ్రీ గెస్ట్ ఆఫ్ హానర్ గా లయన్ జోన్ చైర్ పర్సన్ లయన్ తుమ్మిడి అరుణ్ కుమార్ మరియు ప్రాజెక్టు చైర్ పర్సన్ గా గ్రంధి వెంకటేశ్వరరావు వ్యవహరించిరి. రాజమండ్రిలోని ప్రముఖ లైన్స్ అందరూ ఈ యొక్క ప్రారంభోత్సవంలో పాల్గొనిరి. ప్రధానంగా ప్రెసిడెంట్ లయన్ మద్దుల వి ఎస్ ఎస్ రామగుప్త అందర్నీ ఆహ్వానించారు. ట్రెజరర్ లయన్ రాఘవరావు వచ్చిన అతిథులందరికి సత్కరించిరి. ఈ కార్యక్రమం మొత్తం లయన్స్ క్లబ్ రాజమండ్రి సంధానకర్తగా లయన్ గ్రంధి లక్ష్మీ వసంతకుమారి వ్యవహరించిరి . లయన్ గొల్లపూడి వీర వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమంలో మాకు ఈ సదవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు అని తెలిపారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్స్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ వీర వెంకట ఎంటర్ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ పోసిన పెదకాపు, తండ్రి : సూర్యనారాయణ, ఆర్.ఎస్.నెం. 153/1, శంకవరం మండలం, కాకినాడ జిల్లా – 533446. శ్రీ పోసిన పెదకాపు, తండ్రి : సూర్యనారాయణ, డి.నెం. 5-44, పాత కొత్తూరు గ్రామం, శంకవరం మండలం, కాకినాడ జిల్లా – 533446.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 01-03-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 28-02-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 72,37,748.81 పై. (అక్షరాల డెబ్బై రెండు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల నలభై ఎనిమిది రూపాయల ఎనభై ఒక్క పైసలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. 05.05.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 11-05-2023న (ఈనాడు : కాకినాడ జిల్లా (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్ప్రెస్: తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది. 01-03-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

పార్ట్ -1: మెస్సర్స్ వీర వెంకట ఎంటర్ప్రైజెస్కు చెందిన అన్నీ హైపోథికేటెడ్ ఆస్తులు, నిల్వలతో కూడిన ప్రస్తుత ఆస్తులు, బుక్ డెట్స్, రావలసినవి, కన్సంబల్ స్టోర్స్, స్పేర్స్ మరియు అన్నీ హైపోథికేటెడ్ చరాస్తి ప్లాంట్ & మెషినరీ మొ॥నవి.

పార్ట్ -2: తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, శంకవరం మండలం, తుని సబ్ రిజిస్ట్రీ, నెల్లిపూడి గ్రామ పంచాయితీ, నెల్లిపూడి గ్రామం, సబ్ డివిజన్ ఎస్.నెం. 153/1, ఎస్.నెం. 153 లోని ఎ.1.16 సెంట్ల విస్తీర్ణంలో ఎసి షీట్ షెడ్స్ మరియు ఆర్సిసి భవనంతో గల భూమి సేల్ డీడ్ నెం. 110/2017, తేది. 07.01.2017 ప్రకారం శ్రీ పోసిన పెదకాపు, తండ్రి : సూర్యనారాయణ గారి పేరున కలదు. హద్దులు (సేల్ డీడ్ ప్రకారం): తూర్పు : పేకేటి మంగాదేవి గారికి చెందిన భూమి, పడమర : కొంతంగి గ్రామ హద్దు కొంతమేర మరియు అమ్మకందారు సైపిరెడ్డి సూరిబాబు గారి అధీనంలో ఉన్న భూమి కొంతమేర, ఉత్తరం : అమ్మకందారు సైపిరెడ్డి సూరిబాబు గారు నిలుపుకున్న 2.1/2 లింకుల వెడల్పుతో గల నీటి కాలువ, దక్షిణం : పుంత.

తేది: 06-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# తలుపులమ్మ లోవ హుండీలు లెక్కింపు

**రౌతులపూడి ( తుని ), డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

తుని మండలం, లోవ లో వెలసిన శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానం హుండీలు లెక్కింపును శుక్రవారం నిర్వహించారు. గడిచిన 76 రోజులకు రూ. 39 లక్షల 39 వేల 250 రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి పి. విశ్వనాథ రాజుతెలిపారు. నోట్లు రూపేణ రూ. 37 లక్షల 61వేల 450రూపాయలు, నాణేల రూపేణ రూ. 1,77,800 రూపాయలు



వచ్చాయన్నారు. ఈహుండీల లెక్కింపును ఆలయ ఈఓ విశ్వనాథరాజు, ఆలయ చైర్మన్ గొర్లె అచ్చియ్య నాయుడు, ధర్మకర్తలు, తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవో వి.సత్యనారాయణ, సిరిపురం గ్రూపుటెంపుల్స్ ఈవో ఎం సూర్యరమణి పర్యవేక్షించారు. దేవస్థాన అర్చకులు, సిబ్బంది, శ్రీవారి సేవా సంఘం, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య నివారణకు చర్యలు : ఎస్ఐ మౌనిక



**పెద్దాపురం , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారణకు చర్యలు తీసుకుంటున్నట్టు పెద్దాపురం ఎస్సై మౌనిక తెలిపారు. రాత్రి వేళలో పట్టణంలోని ప్రధాన రహదారులలో విపరీతమైన ట్రాఫిక్ రద్దీ పెరగడంతో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్టు గుర్తించమన్నారు. పట్టణ ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ సమస్య లేకుండా వ్యాపారులు ప్రజలు సహ కరించాలని సూచించారు. ఈ సందర్భ ంగా మెయిన్ రోడ్ లో పోలీస్ సిబ్బంది వాహనాలు నిలిపేందుకు మార్జిన్లను ఏర్పాటు చేశారు. రోడ్డు మధ్యలో (సెంటర్ పార్కింగ్) పోలీస్ వారు సూచించిన వైట్ మార్జిన్ లోనే ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయాలి , మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ అంత రాయం లేకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని ద్విచక్ర వాహనాలు ఇతర వాహ నాలు షాపులకి ఇరువైపులా వాహనాలు పార్కింగ్ చేయరాదని ట్రాఫిక్ నియమ నిబంధ నలు ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని పెద్దాపురం ఎస్ఐ వి మౌనిక తెలియజేశారు,

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పెళ్లి కొడుకాయెనే

**శంకవరం , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

కత్తిపూడి గ్రామంలో పంతం వారి మెట్ట పై వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం లో షష్టి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. కళ్యాణ మహోత్సవాలు పురస్కరించుకుని పురస్కరించుకుని ఉదయం 8గంటల7 నిమిషాలు కు ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ ,త్రినాథ్ శర్మ ఆధ్వర్యంలో జీలకర్ర చందు సువర్ణ దంపతుల చేతుల మీదుగా స్వామి అమ్మవార్లను సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్లను పెండ్లి కుమారుడు కుమార్తె లుగా గావించి దంపతులచే విగ్నేశ్వర పూజ దీక్ష దారుణ తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణాన్ని పురస్కరించుకుని ముత్తయిదువులచే పసుపు కొట్టే కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా చైర్మన్ గంగాధర్ మాట్లాడుతూ శనివారం ఉదయం నుండి స్వామివారి ఆలయం వద్ద షష్టి మహోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని ,ఉదయం 10గంటల40 నిమిషాలకు స్వామివారి కళ్యాణం అనంతరం ఆలయ ఆవరణలో భారీ స్థాయిలో అన్న





సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు మాధవ్ స్వామీ ఆలయ చైర్మన్ కేలంగి నూకరాజు, ఆలయ కమిటీ సభ్యులు ,జీలకర్ర లక్ష్మణారావు,జీలకర్ర త్రిమూర్తులు,కోలా స్వామీ, మాదేపల్లి మహేష్ జిలకర చక్ర కామేశ్వరరావు గ్రామస్తులు తోట మణికంఠ ఎంపీటీసీ జిలకర విష్ణు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్స్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీ బందారు రాము, తండ్రి : శ్రీ బందారు సాంబయ్య, డి.నెం. 2-300/1, బ్రాహ్మిణ్స్ వీధి, బుర్రిలంక గ్రామం, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా – 533126. హామీదారు : శ్రీ గంగుమళ్ళ సత్యనారాయణ, తండ్రి : శ్రీ లేటు వెంకట రావు, డి.నెం. 11-268/1, కడియపులంక, తూర్పు గోదావరి జిల్లా – 533126.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 03-04-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 02-04-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 1,18,40,553/- (అక్షరాల ఒక కోటి పద్దెనిమిది లక్షల నలభై వేల ఐదు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + తేది. 03.04.2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. 05.06.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 11-06-2023న (ఈనాడు : తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది. 03-04-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 765/2019, తేది. 25.02.2019 ప్రకారం శ్రీ బందారు రాము, తండ్రి : శ్రీ బందారు సాంబయ్య గారి పేరున గల ఆస్తి : తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రీ, కడియం మండలం, వేమగిరి గ్రామ పంచాయితీ, వేమగిరి గ్రామం, ఆర్.ఎస్.నెం. 42కు సంబంధించి సబ్ -డివిజన్ ప్రకారం ప్రస్తుత ఆర్.ఎస్.నెం. 42/5 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.28.16 సెంట్లు, దీనిలో తూర్పు వైపు ఎ.0.18.84 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం. 42/6 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.28.20 సెంట్లు, మొత్తం కలిపి ఎ.0.47.04 సెంట్లు లేదా 2,274.8 చ॥గ॥ల (రోడ్డు విస్తరణ తరువాత – 1815.73 చ॥గ॥లు) విస్తీర్ణం గల జిరాయితీ మెట్ట భూమి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు మొ॥వాటితో సహా కలదు. హద్దులు : డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం : వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, దక్షిణం : రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు : వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : ప్రగాడరెడ్డి రాంబాబు గారికి చెందిన వ్యవసాయ భూమి. వాస్తవంగా హద్దులు: ఉత్తరం : రాము & ఇతరులు వదిలిన 33' వెడల్పు రోడ్డు, దక్షిణం : రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు: వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : ప్రగాడరెడ్డి రాంబాబు గారికి చెందిన వ్యవసాయ భూమి.

పైన తెలిపిన హద్దులలో విస్తీర్ణం ఎ.0.47.04 సెంట్లు లేదా 2,274.8 చ॥గ॥లు (రోడ్డు విస్తరణ తరువాత – 1815.73 చ॥గ॥లు), అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

తేది: 06-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సభ్యునిగా హాజీ ముకర్రం హుస్సేన్

**మామిడికుదురు , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

పి.గన్నవరం నియోజకవర్గం మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన హాజీ ముకర్రం హుస్సేన్ ను రాష్ట్ర వక్ఫ్ బోర్డు కమిటీ లో (షియా స్కాలర్) సభ్యుడిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వుల ప్రతులను ముకరం హుస్సేన్ శుక్రవారం విలేకరులకు అందించారు. ఈ సందర్భంగా తనను రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సభ్యునిగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర చైర్పర్సన్ జనాబ్ అబ్దుల్ అజీజ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

తన నియామకానికి నిరంతర కృషిచేసిన అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి, పిగన్నవరం శాసనసభ్యులు



గౌరవనీయులు గిడ్డి సత్యనారాయణ ,నామన రాంబాబు తోపాటు తన వెన్నంటి నిలిచిన ముస్లిం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# శర్వాణి స్కూల్కి అరుదైన పురస్కారం

**గోపాలపురం , డిసెంబర్ 06 ( ప్రభాతవార్త ) :**

మండల కేంద్రమైన గోపాలపురంలోని శర్వాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు అరుదైన పురస్కారం లభించింది. బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ సర్వేలో గోపాలపురం శర్వాణి పాఠశాలకు 2024-25వ సంవత్సరానికి గాను నేషనల్ వైడ్ 'స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్' అవార్డు దక్కించుకుంది. హైదరాబాద్లోని హైటెక్ సిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్రెయిన్ ఫీడ్ సంస్థ అధినేతల చేతుల మీదుగా శర్వాణి స్కూల్ డైరెక్టర్ రాపాక ఫణి కిషోర్ ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఫణికిషోర్ మాట్లాడుతూ.. విద్యారంగంలో ప్రత్యేకతను చాటుకుంటూ విద్యార్థులకు అన్ని రంగాల్లో అభివృద్ధి కల్పించడంలో శర్వాణి స్కూల్ చక్కటి పాత్ర పోషిస్తోందన్నారు. ఈ అవార్డు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతో సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాలను విద్యార్థులను మరింత ఉన్నత శిఖరాలను చేర్చడమే తమ



లక్ష్యమని చెప్పారు. ఈ అవార్డు దేశవ్యాప్తంగా విద్యాసంస్థలకు ప్రేరణగా నిలుస్తుందని, విద్యా ప్రాముఖ్యతను మరింతగా చాటి చెపుతుందని ఫణి కిషోర్ పేర్కొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పాల వ్యాపారంతో రూ.3 కోట్లు



కొన్ని విజయాలను వ్యక్తిగత విజయాలుగా మాత్రమే పరిగణించలేము. రేణు సాంగ్వాన్ సాధించిన విజయంఅలాంటిదే. సంప్రదాయ విధానాలకు, ఆధునిక సాంకేతికత జోడిస్తే సాధించగల విజయం అది. చదువుకోకపోయినా కష్టాన్ని నమ్ముకుంటే అద్భుత విజయాన్ని సొంతం చేసుకోవచ్చు అని నిరూపించిన హరియాణా రాష్టం ఝజ్జర్ జిల్లా ఖర్మన్ గ్రామానికి చెందిన రేణు సంగ్వాన్ "కృషి జాగరణ్ మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకోనుంది. పాడి పరిశ్రమకు ఆమె చేసిన అసాధారణ సేవా గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మకమైన పురస్కారానికి ఎంపికైంది రేణు సంగ్వాన్... తొమ్మిది దేశవాళీ ఆవులతో రేణు పాడిపరిశ్రమ ప్రయాణం ప్రారంభం అయింది. ఇప్పుడు ఆమె గోకుల్ ఫామ్ శ్రీకృష్ణ 280కి పైగా ఆవులకు నిలయంగా, సుస్థిర పాడి పరిశ్రమ అంటే ఇలా ఉండాలి అని చెప్పుకునేంతటి ఘన విజయం సాధించింది. మూడు కోట్ల టర్నోవర్తో దేశంలోని అత్యుత్తమ పామ్లలో ఒకటిగా పరి గణించబడుతోంది. సాహివాల్, గిర్, థార్పర్కర్లాంటి స్వదేశీ ఆవు జాతులపై ఆధారపడడం రేణు విజయంతో కీలక అంశం. ఈ జాతులు ఔషధ గుణాలుకలిగిన పాలను ఉత్పత్తి చేయడానికి ప్రసిద్ధి చెందాయి. అంతేకాదు.. హైబ్రిడ్ జాతులతో పోల్చితే వాటి ఆలనాపాలనకు అయ్యే ఖర్చు చాలా తక్కువ. ఆవులు స్థానిక బారంలాగా పరిపోగాయి. వాటి పాలు పోకనీ ఇది హైటెక్ ఇంటి చిన్నమైనవి స్వదేశీ వారిని ప్రోత్సహించడం ద్వారా రైతులు ఆర్థిక స్వావల పాదంచివర్సు అంటుంది రేణు గోల్ పామ్ తయారు చేస్తున్న నెయ్యి మన దేశంలో 24 దేశాల్లో ఫామ్ విజయానికి పద్ధతులు కూడా కుమారుడు వినయ్సాంమలో ఆటోమెటి మిక్కి క్లీనింగ్ యాత్రలు ఏర్పాటు చేసింది. కొటీశ్వరుడయ్యాను కోకల్ పామ్ "కృష్ణ' దేశీయ ఎద్దుల వీర్యాన్ని ఉత్పత్తి చేసి దేశవ్యాప్తంగా రైతులు స్వదేశీ ఆవులను దత్తత తీసుకోని వాటి ఉత్పాదకతను పెంచడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఉపయోగచాపన పాల వస్తువుల ద్వారా ఆదాయాలు పెంచుకోవచ్చు" అంటుందు రేణు, నవాళ్ల లేకుండా ఏ విజయం సాధ్యంప్రయాణం మొదలు పెట్టినప్పుడు నల్లేరుపై నడకలా కొనసాగలేదు. వనరుల కొరతతో సహా అనేక అడ్డుకులు ఎదుర్కోవలసి వచ్చింది. ఆవులు ఆరోగ్యంగా ఉండేలా, వ్యాధులు బారి నుంచి వాటిని రక్షి ంచడం కూడా పెద్ద సవాలుగా మారింది. పాడిపరిశ్రమలో వ్యాక్సినేషన్ పరిశుభ్రాత ఎంతో కీలకు అంటున్న రేణు వారికి క్రమం తప్పకుండా టీకాలు వేయించడం నుంచి శుభ్రమైన వాతావరణం ఉండేలా ఎంతో సమయాన్ని వెచ్చించింది. ఆవులకు నాణ్యత గల పశుగ్రాసాన్ని అందించడంపై దృష్టి పెట్టారు. కఠోర శ్రమ, అంకితదావం, సృజనాత్మకతతో దేశవ్యాప్తంగా రైతులు, మహిళలకు ఆదర్శంగా నిలిచిన రేణు సంగ్వాన్ ప్రతిష్టాత్మకమైన 'జాతీయ గోపాల్ రత్న

# ఆత్మీయ అమృత నేస్తం



**తెలుగు పంచాంగం ప్రకారం రోజులో కొంత సమయాన్ని అమృత ఘడియలు' అంటారు. కొందరికి మాత్రం ఆత్మీయులు దగ్గర ఉంటే ఎప్పుడూ అమృత ఘడియలే, మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దేవేంద్ర ఫడ్నవీస్‌కు అమృత భార్య మాత్రమే కాదు.. ఆత్మీయ నేస్తం ప్రముఖ రాజకీయ నాయకుడి భార్యగానే కాదు.. 'మల్టీ టాలెంటెడ్ స్టార్' గా ఎంతో గుర్తింపు తెచ్చుకుంది అమృత ఫడ్నవీస్.**

మీరు ఎప్పుడూ ఇంత ఉత్సాహంగా ఎలా ఉండగలుగుతున్నారో మాకు తెలుసు అంటారు సన్నిహితులు దేవేంద్ర ఫడ్నవీస్తో సరదాగా, ఆ రహస్యంలో 'అమృత' పేరు దాగి ఉంది. దేవేంద్ర భార్య అయిన అమృత మల్టీటాలెంట్‌కు మారుపేరు. నిత్య ఉత్సాహానికి కెరాఫ్ అడ్రస్, ఫైనాన్స్, మ్యూజిక్, యాక్టింగ్, స్పోర్ట్స్ పలు రంగాల్లో ప్రతిభ చాటుకున్న అమృత ఫడ్నవీస్ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటుంది. నాగపూరుకు చెందిన అమృత డిగ్రీ వరకు అక్కడే చదువుకుంది. పుణెలో ఎంబీఏ చేసింది. యాక్సిస్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ క్యాషియర్‌గా ఆమె ఉద్యోగ ప్రస్థానం మొదలైంది. అమృతకు చిన్నప్పటి నుంచి సంగీతం శాస్త్రీయ అంటే, ఇష్టం. తన గానంతో శ్రోతల ప్రశంసలు అందుకునేది. ప్రకాష్ సినిమాకై గంగా జలల్లో ఒక పాట కూడా పాడింది. సామాజికంతో కూడిన పాటలను రూపొందించడంలో ముందు ఉండే అమృత నది కాలుష్యం నుండి గృహహింస వరకు ఎన్నో సందేశాల పాటలు ఆలపించింది. స్త్రీ సాధికారతను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక పాటలను రూపొందించింది. ఆపదలో ఉన్న ప్రజలు, అణగారిన వర్గాల పిల్లల సహాయం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. అమృత ప్రతిభలో పాటే కాదు ఆట కూడా ఉంది. స్టేట్‌లెవెల్ టెన్నిస్ ప్లేయర్గా అండర్ 16 టోర్నమెంట్స్లో ఆడింది. "షల్ మీడియా స్టార్‌గా కూడా బాగా పాపులర్ అయిన అమృతకు మిలియన్ ఇన్‌స్టాగ్రామ్‌లో 1.1ల ఫాలోవర్లు ఉన్నాయి. సామాజిక కోణంలో ఆమె ఇన్‌స్పైరింగ్ పోస్ట్‌లకు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. కెరీర్, కుటుంబాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్న అమృత దేవేంద్ర ఫడ్నవీస్‌కు అక్షరాల ఆత్మీయ నేస్తం. పెళ్లికి మొదట్లో భయపడింది! దేవేంద్ర అమృత వివాహం ప్రేమ వివాహం అనుకుంటారు చాలా మంది, కానీ వారిది పెద్దలు కుదిర్చిన పెళ్లి, అమృత తండ్రి శరద్ రానాడే, తల్లి చారులత... ఇద్దరూ వైద్యులే, అయితే తమలాగే కూతురు కూడా డాక్టర్ కావాలని అనుకోలేదు. కుమార్తెకు స్వేచ్ఛ ఇచ్చారు.



ఇక పెళ్లి విషయానికి వస్తే... పెళ్లికి ముందు దేవేంద్ర, అమృత ఒకరికొకడు అపరిచితులు. వీరిని ఒక కామన్ ఫ్రెండ్ శైలేష్ జోగ్లేక్ ఇంట్లో పెళ్లి కోసం తీసుకువచ్చారు పెద్దలు. ప్రస్తుతం దేవేంద్ర శాసనసభ్యుడు అయ్యాడు, రాజకీయ నాయకుడిని పెళ్లి చేసుకోవడం గురించి మొదట్లో భయపడ్డాను. అయితే ఆయన నిరాడంబర వ్యక్తిత్వంతో నాలో భయం ఎగిరి పోయింది. నా అభిప్రాయం మారి పోయింది అని భర్త దేవేంద్ర గురించి చెబుతుంది అమృత. చాలామంది రాజకీయనాయకులలాగే దేవేంద్ర కూడా గంభీరంగా కనిపిస్తాడు. ఆయన సరదాగా ఉండేలా, అదేపనిగా నవ్వేలా చేయడం అంటే ఆషామాషీ కాదు. అయినను... శ్రీమతి అమృత భర్త దేవేంద్రను నవ్విస్తూ ఉంటుంది.. ఒక్కమాటలో చెప్పాలంటే ఆయన పెదాలపై కనిపించే నవ్వు... అమృత సంతకం! □

# చలికాలంలో స్టైల్‌గా!

ఫ్యాషన్ ఫ్యాషన్



అందంగా, స్టైల్‌గా కనిపించాలా... అయితే మీ దగ్గర 'కేప్' అందంగా ఉండాల్సిందే. ఫ్యాషనిస్టులు ఈ సూత్రం మనకే కాదు... ప్రపంచవ్యాప్తంగా అందరికీ వర్తిస్తుంది. ఇంగ్లండ్ శిలలో రాణుల ఫొటోలు... అమెరికన్ పురాతన చిత్రాలు ఎప్పుడైనా గమనించారా? వాటిలో తప్పక చిత్రాల్లో కనిపించేది కేప్! నాటి ఫ్యాషన్... ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా మారుతూ వస్తోంది. రోజువారీ దుస్తులైనా... మెరిపించాల్సిన వేడుకలైనా చక్కగా నప్పేయడం దీని ప్రత్యేకత. చలివేళ... దుస్తులేవైనా స్వెట్టర్ మాటున దాగాల్సిందే! ఇలాంటప్పుడు ఫ్యాషన్ గురించి ఏం ఆలోచిస్తామన్న సందేహమా? ఇదిగో ఇలా జాకెట్లను తెచ్చేసుకుంటే సరి. షర్ట్, కుర్తీ, స్కర్ట్, జీన్స్... దేనిమీద వేసినా ఆకర్షించడం ఖాయం. ఫార్మల్, ఇన్ఫార్మల్ దుస్తులతోనూ జత కట్టేస్తుంది. ఆక్రిలిక్, వెల్వెట్, సెరెనెడ్, ప్రింటెడ్, ఉలెన్... ఇలా బోలెడు స్టైల్స్‌లో...భిన్న వస్త్రరకాల్లో దొరుకుతోంది. మీకు తగినదేదో ఎంచుకోవడమే తరవాయికి ఇంకేం. వార్డ్‌రోబ్‌లో చోటిచ్చేయండి. చలి నుంచి రక్షిస్తూ. . స్టైలిష్ లుక్‌నీ అందిస్తున్న ఈ కేప్‌ల్లో మీ ఓటు దేనికో !











# ఈ స్క్రబ్స్‌తో చేతులు కోమలం..



ఇంటి పని, వంట పని, గిన్నెలు తోమడం, బట్టలుతకడం.. వంటి రోజువారీ పనుల కారణంగా పదే పదే చేతులు నీళ్లలో నాని మరింత పొడిగా తయారవుతాయి. ఫలితంగా దురద, మంట పుట్టడం, అలర్జీలు.. వంటి సమస్యలొచ్చే అవకాశం ఉంది. మరి, వీటి నుంచి బయటపడాలంటే ఇంట్లో లభించే కొన్ని పదార్థాలతో స్క్రాబ్స్ తయారుచేసుకొని వాడితే ఫలితం ఉంటుందంటున్నారు సౌందర్య నిపుణులు. మరి, చేతుల్ని తేమగా, కోమలంగా మార్చే ఆ న్యాచురల్ స్క్రాబ్స్ ఏంటో తెలుసుకొని, మనమూ ట్రై చేసేద్దామా..! టేబుల్‌స్పూన్ ఓట్మీల్ పొడి, అర టేబుల్‌స్పూన్ కొబ్బరి నూనె.. ఈ ఉత్పత్తులను బాగా కలుపుకొని చేతులు, మణికట్టుపై మాస్క్ అప్లై చేసుకోవాలి. పావుగంట పాటు అలాగే ఉంచుకొని ఆపై గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఓట్మీల్ చర్మానికి తేమనందించి కోమలంగా మార్చుతుంది. ఈ ప్యాక్ను రోజూ ప్రయత్నించచ్చు. ఓట్మీల్ పొడిని ఇలా కూడా ఉపయోగించవచ్చు. ఒక టొమాటోను రెండు ముక్కలు చేసి.. ఒక ముక్కను ఓట్మీల్ పొడిలో అద్దాలి. దాంతో చేతిపై, మణికట్టుపై పదిహేను నిమిషాల పాటు మర్దన చేయాలి. ఆపై మరో టొమాటో ముక్కను ఇంతకుముందులాగే ఓట్మీల్ పొడిలో ముంచి మరో చేతిపై రుద్దుకోవాలి. తర్వాత చల్లటి నీటితో కడిగేసుకుంటే సరి. రెండు టేబుల్ స్పూన్ల చక్కెరలో ఐదారు చుక్కల విటమిన్ 'ఇ' నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని చేతులు, మణికట్టుపై అప్లై చేసి రెండు నిమిషాల పాటు మృదువుగా రుద్దుకోవాలి. ఆ తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. విటమిన్ 'ఇ' డ్యామేజ్ అయిన చర్మాన్ని రిపేర్ చేసి తిరిగి ప్రకాశవంతంగా మార్చుతుంది. □

# నోడ్యులార్ టి.బి.-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**రకాలు** : నోడ్యుల్ సైజ్, సంఖ్య, కణజాలాన్ని బట్టి అనేక రకాలుగా ఉంటాయి. నోడ్యుల్ రకాన్ని బట్టి సాలిడ్ వబ్‌సాలిడ్ మరియు లిక్విడ్ రకాలని, నోడ్యుల్ సంఖ్యని బట్టి సింగిల్ మరియు మల్టీపుల్ నోడ్యాల్ అని, లంగ్ కణజాలాన్ని బట్టి సబ్‌ప్లూరల్ నోడ్యుల్స్, బ్రాంఖియల్ నోడ్యుల్స్, సెంట్రీలోబ్యురార్ నోడ్యుల్స్, కాస్టోకాండ్రియల్ నోడ్యుల్స్, పలోశనరీ నోడ్యుల్ అని వివిధ రకాల పేర్లతో వ్యవహరిస్తారు. అంతేగాకుండా నిరుపాయకరమైన నోడ్యూల్స్ మరియు ప్రాణాంతకరమైన నోడ్యుల్స్ అని రెండు రకాలుగా కూడా పరిగణించవచ్చు. **రిస్క్:** పోషకాహార లోపం ఉన్నవారిలో కేన్సర్, హెచ్ఐవి. డయాబెటిక్స్, రోగనిరోధక శకినత తక్కువగా ఉన్నవారిలో వృద్ధుల్లో ముఖ్యంగా 50-80 సంవత్సరాల వారిలో, రేడియేషన్ థిరపీ తీసుకుననవారిలో వంశ చరిత్రలో కేన్సరల్ వ్యాధి ఉన్నప్పుడే, కొన్ని రకాల వృత్తి పనులవారిలో (బొగ్గు, కాటన్ మిల్స్‌లో పనిచేసేవారు), కార్టికోస్టిరాయిడ్ థిరపీ తీసుకునేవారిలో . క్షయవ్యాధికి సరైన చికిత్స తీసుకోకపోయినా, ధూమపానం, ఆల్కహాల్, డ్రగ్స్, వంటి మత్తుపదార్థాలు తీసుకునేవారిలో నోడ్యురార్ టి.బి. వచ్చే అవకాశం ఉంది. **వ్యాధి లక్షణాలు:** అలా మందిలో ఎటువంటి లక్షణాలు కన్పించవు. అరుదుగా నోడ్యుల్స్ సైజ్ పంఖ్యను రకాన్ని బట్టి దగ్గు, ఛాతీ నొప్పి, పిల్లికూతులు ఆయాసం, నీరసం, అలసట, గొంతు బొంగురుపోవడం, ఆకలి లేకపోవడం. బరువు తగ్గడం,. దగ్గినపుడు రక్తం పడడం తయాచుగా న్రబ్రాంకైటిన్, న్యూమోనియా ఒకరిలో ఉన్న మరొకరిలో ఉండకపోవడం విశేషం. **కాంప్లికేషన్స్ :** ట్యూబర్‌కులస్ ఎఫ్యూజన్, ఎంఫైమా లంగ్ కేన్సర్ న్యూమోనియా వంటి కాంపికేషన్స్ ఏర్పడతాయం . **వ్యాధి నిర్ధారణ :** గళ్ళ పరీక్ష, న్రబ్రాంకోస్కోపీ, పెట్‌స్కాన్ ఎక్స్‌రే, సిటిస్కాన్, లంగ్ నీడిల్ బయాప్సీవంటి పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు. **చికిత్స-జాగ్రత్తలు :** తగిన విశ్రాంతి అవసరం తగిన ఆంటిబయోటిక్స్ లేదా క్షయకు చికిత్స చేయాల్సి ఉంటుంది. కొలాప్స్ థిరపీ ఇప్పించాలి. ధూమపానం, ఆల్కహాల్ వంటి దురాలపాట్లు మానివేయాలి. బ్రీతింగ్ ఎక్స్‌ర్‌సైజ్‌లు, యోగా, నడక, రన్నింగ్, లంగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయడంలో పాటు వేడి ఆవిరి పట్టడం, గోల్డ్‌మిల్క్ తీసుకోవడం చేయాల్సి ఉంటుంది. సాధారణంగా వృద్ధుల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండడం వల్ల తగిన పోషకాహారాన్ని సమపాళ్లలోన తీసుకోవాలి. డయాబెటిస్, బిపి గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల్ని కంట్రోల్‌లో ఉంచుకోవాలి. వ్యాధికి తగిన వ్యాధి నిర్ధారుణ సకాలంలో చేసినట్లయితే వ్యాధిలక్షణాల్ని, కాంప్లికేషన్స్ ఏర్పడకుండా సత్వరమే నివారణ చేసినప్పుడు నోడ్యులార్ టి.బి. రాకుండా నివారించడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనడంలో సందేహం లేదు. **హోమియో చికిత్స :** ఫాస్పరస్: వంగిపోయిన నడులతో, కృశించి పోయిన ఛాతీతో రక్తహీనత, నీళ్ల, విరేచనాలతో తరచు బాధపడే వారికిది మంచి మందు బ్రాంకైటిస్‌తో వచ్చునట్టి క్షయ వ్యాధిలో ఊపిరితిత్తివాపు ఛాతీలో నొక్కిచునర్నట్లు బాధగా ఉంటుంది. **ట్యూబర్‌క్యులినమ్ :** తరచు జలుబు, దగ్గు, పిల్లి కూతలతో బాధపడే వారిలో, వంశ చరిత్రలో కేన్సర్ టి.బి. ఉన్నప్పుడు దీన్ని ఇంటర్ కరెంట్ మెడిసిన్‌గా వాడవచ్చు. కాలీసల్ఫ్: పసుపుపచ్చని స్రావాలతో కూడిన బ్రాంకైటిస్, క్షయ వ్యాధికిది మంచి మందు. ఉబ్బసంతో శ్వాస కష్టంగా ఉండే చర్మరోగులకిది మంచి మందు. **కాలీకార్బ్:** రక్తహీనతతో, నిస్త్రాణతో అధిక చెమటలతో ఛాతీకి నీరు పట్టడం వల్ల దగ్గు విడిచి విడిచి రావడం, ఊపిరాడకపోవడం ఊపిరిని వదిలినపుడు ఛాతీలో బిగపట్టినట్లుండే నోడ్యులార్ టి.బి. ఉన్నవారికిది మంచి మందు. ఇవేగాక కాలీ అయోడ్, రోడ్‌డెంనరడాన్, అయోడియం ఇపికాక్ లైకో, లైకో, నేట్రం సల్ఫ్, నేట్రంమూర్ హోమియో మందుల్ని లక్షణానుసారం, రోగి తత్వాన్ని బటదఇవైద్య పర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది. □

# చక్కని ముఖాకృతి కోసం



సెలబ్రిటీల ముఖాలు చాలా ప్రకాశవంతంగా కనిపిస్తున్నాయి. వాళ్ల ముఖాల్లో అంత ఎలా సాధ్యమవు తోంది? అందరికి వ్యక్తిగతంగా ఏవేవో టిలు ఉపాదాల ఇటావే వాళ్లముఖాల్లో కనిపించకుండా భలే ప్రశాం తంగా నిర్మలంగా కనిపిస్తున్నాయి. అరుకు ట్యూటీ పార్లర్లు, ఫేస్ క్రీంలు అంటున్నారు నిపుణులు సినీస్టాల్లు ప్రముఖులు, వర్కౌట్లు, వ్యాక్రమాలతో పాటు ఫి యోగా కూడా చేస్తారని, వారి దైవదిన జీవితంలో భాగస్వామ్యమ వుతారు. అదే వారి అందమైన ముఖాకృతిది.

**ఎలా చేస్తారంటే..?.**

రోజుల్లో ఏస్ యోగా చాలామంది సెలబ్రిటీలకు అష్టమైన వర్కౌటీగా మారింది. ఇది ప్రకాశవంతంగా కనిపించేలా చేయడమే గాక చెక్కిన ముఖాకృతి ఉంటుంది. ముఖ్యంగా వృద్ధాప్య లక్షణాలు కనిపించనివ్వదు. అలాగే ముడతలను నివారిస్తుంది. ఈ ఫేస్ యోగా ముఖం. మొత్తం 57 కండరాలను బలోపేతం చేస్తుంది. అంతేగాదు రక్తప్రసరణ మెరుగ్గా ఉంచి చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని నిపుణులు చెబుతునా ముఖానికి మంచి మసాజ్‌లా ఉండి సెలబ్రిటీల మాదిరి ముఖాకృతిని పొందేలా చూస్తారు.

**ఎలా చేయాలంటే..** ముఖపై సున్నితంగా టర్ చేయి ముదిటి కండరాల నుండి ఒత్తిడిని విడుదల చేయడానికి రక్త ప్రసరణను నిల్పడానికి తోడ్పడుతుంది. అలాగే కోపాన్ని ఉపయోగపడు తుంది. రెండు చేతులను మొదటిపై నుంచి మెడ వరకు సుతి మెత్తగా టడ్ చేస్తూ పోవాలి. కళ్లకు సంబంధించిన వ్యాయామం. కళ్లను పెద్దవిగా చేసి అటు ఇటూ తిప్పడం. అలాగే కొద్దిసేపు గుండ్రంగా తిప్పడం చేయాలి. కళ కండరాలను బలపరుస్తుంది. కనురెప్పలు కుంగిపోకుండా చేస్తుంది. కిస్సింగ్ అండ్ స్మైలేజర్ పోస్ ముఖాన్ని ఇంటి పైడపు చూస్తున్నట్లుగా పైకెత్తాలి. ఈ భంగిమలో పైకి చూస్తూ. కాసేపు నవ్వడం, కిస్‌గా గడ్డం పైదడు వంటిదివృద్ధాప్య సమస్యలకు చక్కటి సహజసిద్ధమైన పరిష్కారం చర్మపు స్థితిస్థాపకతను పెంచుతుంది. ముడతలను తక్కువగా. ధృడమైన యవ్వన రూపాన్ని అందిస్తుంది. మఖ ఉదిక్తతను తగ్గించి, ఉబ్బదాన్ని నివారిస్తుంది. ఎముకలను చక్కటి ఆకృతిలో ఉండేలా చేస్తుంది. కను రెప్పలు వంగిపోకుండా నివారిస్తుంది. □

# సుబ్రహ్మాణ్య షష్ఠి

ఆధ్యాత్మికం

గణేశుడు గణాలన్నిటికీ రాజైతే కార్తికేయుడు సర్వసైన్యాధ్యక్షుడు. మన శరీరంలో కుడివైపున ఉండే పింగళా నాడిని ప్రభావితం చేసే శక్తికి ప్రతీకగా ఉంటాడు. ఆ శక్తి మన ప్రాణశక్తితో అనుసంధానమై ఉంటుంది. కార్తికేయుడి అనుగ్రహం పొందడం వల్ల... తేజస్సు, చక్కటి క్రియాశీలత, చెడుని అంతమొందించే అంతర్గత దైవశక్తి లభిస్తాయి. పూర్వం తారకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మ దేవుడి గురించి కఠోరమైన తపస్సు చేశాడు. బ్రహ్మదేవుడు ప్రత్యక్షం అయ్యాక తనకు మరణం లేకుండా వరం ఇవ్వాలని కోరాడు. అలాంటి వరం సాధ్యం కాదని బ్రహ్మదేవుడు చెప్పగా... తారకాసురుడు బాగా ఆలోచించి, శివుడి కుమారుడి చేతిలో మాత్రమే మరణించే వరం ఇవ్వాలని అడిగాడు. ఎందుకంటే ఆ సమయానికి శివుని భార్య సతీదేవి అగ్నిలోకి దూకి ఆత్మార్పణ చేసుకుంది. ఆ బాధతో శివుడు హిమాలయాల్లో తపస్సులో లీనమై ఉన్నాడు. శివుడు తపస్సును భగ్నం చేసే సాహసులెవరూ లేరు. ఒకవేళ శివుడు తపస్సు నుంచి బయటకు వచ్చినా... ఆయనకు భార్య లేదు కాబట్టి కుమారుడు కలిగే అవకాశం లేదని తారకాసురుడు భావించాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని అనుగ్రహించాడు. కుమారస్వామి జననం...ఆ తరువాత తనను చంపేవారెవరూ లేరనే గర్వంతో తారకాసురుడు విర్రవీగాడు. ముల్లోకాలను తన దారుణ కృత్యాలతో గడగడలాడించాడు. దేవేంద్రుణ్ణి తరిమేసి స్వర్గలోక ఆధిపత్యాన్ని తీసుకున్నాడు. అప్పుడు తమకు తరుణోపాయం సూచించాల్సిందిగా దేవతలందరూ నారదుణ్ణి వేడుకున్నారు. సతీదేవి పర్వతరాజైన హిమవంతుడి కుమార్తెగా... పార్వతి పేరుతో మళ్ళీ జన్మించిందని, ఆమె శంకరుడికి పత్ని అవుతుందని నారదుడు చెప్పాడు. ఆ తరువాత దేవతలందరూ కలిసి సప్తర్షుల సాయంతో శివ పార్వతులకు వివాహం జరిపించారు. వారి సంతానమే కుమారస్వామి లేదా కార్తికేయుడు. ఆరు ముఖాలు ఉంటాయి కాబట్టి ఆయనకు షడాననుడు, షణ్ముఖుడు అని, నెమలి ఆయన వాహనం కాబట్టి వాహనుడు అని, ఋషి పత్నులైన కృత్తికల దగ్గర పెరగడం వల్ల కృత్తికాసూనుడు, కార్తికేయుడు అనే నామాలు ఏర్పడ్డాయి. ఆయనను సుబ్రహ్మణ్యస్వామి, మురుగన్, వేలాయుధన్, దండపాణి.. ఇలా అనేక పేర్లతో పిలుస్తారు. □

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- ★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- ★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ★ ముగ్గులు క్లియర్‌గా, రంగులతో కనిపించాలి.
- ★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
Gmail: cheli@vaartha.com

పుష్ప ది రైజ్, యానిమల్ బ్లాక్ బస్టర్ హిట్లతో రష్మిక మందన్న

# డిసెంబరు నా లక్కీ మంత్


రష్మిక మందన్న

నేషనల్ స్టార్‌గా మారింది. సామీ అంటూ అందర్నీ కట్టిపడేసిన శ్రీవల్లి`పుష్ప ది రూల్‌లో ఎలా ఉంటుందా? అనే ఆసక్తి ఆమె అభిమా నుల్లో నెలకొంది. **డిసెంబరు..నా లక్కీమంత్** పుష్ప ది రైజ్, యానిమల్ బ్లాక్‌బస్టర్ హిట్లతో రష్మిక మందన్న నేషనల్ స్టార్‌గా మారింది. సామీ అంటూ అందర్నీ కట్టిపడేసిన శ్రీవల్లి పుష్ప ది రూల్‌లో ఎలా ఉంటుందా? అనే ఆసక్తి ఆమె అభిమానుల్లో నెలకొంది. దక్షిణాది, ఉత్తరాది చిత్రాల్లో తీరిక లేనంతగా బిజీగా ఉన్న ఈ పాన్ ఇండియా స్టార్ ఇటీవల పంచుకున్న కబుర్లివి..

**పుష్ప తొలిరోజు..**పుష్ప సెట్‌లో అడుగుపెట్టిన మొదటిరోజు.. బన్నీని కలుద్దామని ఆయన కోసం వెతికాను కానీ ఎక్కడా కనిపించలేదు. కట్ చేస్తే.. ఆయన ఎదురుగానే నిల్చొని ఉన్నారు. మేకప్, హెయిర్‌స్టైల్ వల్ల పుష్పరాజ్ గెటప్‌లో ఆయన్ని అస్సలు గుర్తుపట్టలేకపోయా. అచ్చంగా శ్రీవల్లి గెటప్‌లో, మేకప్ లేకుండా ఉన్న నన్ను కూడా ఎవరూ గుర్తుపట్టలేకపోయేవారు. కొంతమంది అయితే నేరుగా నా దగ్గరకే వచ్చి రష్మిక ఎక్కడ అని అడిగేవారు. ఇలాంటి అనుభవం అదే తొలిసారి. **ఎంత బిజీగా ఉన్నా..** ఎంత బిజీ షెడ్యూల్స్ ఉన్నా వర్కవుట్స్ అస్సలు మిస్సవ్వను. మొదట్లో వర్కవుట్స్, ఆహార నియంత్రణ ఎవరికైనా చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఒక్కసారి అలవాటు చేసుకుంటే అద్భుతాలు గమనించొచ్చు. సహజంగానే ప్రయాణాలంటే నాకు చాలా ఇష్టం. కాస్త విరామం దొరికితే విదేశాల్లో వాలిపోతా. **మితిమీరితే ఊరుకోను** యానిమల్ విడుదలయ్యాక నా గురించి చాలా రకాలుగా ట్రోల్ చేశారు. ఒక డైలాగ్ దగ్గర నా ఎక్స్‌ప్రెషన్ బాగాలేదని సోషల్ మీడియాలో విమర్శించారు. నటిగా అరంగేట్రం చేసినప్పటి నుంచి నాపై ఈ విమర్శల దాడి జరుగుతూనే ఉంది. మొదట్లో ఇలాంటివి చూసి బాధపడేదాన్ని. దేనికైనా ఒక పరిమితి ఉంటుంది. అది మితిమీరితే మాత్రం నా స్టైల్‌లో ఘాటుగా స్పందిస్తా. నా జీవితం పూలపాన్పేమీ కాదు. చిన్నతనంలో దుర్భరమైన పేదరికం అనుభవించా. నాన్న చేసిన వ్యాపారాలు ఒక్కసారిగా నష్టాల్లో కూరుకుపోవడంతో కొన్నేళ్ల పాటు తీవ్ర ఇబ్బందులు పడ్డాం. ఆ సమయంలో ఇంటిని నడిపించేందుకు నాన్న చాలా కష్టపడ్డారు. ఇంటి అద్దె కూడా చెల్లించలేని స్థితికి వచ్చేశాం. దాంతో ఇల్లు ఖాళీ చేయమని యజమాని ఒత్తిడి పెట్టేవారు. అలా అద్దె కట్టలేక ప్రతీ రెండు నెలలకొకసారి ఇల్లు మారుతూనే ఉండేవాళ్లం. **కన్నీళ్లు ఆగలేదు** యానిమల్‌లో రణ్‌బీర్‌ను కొట్టే సన్నివేశం నటిగా నాకొక సవాల్ అనిపించింది. ఆ సన్నివేశంలో భావోద్వేగాలు బలంగా పండాలని, చాలా సహజంగా సీన్ రావాలని దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా చెప్పారు. కేవలం ఆ ఒక్క మాటే నేను గుర్తుపెట్టుకున్నా. `యాక్షన్ అనగానే రణ్‌బీర్ మీద కేకలు వేస్తూ, కోపంతో అతడి చెంపపై కొట్టా. షాట్ ఒకే అని దర్శకుడు చెప్పినానాకన్నీళ్లు మాత్రం ఆగలేదు. బాగా ఏడ్చేశా. దాదాపు ఎనిమిది నిమిషాల నిడివి గల ఆ సన్నివేశాన్ని కేవలం సింగిల్ టేక్‌లో పూర్తి చేశా.

# 'జాట్' టీజర్ విడుదల

బాలీవుడ్ సూపర్ స్టార్ సన్నీ డియోల్ యాక్షన్‌ప్యాక్డ్ మూవీ జాట్ కోసం మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో ఫస్ట్ టైం కొలాబరేట్ అయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ సినిమాపై ఎక్స్‌యిట్మెంట్ మరింతగా పెంచింది. టీజర్ రెండు పాత్రల మధ్య సాగే డైలాగ్ తో ప్రారంభమవుతుంది, వారిలో ఒకరు పోలీసు ఆఫీసర్. డైలాగ్ హీరో నటోరియస్ నేచర్, శత్రువులను భయపెట్టే విధ్వంస మార్గాన్ని తెలియజేస్తోంది. విలన్స్ చేతులు, కాళ్లను గొలుసులతో కట్టి ఉంచిన సన్నీ డియోల్ క్యారెక్టర్ ఇంటెన్స్ ఇంట్రడక్షన్ ని ప్రజెంట్ చేస్తోంది. టీజర్‌లోని చాలా మూమెంట్స్ సన్నీ డియోల్ ఫిజిక్ ప్రజెన్స్, ఇంటెన్స్ క్యారెక్టర్ గురించి తెలియజేస్తున్నాయి. మ్యాసీవ్ ఫ్యాన్‌ని ఉపయోగించి ఫైట్ సీక్వెన్స్ అదిరిపోయింది. రణదీప్ హుడాను మెయిన్ విలన్‌గా పరిచయం చేయడంతో టీజర్ థ్రిల్లింగ్ నోట్‌తో ముగిసింది. రాపిడ్‌ఫైర్ యాక్షన్, స్టన్నింగ్ విజువల్స్‌తో టీజర్ రోలర్‌కోస్టర్ రైడ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. ప్రతి సన్నివేశంతో ఆడియన్స్‌ని సీట్ ఎడ్జ్‌న ఉంచుతుంది. గ్లింప్స్ సూచించినట్లుగా, సన్నీ డియోల్, రణదీప్ హుడా మధ్య ఇంటెన్స్ పేస్ ఆఫ్ మెయిన్ హైలైట్‌లలో ఒకటి. దర్శకుడు గోపీచంద్ మలినేని మాస్‌అప్పీలింగ్ యాక్షన్‌ని తీయడంలో తన స్కిల్ అద్భుతంగా చూపించారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లపై నిర్మించిన ఈ సినిమా నిర్మాణ విలువలు అత్యద్భుతంగా వుంటాయి. థమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ యాక్షన్‌ని ఎలివేట్ చేసింది. రిషి పంజాబీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని బ్రెత్ టేకింగ్ విజువల్ గా నిలిపింది. హార్డ్ హిట్టింగ్ డైలాగ్స్, ఎక్స్ ప్లోజివ్ యాక్షన్, పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో టీజర్ మాస్ ఫీస్ట్‌ను అందిస్తుంది. ఈ చిత్రంలో వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్‌ను పర్యవేక్షించగా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. పీటర్ హెయిన్, అన్ల్ అరసు, రామ్ లక్ష్మణ్, వెంకట్ యాక్షన్ కొరియోగ్రాఫర్లు వర్క్ చేస్తున్నారు. ఏప్రిల్ 2025 వేసవిలో ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. తారాగణం: సన్నీ డియోల్, రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: గోపీచంద్ మలినేని, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, టిజి విశ్వ ప్రసాద్, బ్యానర్లు: మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంగీతం: థమన్ ఎస్, డీవోపీ: రిషి పంజాబీ ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: బాబా సాయి కుమార్ మామిడిపల్లి, జయ ప్రకాష్ రావు (జేపీ), యాక్షన్ కొరియోగ్రాఫర్: పీటర్ హెయిన్, అన్ల్ అరసు, రామ్ లక్ష్మణ్, వెంకట్, డైలాగ్స్: సౌరభ్ గుప్తా, సాయి మాధవ్ బుర్రా, రైటింగ్ టీం: ఎం వివేక్ ఆనంద్, నిమ్మగడ్డ శ్రీకాంత్, శ్రీనివాస్ గవిరెడ్డి, మయూఖ్ ఆదిత్య కృష్ణ కాస్ట్యూమ్ డిజైనర్లు: భాస్కీ (హీరో), రాజేష్ కమర్సు, పబ్లిసిటీ డిజైనర్: గోపి ప్రసన్న పీఆర్వో: వంశీశేఖర్ మార్కెటింగ్: ఫస్ట్ షో.




# 'మన దేశం'కు 75 యేళ్లు

**నటరత్న పద్మశ్రీ డా. యన్.టి. రామారావు** నటించిన ప్రప్రథమ చిత్రం మన దేశం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా డిసెంబర్ 14వ తేదీన విజయవాడలో ఒక వేడుకను చేయుటకు నిర్ణయించడమైనది. ఆ వేడుక ఏర్పాట్లను గురించి చర్చించుటకు తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి హైదరాబాద్ కార్యాలయంలో 04.12.2024వ తేదీన సాయంత్రం 4 గంటలకు తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణా స్టేట్ చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్, తెలుగు సినీ దర్శకుల సంఘం ప్రతినిధి అందరూ కలిసి పై వేడుకను గురించి వివరముగా చర్చించడం జరిగినది. ఈ వేడుకకు సినీ ప్రదర్శకులు, సినీ పంపిణీ దారులు, సినీ నిర్మాతలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనుటకు నిర్ణయించడమైనది.




# చీరకట్టులో ఒదిగిపోయిన మీనాక్షి చౌదరి..

**మీనాక్షిచౌదరి..** ఇటీవల కాలంలో ఇండస్ట్రీలో బాగా వైరల్ అవుతున్న హీరోయిన్. అమ్మడు సోషల్ మీడియాలో కూడా తన గ్లామర్‌తో సరికొత్త స్టిల్స్‌తో ఎంతగానో ఎట్రాక్ట్ చేస్తోంది. ఇక తన తాజా గ్లామర్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాలో సంచలనం సృష్టించారు. ఎర్రటి చీరలో తన అందాల ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్న ఆమె, టాలీవుడ్‌లో నటిగా మాత్రమే కాదు, ఒక ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా ఎదిగారు. నాజూకైన చిరునవ్వు, చీరకట్టులో ఒదిగిపోయిన ఆమె నడుము అందంతో ఫాలోవర్స్ మనసులను దోచేస్తోంది. ఈ ఫోటోలు నెటిజన్లను తెగ ఆకర్షిస్తున్నాయి. హర్యానాలో జన్మించిన మీనాక్షి చౌదరి తన కెరీర్‌ను వెబ్ సిరీస్ అవుట్ ఆఫ్ లవ్‌తో ప్రారంభించారు. బాలీవుడ్‌లో అప్‌స్టార్ట్స్‌తో అరంగేట్రం చేసిన ఆమె, తరువాత తెలుగు సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు. తన తొలి చిత్రం`ఇచ్చట వాహనములు నిలుపరాదులో నటనకు మంచి గుర్తింపు తెచ్చు కున్న ఆమె, తరువాత రవితేజ సరసన లాడీలో తన నటనతో ప్రేక్షకుల మనసును గెలుచుకున్నారు. ఆ తర్వాత అడివి శేష్‌తో చేసిన హిట్ 2 సినిమాతో మీనాక్షి తొలి సక్సెస్ అందుకున్నారు. ఈ చిత్రం ఆమెకు టాలీవుడ్‌లో ఒక మంచి గుర్తింపును తీసుకొచ్చింది. గుంటూరు కారం చిత్రంలో మహేశ్ బాబుతో కలిసి నటించి, ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సినిమా పెద్దగా హిట్ కాకపోయినా, మీనాక్షి గ్లామర్ పరంగా ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం మీనాక్షి చేతిలో అనేక ప్రాజెక్టులు ఉన్నాయి. ఇటీవల విడుదలైన లక్కీ భాస్కర్‌లో దుల్కర్ సల్మాన్ సరసన నటించి ప్రేక్షకుల మనసును దోచుకున్నారు.సినిమా విడుదలైనప్పటి నుంచి మీనాక్షి పేరు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మీనాక్షి మరోసారి తన నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. నెక్స్ వెంకటేష్‌తో కలిసి నటించిన సంక్రాంతి వస్తున్నాం సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇక పాన్ ఇండియా మూవీ మట్కాలో వరుణ్ తేజ్ సరసన కనిపించిన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమా అంతగా క్లిక్ కాలేదు. ఇక లేటెస్ట్‌గా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలను చూస్తే ఆమె ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌పై ఎంత దృష్టి పెట్టిందో అర్థమవుతుంది.



# నల్ల చీరలో మెరిపించే అందం

**సంయుక్త మీనన్** ఇటీవలి ఫోటోషూట్‌లతో మరింత అందంగా కనిపిస్తోంది. ఎప్పటికప్పుడు ఫ్యాషన్ ట్రెండ్‌కు తగ్గట్లే అమ్మడు ఫాలోవర్స్‌ను ఎట్రాక్ట్ చేస్తోంది. ఇక లేటెస్ట్‌గా బ్లాక్ శారీలో ఆమె అందం మరింత మెరిసిపోయింది. నాజూకైన డిజైన్ ఉన్న శారీ, సింప్లిసిటీతో కూడిన మేకప్ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేసింది. ఈ ఫోటోల్లో ఆమె చూపించిన భావాలు, చిరునవ్వు నెటిజన్లను విశేషంగా ఆకర్షించాయి. స్టైలిష్ జువెలరీతో ఆమె మరింత గ్రేస్ చూపించింది. సంయుక్త మలయాళ చిత్రరంగంతో తన కెరీర్ ప్రారంభించింది. మొదట చిన్న సినిమాల ద్వారా క్రేజ్ అందుకుంది. ఇక టాలీవుడ్‌లో భీమ్లా నాయక్‌తో టాలీవుడ్‌లో అడుగుపెట్టింది. ఆ చిత్రంలో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. విరూపాక్ష, బింబిసార చిత్రాలు ఆమెకెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్‌గా నిలిచాయి. ఈసినిమాల్లో ఆమె టాలెంట్ ప్రేక్షకులను విశేషంగాఆకట్టుకుంది. సోషల్‌మీడియాలో సంయుక్త చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో తనఫోటోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్‌ను ఎంటర్టైన్ చేస్తుంది. సాధారణ అవుట్ ఫిట్స్‌లోనూ ఆమె నాజూకైన అందం స్పష్టంగా హైలెట్ అవుతోంది. ప్రతి ఫోటోలో ఆమె చూపించే స్టైల్, నడవడికకు నెటిజన్లు ఫిదా అవుతారు. సాంప్రదాయమైన దుస్తుల్లో కూడా ఆమె స్టైలిష్‌గా కనిపించడం విశేషం. ఇక అమ్మడి చేతిలో ప్రస్తుతం మంచి కంటెంట్ ఉన్న సినిమాలే ఉన్నాయి. ప్రస్తుతం నిఖిల్ హీరోగా రూపొందుతున్న స్వయంభు, శర్వానంద్‌తో లవ్ స్టోరీలో నటిస్తోంది. పవర్‌ఫుల్ లైనప్‌తో ముందుకువెళ్తూ బాలీవుడ్, మలయాళ చిత్రాల లోనూ అవకాశాలను అందుకుంటోంది. టాలీవుడ్‌లో ఆమెకు మంచి బ్రేక్ రావాలని అభిమానులు ఆశిస్తున్నారు. సంయుక్త తన టాలెంట్‌తో మరిన్ని విజయాలను సాధించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.



# సాగర్ పాత్రలో హీరో క్యారెక్టర్ లుక్ అదుర్స్

**ఉస్తాద్ రామ్ పోతినేని** వెర్సటైల్ యాక్టర్. క్యారెక్టర్లు, లుక్స్ పరంగా ఎప్పటికప్పుడు డిఫరెన్స్ చూపించే హీరో. ఇప్పుడు మరో కొత్త లుక్, క్యారెక్టర్‌తో హీరోగా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆయన కథానాయకుడిగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో యువ దర్శకుడు మహేష్ బాబు పి తెరకెక్కిస్తున్న సినిమా హీరో క్యారెక్టర్ లుక్ విడుదల చేశారు. మహేష్ బాబు పి దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి నిర్మిస్తున్న సినిమా హీరోగా రామ్ 22వది. ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు. ఈ సినిమాలో సాగర్ పాత్రలో రామ్ నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్ లుక్ విడుదల చేశారు. మీకు సుపరిచితుడు.. మీలో ఒకడు.. మీ సాగర్ అంటూ రామ్ పాత్రను పరిచయం చేశారు దర్శకుడు మహేష్ బాబు. రామ్ క్యారెక్టర్ లుక్ చూస్తే.. వింటేజ్ ఫీలింగ్ కలుగుతుంది. పాత రోజుల్లో ఉపయోగించే సైకిల్, రామ్ లాంగ్ హెయిర్ అండ్ క్లీన్ షేవ్, అన్నిటికి మించి రామ్ ముఖంలో నవ్వు..ఫస్ట్‌లుక్ చూడగానే ఒక ఆహ్లాదకరమైన ఫీలింగ్ కలుగుతోంది. ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో పాటు రెగ్యులర్ షూటింగ్ మొదలైందని దర్శక నిర్మాతలు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో షూటింగ్ జరుగుతోంది. రామ్ జంటగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: మధు నీలకందన్, మ్యూజిక్: వివేక్ మెర్విన్, సీఈవో: చెర్రీ, ప్రొడక్షన్ హౌస్: మైత్రి మూవీ మేకర్స్, ప్రొడ్యూసర్స్: నవీన్‌ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, కథకథనం, దర్శకత్వం: మహేష్ బాబు పి.






# బాలీవుడ్‌లోకి పుష్ప విలన్

**పుష్ప చిత్రాలతో** ప్రతినాయకుడిగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మలయాళ కథానాయకుడు ఫహద్ ఫాజిల్.. ఇప్పుడు హిందీ చిత్రపరిశ్రమలో తొలి అడుగు వేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఆయన ప్రధాన పాత్రలో దర్శకుడు ఇంతియాజ్ అలీ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దక్షిణాదిలో తనేంటో నిరూపించుకున్న ఫహద్.. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టాలని కొన్ని నెలలుగా ఇంతియాజ్‌తో చర్చలు చేస్తున్నారు. చివరకు దర్శకుడు చెప్పిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారాయన. ఈ ప్రాజెక్టులో ఫహద్ సరసన త్రిప్తి డిమ్రీ నటించనుంది. వచ్చే ఏడాదిలో చిత్రీకరణ ప్రారంభించనున్నారని ఫహద్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.


ఫహద్ ఫాజిల్

# మిస్సెస్ క్వీన్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ రిలీజ్

మిస్సెస్ క్వీన్ ఆఫ్ తెలంగాణ పోస్టర్‌ను సంయుక్తంగా విడుదల చేసిన హీరోయిన్స్ ఇంద్రజ, రాశి.. బి మీడియా ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో మిసెస్ క్వీన్ ఆఫ్ తెలంగాణ అందాల పోటీ డిసెంబర్ 28న నిర్వహించబడుతోంది. దీనికి సంబంధించిన పోస్టర్ లాంచ్ ఈవెంట్ ఫిల్మ్ ఛాంబర్ లోవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ తారలు రాశి, ఇంద్రజ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు వారిద్దరి చేతుల మీదుగా పోస్టర్ లాంచ్ జరిగింది. అలాగే ఈ ఈవెంట్‌లో మాజీ మిసెస్ ఇండియా ఫైనలిస్ట్ ప్రియ కసబా, నటి సోని చరిష్ట, సీరియల్ ఆర్టిస్ట్ మహతి, యాంకర్ హాసిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈవో కిరణ్ మాట్లాడుతూ ఈ ఈవెంట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం స్త్రీ సాధికారత. మహిళలు కేవలం ఒంటింటి కె పరిమితం అవ్వకుండా ఇలాంటి కార్యక్రమాల్లో పార్టిసిపేట్ చేసి తమ టాలెంట్ ప్రూవ్ చేసుకునే అవకాశం కలిపిస్తోంది. ఈవెంట్ ఆడిషన్స్ ఈనెల 14 నుంచి 21 వరకు జరుగుతాయి. అలాగే గ్రాండ్ ఫైనల్ ఈవెంట్ డిసెంబర్ 28న వైభవంగా జరగనుంది అని బి మీడియా కిరణ్ తెలిపారు.



# ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం ఎంతో అవసరం

## సంస్కరణలకు సహకరించండి: ఇఓ బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ పరిసరాల్లో అక్రమ ఆక్రమణలతో ఆధ్యాత్మిక చింతన వాతావరణం కొరవడిందని ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఆలయానికి పడమరగా సన్నిధివీధిలో ఆక్రమణల కట్టడికి కఠినంగా వ్యవహరిస్తున్నట్లు వివరించారు.సన్నిధివీధిలో రోడ్డు మీదకు విస్తరించిన దుకాణాలను మొదటి దశలో తొలగించి చెక్ పెట్టామన్నారు. శుక్రవారం తమకు కావాల్సిన 40అడుగుల రోడ్డు నిర్మాణానికి సంబంధించి హద్దులను ఏర్పాటుకు ఇంజనీరింగ్ శాఖ చొరవ చూపిందన్నారు.గతంలో ఆలయ పరిసరాల్లో మాస్టర్‌ప్లాన్ అమలుకు దేవస్థానం చర్యలు తీసుకకుందని అయితే ఇద్దరు మాత్రం న వ శీ క రిం చ లే ద న్నా రు. వారితో చర్చించామన్నారు.త్వరలోనే వారికి నష్టపరిహారం చెల్లించి మాస్టర్‌ప్లాన్ అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు.నేడు భక్తులు భక్తి భావంతో ఆలయానికి వస్తుంటే సన్నిధివీధిలో దళారులు పార్కింగ్ వద్దనే వ్యాపారం చేస్తున్నారన్నారు. అలాగే ఇటు దుకాణాలు రోడ్డుమీదకు విస్తరించి రాకపోకలకు అంతరాయం కల్గుతుందని గుర్తించి చర్యలు తీసుకున్నామన్నారు. మొదట తమ దుకాణాలను తొలగిస్తున్నట్లు వివరించారు. జలవినాయక ఆలయం నుంచి టూరిస్టు బస్టాండు వరకు ఉన్న రోడ్డును 40అడుగులుగా సిమెంటు రోడ్డు నిర్మించి మధ్యలో డివైడర్లు ఏర్పాటుకు అంచనాలను ఇంజనీరింగ్ విభాగం తయారుచేస్తుందన్నారు. రాబోవు రెండు మూడేళ్ళలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు తిరుమల అనుభూతి కల్గేటట్లు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.

సంస్కరణలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెడితేనే తల్లి జ్ఞాన ప్రసూనాంబ దేవి, ముల్లోకాల్ని పాలించే భోళాశంకరుని ధ్యాసే ఉండేటట్లు సంస్కరణలు చేపడుతున్నామని ఇఓ బాపిరెడ్డి వివరించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నాటికి 'మారిన శ్రీకాళహస్తీశ్వ రాలయం వాతావరణం కల్పిస్తున్నట్లు' తెలిపారు.జలవినాయక ఆలయం నుంచి టూరిస్టుబస్టాడు వరకు రోడ్డు, సేవా టిక్కెట్లు విక్రయ కౌంటర్లు బయటకు తరలిస్తున్నట్లు వివరించారతు. ఏ గోపురం నుంచి ప్రవేశిస్తారో అ గోపురం వద్ద కౌంటర్ టిక్కెట్లును ఏర్పాటు చేస్తున్నామన్నారు. చక్కటి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు ఇఓ బాపిరెడ్డి వివరించారు.తొలగించిన ఆక్రమణల దారులు మళ్ళీ పలుకుబడితో ముందుకు రాకుండా ఇనుప స్థంభాలను హద్దులుగా నాటుతున్నట్లు వివరించారు.దేవాదాయశాఖ చట్టపరిధిలో అన్ని టెండర్లనునిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగంగమ్మల జాతరను నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ బాపిరెడ్డి వివరించారు. దేవస్థానం నుంచి ప్రత్యేంగా సారె అందిస్తున్నట్లు వివరించారు. స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో పలు సంస్కరణలు చేపట్టామన్నారు.



# కృష్ణా జిల్లా మచిలీపట్నంలో అక్రమ కట్టడాల కూల్చివేత

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో అక్రమ కట్టడాలపై మున్సిపాలిటీ అధికారులు గురిపెట్టారు.తగిన నిర్మాణాధారాలు లేని భవనాలను కూల్చివేస్తున్నారు. స్దానిక జిల్లా పరిషత్ సెంటర్ లో ఆక్రమణలు తొలగించారు. చెరువుకు ఆనుకుని గత కొన్నేళ్లుగా ఉన్న ఆక్రమణలను అధికారులు తొలగిస్తున్నారు. ఆక్రమణలు తొలగించే ప్రాంతానికి వైఎస్సార్సీపీ నేత పేర్ని కిట్టు వచ్చారు. వాటిని తొలగించడంపై వైఎస్సార్సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఉద్రిక్తత నెలకొంది. అధికారులు ఎన్నిసార్లు చెప్పినా, ఆక్రమణ స్థలాలు ఖాళీ చేయకపోవడంతో తొలగింపు చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వంలో చెరువులు, కుంటల్లోని అక్రమ నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఈ క్రమంలోనే కొద్ది నెలలుగా కృష్ణా జిల్లా మచిలీపట్నంలో అక్రమ నిర్మాణాలను బుల్డోజర్లులో కూల్చివేస్తున్నారు. కొద్ది నెలల క్రితం మూడు స్థంభాల సెంటర్ సమీపంలో జాతీయ రహదారి వెంట మడుగు పోరంబోకు భూమిలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను నగరపాలక సంస్థ అధికారులు కూల్చివేశారు. అనుమతిలేకుండా 180 ఇళ్లను పోరంబోకు భూమిలో నిర్మించారు.

దీంతో వారికి నోటీసులు ఇచ్చి, అనంతరం విద్యుత్ కనెక్షన్లను తొలగించి కూల్చివేశారు. మడుగు పోరంబోకు భూమిలో ఎటువంటి నిర్మాణాలను చేపట్టకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నా కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. తాజాగా మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సెంటర్ లో ఆక్రమణలు అధికారులు తొలగించారు.

# ఇంజనీరింగ్ విద్యతో మంచి భవిష్యత్తు

## తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి



మాట్లాడుతున్న తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి

**శంషాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత దేశంలో ఇంజనీరింగ్ విద్య చదువుతున్న యువతకు మంచి భవిష్యత్తు ఉందని తెలంగాణ ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి సూచించారు. మన దేశంలో ఉన్న యువత మరే దేశంలో లేదని, అందువల్ల ప్రపంచ దేశాలన్నీ భారతదేశంపై ఆధారపడక తప్పని పరిస్థితి నెలకొందని ఆయన స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన ఐసిపిఐ టిపిఆర్ 2024 ఇంటర్నేషనల్ సెమినార్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి జ్యోతి ప్రజ్వల గావించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవపోసణ చేసుకోవడం ద్వారా యువత తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు.

మూడు రోజులపాటు జరగనున్న అంతర్జాతీయ సెమినార్‌కు ప్రపంచ దేశాల నుండి నిపుణులు హాజరవుతారని ఆయన వివరించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుం టున్నా యని అన్నారు. ఈ నేప థ్యంలో యువత తమ లక్ష్యాలను సాధించు కోవడంపై ఏకా గ్రత సారించాలన్నారు.

మరోవైపు దేశంలో ఉన్నత విద్యను చదువుతున్న యువత మంచి భవిష్యత్తు ఉందని జేఎన్టీయూ ప్రొఫెసర్ కామాక్షి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు స్కిల్ పై దృష్టి సారించాలని ఆయన సూచించారు. మూడు రోజుల పాటు తలపెట్టిన అంతర్జాతీయ సెమినార్‌కు తమ కళాశాల వేదిక కావడం పట్ల వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్‌కు విజయేందర్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధమాన్ ఇంజనీరింగ్ కళా శాల ప్రిన్సిపాల్ జె.వి.ఆర్ రవీంద్ర, హైదరాబాద్ ట్రిబుల్ ఈ చైర్మన్ విజయలత, వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, వినయ్ రెడ్డి తదితరులతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి మృతి

**ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** అతివేగం వల్ల ఓ నిండు ప్రాణం గాల్లో కలసిపోయింది. నవమాసాలు మోసి 22 సంవత్సరాల పాటు అల్లారు ముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిలింది. శ్రీ సత్యసాయి జిల్లా ఓబుళదేవరచెరువు మండలం బోయపల్లి గ్రామం వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి తరుణ్ సాయి(22) మృతి చెందాడు. ఇందుకు సంబంధించి ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపిన వివరాల మేరకు... తరుణ్‌సాయి తల్లిదండ్రులు కదిరి టౌన్ నిజాం వలి కాలనీలో నివాసం ఉంటున్నారు. తరుణ్ బెంగళూరులో బికెట్ చదువుతూ రెండు రోజుల క్రితం కదిరికి వచ్చాడన్నారు. స్నేహితున్ని కలుద్దామని గోరంట్లకు చెందిన ఉమేష్ కదిరికి వచ్చాడన్నారు. ఉమేష్‌ను గోరంట్లలో వదిలేందుకు ఇద్దరూ కదిరి నుండి బైక్‌లో గోరంట్లకు బయలుదేరి క్షేమంగా వెళ్లారన్నారు. కాగా తిరుగు ప్రయాణంలో తరుణ్ సాయి అత్యంత వేగంతో ద్విచక్రవాహనాన్ని నడుపూ ఓడిసి మండలం బోయపల్లి మలుపు వద్ద ద్విచక్ర వాహనాన్ని నియంత్రించలేక అదుపు తప్పి కిందపడడంతో తలకు బలమైన గాయం అయిందన్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగ్రాతున్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచగా పరిస్థితి చాలా విషమంగా ఉందని సూచించడంతో అనంతపురం కిమ్స్ సవేరా అసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేయిస్తుండగా తరుణ్ మృతి చెందాడన్నారు. తల్లి అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జునరెడ్డి వెల్లడించారు.



# దేవుని అనుగ్రహంతోనే జలాశయాలకు నీరు

## - గోగర్బమ్‌డ్యామ్‌లో జలహారతిలో చైర్మన్ నాయుడు

**తిరుమల,డిసెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతోనే ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు తిరుమలలోని జలాశయాలకు పుష్కలంగా నీరుచేరిందని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు విశ్వాసం వెలిబుచ్చారు. ఫెంగల్ తుఫాన్‌ప్రభావంతో భారీగా కురిసిన వానలకు నిండుకున్న తిరుమలలోని జలాశయాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి చైర్మన్ నాయుడు పరిశీలించి ,గోగర్బమ్‌డ్యామ్ వద్ద జలాశయానికి జలహారతి ఇచ్చారు. తిరుమలలోని ఐదు ప్రధానజలాశయాలు పాపవినాశనం, గోగర్బమ్, ఆకాశగంగ, కుమారధార. పసుపుధార తీర్థాలు వరదనీటితో పూర్తిగా నిండిపోయాయి. జలాశయాలన్నీ వరదనీటితో నిండుకోవడంతో ఆనందంగా ఉందని అన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

### నివాళులు అర్పించిన పలువురు ప్రముఖులు

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ట్యాంక్ బండ్ వద్దగల ఆయన విగ్రహం ఎదుట ఘనంగా జరిగింది. లోక్‌సభ సభ్యుడు ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు జి.వివేక్‌వెంకటస్వామి, ఎ.లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎం.ఎన్.శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, అఖిల భారత షెడ్యూల్డ్ కులాల హక్కుల సమితి జాతీయ అధ్యక్షుడు రాజుఉస్తాద్ తదితరులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలోని ప్రజలందరిని దృష్టిలో ఉంచుకుని గొప్ప రాజ్యాంగాన్ని అందించారని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

# పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలే లక్ష్యం

## కేంద్రమంత్రి జితేంద్రసింగ్

### గ్రీన్‌వర్క్స్‌బయో ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పాలిమర్స్ ఆవిష్కరణ

### హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 6, ప్రభాతవార్త:** పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలే లక్ష్యంగాగా ముందుకు సాగుతున్నట్లు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. గ్రీన్ వర్క్స్ బయో, సీఎస్ఐఆర్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సహకా రంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నా యంగా రూపొందించిన ఉత్పత్తులను శుక్రవారం హైద రాబాద్‌లోని తార్నాకలో గల ఐఐసిటి ప్రాంగణంలోని స్వామి వివేకానంద ఆడిటోరి యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమస్యలను ఎదుర్కొనడంలో విజ్ఞాన ఆధారిత పరిష్కారాలకు ఎంతో ప్రాముఖ్యత కలదన్నారు. సీఎస్ఐఆర్ ఐఐసీటీతో గ్రీన్‌వర్క్స్ బయో సహకారం సాంకేతికత ద్వారా స్థిరమైన అభివృద్ధిని ఎలా నడిపించగలదో చూపిస్తుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిర్మూలించే మా ప్రయత్నాలలో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచి స్తుందని తెలిపారు. ప్రపం చంలోని పర్యావరణ సవా ళ్లను పరిష్కరిం చడానికి సైన్స్, టెక్నాలజీ సామ ర్థ్యం ఎనలేని దన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పచ్చదనం వైపుగా సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యం అన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహదపడే కార్యక్రమాలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. గ్రీన్‌వర్క్స్ బయో ఉత్పత్తులు ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా మన సామూహిక పోరాటంలో ముందడుగు అన్నారు. ఈ సందర్భంగా గ్రీన్‌వర్క్స్ బయో డైరెక్టర్ రిషికా రెడ్డి మాట్లాడుతూ ఈఉత్పత్తులు ప్రపంచ ప్లాస్టిక్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో ఒక ముందడుగు అన్నారు. ఈ ఆవిష్కరణ ఒక గ్రీన్ వరల్డ్ సృష్టించడంలో మా నిబద్ధతకు నిదర్శనమన్నారు.

# కేంద్రం బిసిల హక్కులను కాలరాస్తే సహించం

## డిమాండ్లపై పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చను చేపట్టాలి

### ఒబిసి జాతీయ సెమినార్‌లో నేతల డిమాండ్



సెమినార్‌లో అభివాదం చేస్తున్న శంకర్‌రావు, ఆనందభాస్కర్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, మల్లు రవి, తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త:** దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న ఓబీసీల డిమాండ్లపై ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చను చేపట్టాలని, ఇకనైనా కేంద్ర ప్రభుత్వం బీసీల ఆకాంక్షలను గౌరవిం చాలని, కేంద్రం కనుక బీసీల హక్కులను కాల రాస్తే బీసీ ఐక్యమై కేంద్ర ప్రభుత్వంపై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్రంపై ఫైర్ అయ్యారు. ఈమేరకు శుక్రవారం న్యూఢిల్లీలోని ఏపీ భవన్లో గురజాడ కాన్ఫరెన్స్ హాల్లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఓబిసి జాతీయ సెమినార్ జరిగింది. జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమినార్ కు కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, మాజీ పార్లమెంట్ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్రావు, గోవా అధ్యక్షులు మధు నాయక్, ఢిల్లీ అధ్యక్షులు ఆన్సర్ రాజ్, లు పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రతిరోజు అఖండ భారత్, స్వర్ణ భారత్ అంటూన్నారే తప్ప 60 శాతం ప్రజల ఆకాంక్షలను గుర్తించడం లేదన్నారు. బీసీల అభివృద్దే దేశ అభివృద్ధిగా ప్రధాని భావించినప్పుడే దేశం అఖండ భారతిగా మారుతుందనిఆయన అన్నారు. బీసీ డిమాండ్లపై పార్లమెంట్లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి రెండు రోజులపాటు బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట, జాతి జనగణలో బీసీ గణన, జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ల పెంపు, తదితర డిమాండ్లపై పార్లమెంట్లో చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. మల్లురవి మాట్లా డుతూ తెలంగాణ మోడల్ గా దేశంలో కుడా కులగనను నిర్వహించాలి. ఎస్సీ, ఎస్టీ అలాగే అగ్ర వర్ణాలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పిస్తూ, బీసీలను మాత్రం పూర్తిగా విస్మరించడం కేంద్రానికి తగదన్నారు బీసీల విషయంలో ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జాతి జనగణలో బీసీ గణన చేపట్టాలని భారత జోడయాత్ర సందర్భంగా దేశమంత పర్యటించి బిసి నినాదాన్ని ముందుకు తీసుకుపోతున్నారని, బిజెపి బీసీని ప్రధానమంత్రి చేసిన బీసీలకు ఉపయోగం లేకుండా పోయిందని ఆయన అన్నారు.మాజీ పార్లమెంట్ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్.. మాట్లాడుతూ బీసీల డిమాండ్ల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి దేశంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులను కలిసి బీసీ డిమాండ్లపై పార్లమెంట్లో చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# అక్రమరవాణ కట్టడిలో పౌర సరఫరాల శాఖ భేష్

## కమిషనర్ డిఎస్‌చౌహాన్‌కు కేంద్రమంత్రి జోషి ప్రశంసా పురస్కారం

**హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త:** తెలంగాణ పౌరసరఫరాలశాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ అమలు చేస్తున్న అభిలాషణీయమైన ఆహార దినుసుల రవాణా కారణంగా ప్రజాపంపిణీలో అక్రమపద్దతులు కట్టడి చేయడంతోపాటు ప్రభుత్వ ఖజానాకు గతంలో జరిగిన నష్టాలను తగ్గించారని కేంద్రప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి అన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలంగాణ పౌరసరఫరాలశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్ డిఎస్ చౌహాన్‌కు ప్రతిష్మాత్మకమైన పురస్కారం అందజేసి సత్క రించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జిపిఎస్ ట్రాకింగ్ వంటి ఆధునిక పద్దతులను అవలంబించడం ద్వారా సప్లయ్ చైన్‌మేనేజ్‌ఎంట్‌ను నిర్వహించడంలో దేశానికి ఆదర్శంగా మారిందని ఆయన అన్నారు. డిఎస్‌చౌహాన్ మార్గదర్శకంలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా రూట్ ఆప్టిమైజేషన్ అమలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం పౌర సరఫరాల రవాణాలో విజవంతమైన విధానం అమలు చేయడాన్ని కొత్త ఆవిష్కరణకు కేంద్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రశంసించారు. భారత ఫుడ్ సెక్రటరీ మిగితా రాష్ట్రాలకు ఈ విధానం అమలు చేయడానికి ఉత్తర్వులు జారీచేస్తున్నామని తెలిపారు. డిఎస్ చౌహాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో జిపిఎస్‌ద్వారా రూట్ ఆప్టిమై జేషన్ అమలు చేస్తూ వినూత్న ప్రజా పంపిణీ విధానం 100శాతం అమలు చేస్తూ దేశంలోనే నెంబర్1గా తెలంగాణ నిలిపామని అన్నారు.

# రాష్ట్ర వనరులను కొల్లగొట్టిన కెసిఆర్ కుటుంబం

## పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారు

### శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

**తాండూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త :** మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం రాష్ట్ర వనరులను పూర్తిగా కొళ్లగోట్టారని, పదేళ్ల పాలనలో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తాండూరులో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌తో పాటు శాసనమండలి చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, తాండూరు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంబించారు. అదే విధంగా పట్టణంలోని శాంతినగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ఎంవిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభాపతి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్బంగా ఆశిర్వదించి గెలిపించిన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిందని, తెలంగాణ వనరులను కేసీఆర్ కుటుంబం దోచుకుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌పై నమ్మకంతో రెండు సార్లు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారని, కానీ సద్వినియోగం చేసుకోలేదని, ప్రజా సంక్షమాన్ని విస్మరించారని అన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. రాష్ట్రాన్ని రూ.7లక్షల కోట్ల అప్పులతో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని తెలిపారు.

# పని చేయించుకున్నారు.. జీతాలు ఇవ్వడం లేదు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖలో నూతనంగా నియామకమైన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లతో గత రెండు నెలలుగా పని చేయించుకుంటున్నా మల్టీజోనల్ సిస్టమ్ పేరుతో జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ప్రెసి డెన్షియల్ ఆర్డర్‌కు భిన్నంగా పోస్టింగ్ ఇచ్చారని తొలుత నిజామామాద్ పే అండ్ అకౌంట్ అధికా రులు పొరుగు జోన్ అభ్యర్థులకు అక్టోబర్ నెల జీతాలు నిలిపివేశారు. అది క్రమంగా కరీంనగర్, వరంగల్,ఆదిలాబాద్ సిఇల పరిధిలో పనిచేస్తున్న పొరుగు జోనల్ ఎఇఇల జీతాలు నవంబర్‌నెలలో ఇవ్వకుండా నిలిపి వేశారు. సుమారు వంద మం దికిపైగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు పనిభారం రీత్యా పొరుగు జోన్‌లో పోస్టింగ్ ఇవ్వడంతో వారి జీతాలు చెల్లించకుండా నిలిపివేశారు.మల్టిజోన్ -2కు సంబంధించిన ఉద్యోగులను రాష్ట్రపతి ఉత్తర్వులకు భిన్నంగా మల్టీజోన్-1 పోస్టింగ్ ఇచ్చారని నిజామాబాద్ సిఇ పరిధిలోని పే అండ్ అకౌంట్స్ అధికారి తొలుత అభ్యంతరం తెలుపుతూ అక్టోబరు జీతాలు నిలిపివేశారు. మల్టీజోన్ వన్‌లో ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్,ఖమ్మం,వరంగల్ జిల్లాలు ఉంటాయి. ఆయా సిఇల పరిధిలోని పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్లు నవంబరు నెల జీతాలు చెల్లించకుండా డైరెక్టర్ వర్క్స్ అండ్ అకౌంట్స్ పణీభూషణ్ ఉత్తర్వులు జారీచేయడంతో ఇప్పుడు పొరుగు జోన్‌లో పనిచేస్తున్న ఎఇఇల జీతాలు నిలిపివేశారు. మల్టీజోనల్ -2లో సుమారు 10మందికిపైగా మల్టీజోన్-1 చెందిన వారు పనిచేస్తున్నట్లు తెలిసింది. అదే విధంగా మల్టీజోన్-2కు చెందిన వారు సుమారు 93 మంది మల్టీజోన్ -1లోఎఇఇలుగా నియమించబడినారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 120 మందికిపైగా జోనల్‌పేచితో జీతాలు నిలిపివేయబడ్డాయి.

జోనల్ వ్యవస్థకు భిన్నంగా పొరుగుజోన్‌లో నియామకమైన వారికి జీతాలు చెల్లింపుపై చట్టబద్ధతను వివరించాలని ఇరిగేషన్ శాఖ ఇఎన్‌సి అడ్మిన్ ఓవైపు ఫైనాన్స్‌డిపార్టుమెంట్‌కు అనుమానం నివృత్తికోసం లేఖను కూడా రాశారు. ఫైనాన్స్ నుంచి ఎలాంటి సూచనలు రాకముందే నవంబరు నెల జీతం చెల్లించకుండా ఉత్తర్వులు జారీచేశారు. నిజామాబాద్ పేఅండ్‌అకౌంట్ పరిధిలో కొత్తగా నియామకమై విధుల్లో చేరి రెండు నెలల గడుస్తున్నా కూడా ఎఇఇలకు తొలిజీతం తీసుకోలేదు. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమీషన్ 600వందలకు పైగా ఎఇఇలను సెప్టెంబర్‌నెలలో నియామకం చేసి ఎర్రమంజిల్‌లోని ఇరిగేషన్ ఇఎన్‌సి అడ్మిన్‌కు అభ్యర్థుల జాబితాను అందజేశారు. సెప్టెంబరు 26న జలసౌధలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,

శాఖ మంత్రి పొన్నంప్రభాకర్, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎఇఇలకు నియామక పత్రాలు అందజేశారు.

ఎంతో అంగరంగా వైభవంగా ఈ కార్యక్రమాన్ని జరిపినా జోనల్ వ్యవస్థకు భిన్నంగా పోస్టింగ్ ఇవ్వడంతో యువ ఇంజనీర్లు జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఎఇఇలకు పని ఆధారంగా పోస్టింగ్‌లు ఇస్తారని ఇలా జీతాలు నిలుపుదలచేయడం మొట్టమొదటి సారి అని సీనియర్ ఎఇఇలు నిష్ఠూరాలు పలుకుతున్నారు.

ప్రాజెక్టులువారిగా ఆయా సిఇలకు పనిభారం అనుగణంగా ఇంజనీర్లకు పోస్టింగ్‌లు ఇస్తారని వారు అంటు న్నారు.

# మరోసారి చేతులెత్తేసిన టీమిండియా

## తొలిటెస్ట్‌లో180 పరుగులకే ఆలౌట్

## 94 పరుగుల వెనుకంజలో ఆస్ట్రేలియా



**న్యూఢిల్లీ:** అడిలైడ్ వేదికగా భారత్ ఆస్ట్రేలియాతో మధ్య జరుగుతున్న డే/నైట్ టెస్టులో మొదటి రోజు ఆట ముగిసింది. తొలిరోజు ఆట పూర్తయ్యే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 94 పరుగుల వెనకంజలో ఉంది. ప్రస్తుతం ఆసీస్ స్కోర్ 86-1గా ఉంది. ఉస్మాన్ ఖ్వాజా 13 పరుగులతో ఔట్ కాగా, మార్నస్ లబుషేన్ 20 పరుగులు, నాథన్ మెక్స్వీని 38 పరుగులతో క్రీజ్లో ఉన్నారు. ఉస్మాన్ ఖ్వాజా వికెట్ బుమ్రాకు దక్కింది. అంతకు ముందు టీమిండియా బ్యాటింగ్ ప్రారంభించి 180 పరుగులకు ఆలౌట్ అయింది. టీమిండియా బ్యాటర్లందరూ మరోసారి చేతెలెత్తేయడంతో భారత జట్టు తక్కువ పరుగులకే ఆలౌట్ అయింది. నితీష్ కుమార్‌రెడ్డి 42 పరుగులు, రాహుల్ 37 పరుగులు, శుభమన్ గిల్ 31 పరుగులు చేశారు. రిషబ్ పంత్ 21 పరుగులు చేయగా, అశ్విన్ 21 పరుగులు చేశారు. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఆరు వికెట్లుతీసి భారత బ్యాటింగ్‌ను కుప్పకూల్చాడు. ఈ మ్యాచులో టాస్‌గెలిచిన టీమిండియా బ్యాటింగ్ ఎంచుకుంది. భారత జట్టుకు మ్యాచ్ తొలి బంతిలోనే దిమ్మతిరిగే షాక్ తగిలింది. తొలి ఇన్నింగ్స్ తొలి బంతికే యశస్వీ జైస్వాల్ ఔటయిపోయాడు. స్కోరు బోర్డుపై ఒక్క పరుగు కూడా చేరకముందే భారత జట్టు తొలి వికెట్ కోల్పోయింది. తొలి బంతికే యశస్వీని మిచెల్ స్టార్క్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆ తర్వాత కేఎల్ రాహుల్, శుభ్ మన్ గిల్ టీమిండియాను ఆదుకున్నారు. కంగారు బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జోడీ స్కోరు బోర్డును 50 పరుగుల దాటించి భారత్‌ను మళ్లీ రేసులోకి తెచ్చింది. అయితే 51 బంతుల్లో 31 పరుగులు చేసిన శుభమన్ గిల్ అవుటవ్వడంతో 69 పరుగుల వద్ద భారత జట్టు రెండో వికెట్ కోల్పోయింది.

ఆ తర్వాత భారత బ్యాటర్లు స్కోర్లు చేసినా వాటిని భారీ స్కోర్లుగా మలచడంలో మాత్రం విఫలమయ్యారు. కేఎల్ రాహుల్ కూడా 37 పరుగులు చేసి స్టార్క్ బౌలింగ్లో పెవిలియన్ కు చేరడంతో భారత్ కష్టాల్లో పడింది. ఓ దశలో 69 పరుగుల వరకూ ఒక్కటే వికెట్ కోల్పోయిన టీమిండియా, ఆ తర్వాత 77 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న విరాట్ కోహ్లీ కూడా 7 పరుగులకే అవుట్ కావడంతో 81 పరుగుల వద్ద భారత జట్టు నాలుగో వికెట్ కోల్పోయింది. 81 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన టీమిండియా కష్టాలు తర్వాత కూడా కొనసాగాయి. రోహిత్ శర్మ మరోసారి విఫలం అయ్యాడు. 87 పరుగుల వద్ద రోహిత్ వికెట్‌ను కూడా కోల్పోయింది. హిట్ మ్యాన్ రోహిత్ కేవలం 3 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. కానీ రిషభ్ పంత్‌తో జత కలిసిన నితీశ్ కుమార్ భారత్‌ను మరోసారి ఆదుకున్నాడు.

టాపార్డర్ బ్యాటర్లంతా వెనుదిరుగుతున్నా దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. 21 పరుగులు చేసి పంత్ వెనుదిరిగినా, నితీశ్ మాత్రం కంగారు బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 42 పరుగులు చేసిన నితీశ్‌ను స్టార్క్ అవుట్ చేశాడు. అశ్విన్ కూడా 22 పరుగులతో పర్వాలేదనిపించాడు. దీంతో టీమిండియా 180 పరుగులైనా చేయగలిగింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఆరు వికెట్లు తీసి భారత బ్యాటింగ్‌ను కుప్పకూల్చాడు. బొల్లాండ్ 2, కమిన్స్ రెండు వికెట్లు తీశారు.



# టి20లలో.. సెంచరీల స్పీడ్ గన్స్

## అంతర్జాతీయ క్రికెట్‌లో ట్రిబుల్ సెంచరీల డైనమైట్స్

**న్యూఢిల్లీ:** ప్రస్తుత క్రికెట్‌లో బ్యాటర్స్ ఆధిపత్యం జరుగుతోంది. ఫార్మెట్ ఏదైనా సరే బాల్‌ను బౌండరీకి తరలించే పనిలో బ్యాటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో స్కోర్ బోర్డ్స్‌లో భారీ నంబర్స్ కనపడుతున్నాయి. ఇక పోతే, ప్రస్తుతం జరుగుతున్న దేశవాళీ టోర్నీలో గుజరాత్ ఓపెనర్ ఉర్విల్ పటేల్ ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. ఐపీఎల్ 2025 వేలంలో అమ్ముడు పోని ఈ క్రికెటర్ టీ20 క్రికెట్ టోర్నమెంట్లో వరుసగా రెండోసారి 40 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. టీ20 క్రికెట్ చరిత్రలో వరుసగా రెండోసారి ఇటువంటి సెంచరీ చేసిన ప్రపంచంలోనే తొలి బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ నిలిచాడు. టీ20 క్రికెట్లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన టాప్ బ్యాట్స్‌మన్ గూర్చి తెలుసుకుంటే ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ సైప్రస్పై 27 బంతుల్లో సెంచరీ చేసి ఫాస్టెస్ట్ టి20 సెంచరీ రికార్డును కలిగి ఉన్నాడు. అలాగే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గుజరాత్‌కు చెందిన 26 ఏళ్ల వికెట్ కీపర్, బ్యాటర్ త్రిపురపై 28 బంతుల్లో సెంచరీ కొట్టి చరిత్రలో తన పేరు రాసుకున్నాడు. ఇక యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ 2013లో 66 బంతుల్లో 175 పరుగులు చేశాడు. ఇది ఇప్పటికీ టి20 క్రికెట్లో వ్యక్తిగత బ్యాటర్ చేసిన అత్యధిక స్కోరు. అలాగే భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ 2018 ఐపీఎల్‌లో ఢిల్లీ తరపున ఆడుతున్నప్పుడు బెంగళూరులో పూణే వారియర్స్‌పై 32 బంతుల్లో సెంచరీ చేశాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు లింపోపోపై నార్త్ వెస్ట్ తరఫున 33 బంతుల్లో సెంచరీ చేశాడు. కాగా అత్యంత వేగవంతమైన ట్రిపుల్ సెంచరీచేసిన ప్లేయర్లలో వీరేంద్ర సెహ్వాగ్ ఒకడు. 2008లో చారిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడి ఈ రికార్డు సృష్టించాడు. దక్షిణాఫ్రికాతో చెన్నైలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో సెహ్వాగ్ 319 పరుగుల మారథాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇన్నింగ్స్ 278వ బంతికి సెహ్వాగ్ ట్రిపుల్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో 42 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. సెహ్వాగ్ రెండవ ట్రిపుల్ సెంచరీ పాకిస్థాన్‌పై అతను సాధించిన వేగవంతమైన ట్రిపుల్ సెంచరీల జాబితాలో నాల్గవదిగా మారింది. 2004లో ముల్తాన్‌లో జరిగిన మ్యాచ్‌లో 309 పరుగుల ఇన్నింగ్స్ ఆడిన సెహ్వాగ్.. 364 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ పూర్తి చేశాడు. అంతేకాకుండా ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ సాధించిన బ్యాట్స్‌మెన్స్‌లో వీరేంద్ర సెహ్వాగ్ 278 బంతులు, హ్యారీ బ్రూక్ 310 బంతులు, మాథ్యూ హేడెన్ 362 బంతులు, వీరేంద్ర సెహ్వాగ్ 364 బంతులతో రికార్డు నమోదు చేశారు.

# అండర్19 ఆసియా కప్‌లో..ఫైనల్‌కు భారత్

**న్యూఢిల్లీ:** షార్జా వేదికగా జరుగుతున్న అండర్19 ఆసియా కప్‌లో భారత్ అదరగొడుతోంది. వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకువెళ్లింది. శుక్రవారం శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. 174 పరుగుల లక్ష్యాన్ని 21.4 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి ఛేదించింది. టీమ్‌ఇండియా బ్యాటర్లలో 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మెరుపు అర్ధశతకాన్ని బాదాడు. 24 బంతుల్లోనే అతడు హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 36 బంతులు ఎదుర్కొన్న అతడు 6 ఫోర్లు, 5 సిక్సర్లు బాది 67 పరుగులు చేశాడు. అతడితో పాటు మరో ఓపెనర్ ఆయుష్ మాత్రే (34) రాణించారు. లంక బౌలర్లలో విహాస్ థెవ్మిక, విరన్ చాముదిత, ప్రవీణ్ మనీషాలు తలా ఓ వికెట్ తీశారు. అంతకు ముందు మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక 46.2 ఓవర్లలో 173 పరుగులకు ఆలౌటైంది. లక్విన్ (69) హాఫ్ సెంచరీ చేశాడు. షరుజన్ (42) రాణించాడు. భారత బౌలర్లలో చేతన్ శర్మ మూడు వికెట్లు తీశాడు. కిరణ్, ఆయుష్‌లు చెరో రెండు వికెట్లు పడగొట్టారు. హార్దిక్, గుహలు చెరో వికెట్ సాధించారు. భారత బౌలర్ల ధాటికి లంక 8 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో లక్విన్ – షరుజన్ జోడీ లంకను ఆదుకుంది. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 93 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తరువాత భారత బౌలర్లు మరోసారి విజృంభించడంతో లంక ఓ మోస్తరు స్కోరుకు పరిమితమైంది. ఇక ఫైనల్ మ్యాచ్ డిసెంబర్ 8 ఆదివారం జరగనుంది.



### ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో..

# గుకేశ్, డింగ్ మధ్య కొనసాగుతున్న డ్రా

**న్యూఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్-2024 మ్యాచ్‌లో వరుసగా గేములు డ్రాగా కొనసాగుతున్నాయి. భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, చైనాకు చెందిన డింగ్ లిరెన్ మధ్య జరిగిన తొమ్మిదోగేమ్ 54 ఎత్తుల్లో డ్రాగాముగిసింది. ఇద్దరిమధ్య మొత్తం 14 గేములు జరుగుతాయి. ఇందులో ఇప్పటికి తొమ్మిది గేములు పూర్తయ్యాయి. మరో ఐదు గేములు మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం ఇద్దరూ 4.5 పాయింట్లతో సమఉజ్జీగా ఉన్నారు. ఇక మొదట 7.5 పాయింట్లు సాధించిన ప్లేయర్ విశ్వవిజేతగా నిలుస్తాడు. డింగ్ లిరెన్ తొలి గేములో గెలుపొందగా, చెన్నైకిచెందిన 18ఏళ్ల గుకేశ్ మూడోగేమ్ నెగ్గాడు. మిగతా ఏడుగేములు డ్రాగాముగిశాయి. శనివారం పదోగేమ్ జరుగుతుంది.

# వరల్డ్ టూర్‌లో తరుణ్ సంచలనం

## టాప్ సీడ్ ప్రియాన్షుపై విజయం



**న్యూఢిల్లీ:** తెలంగాణ బ్యాడ్మింటన్ రైజింగ్ స్టార్ తరుణ్ మన్నేపల్లి తన కెరీర్లో గొప్ప విజయాన్ని సాధించాడు. గువాహటి మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-100 టోర్నీలో టాప్ సీడ్, ప్రపంచ 35వ ర్యాంకర్ ప్రియాన్షు రజావత్‌ను బోల్తా కొట్టించి తరుణ్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. అంతకు ముందు జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంప్రచ 77వ ర్యాంకర్ తరుణ్ 24-22, 15-21, 21-13తో ప్రియాన్షును మట్టి కరిపించాడు. 70 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో తొలి ఆటలో తరుణ్ మూడు గేమ్ పాయింట్లను కాచుకొని గేమును సొంతం చేసుకున్నాడు.

రెండో గేమ్‌లో ప్రియాన్షు తేరుకోగా, నిర్ణాయక మూడో గేమ్‌లో తరుణ్ పైచేయి సాధించి అద్భుత విజయాన్ని అందుకున్నాడు. ఇక రాత్రి జరిగే క్వార్టర్ ఫైనల్లో ఆరో సీడ్, చైనాకు చెందిన వాంగ్ జెంగ్ జింగ్‌తో తరుణ్ తలపడనున్నాడు. కాగా భారత్‌కే చెందిన సతీశ్ కుమార్, రవి, ఆయుశ్ శెట్టి కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. మరోపక్క భారత్ క్రీడాకారిణి వలిశెట్టి శ్రియాన్షి పోరాడి ఓడింది. మహిళల సింగిల్స్ విభాగంలో హైదరాబాద్ ప్లేయర్ శ్రియాన్షి పోరాటం ప్రిక్వార్టర్ ఫైనల్లో ముగిసింది. చైనాకు చెందిన వు లువో యుతో జరిగిన మ్యాచ్లో శ్రియాన్షి 21-19, 12-21, 12-21తో ఓటమిపాలైంది. అలాగే భారత్‌కే చెందిన మాన్సి సింగ్, తన్వీ శర్మ, అన్మోల్ ఖరబ్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు.

మహిళల డబుల్స్‌లో తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప, ప్రియ-శ్రుతి మిశ్రా జోడీలు క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాయి. కాగా మిక్స్డ్ డబుల్స్ విభాగంలో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల, రోహిత్-రిదువర్షిణి, అశిత్-అమృత, కనపురం సాతిక్స్ రెడ్డి-వైష్ణవి జోడీలు క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాయి.

**వాణిజ్యం**

# కీలక వడ్డీరేట్లు యథాతథం

**ముంబై, డిసెంబరు 6:** విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించింది. ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం ప్రకటించారు. రెపో రేటు 6.5శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వ సారి కావడం విశేషం. డిసెంబరు 4 నుంచి మూడు రోజుల పాటు ఆర్‌బిఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష జరిగింది. ఆ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం వెల్లడించారు. ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈ సారి కూడా వడ్డీరేట్లలో మార్పులు చేయొద్దని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సారి స్థిర విధాన వైఖరిని కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. 2024-25లో వాస్తవ జిడిపి వృద్ధిరేటు అంచనా 6.6శాతం. గత ద్వైమాసిక సమీక్షలో దీన్ని 7.2 శాతంగా అంచనా వేయగా, ప్రస్తుతం కాస్త తగ్గించాల్సి వచ్చింది. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో వృద్ధిరేటు అంచనాల కంటే తక్కువగా 5.4శాతంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలు పెంపు. గతంలో దీన్ని 4.5 శాతంగా పేర్కొనగా, తాజాగా 4.8శాతం ఉండొచ్చని అంచనా. ఆహార పదార్థాల ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణం అంచనాలను పెంచాల్సి వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ కరెంట్ ఖాతా లోటు స్థిరంగా ఉంటుంది. ద్రవ్యలభ్యత మిగులుస్థాయిలోనే ఉంది. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బలంగా కొనసాగుతున్నాయి. ఆర్థిక రంగం ఉత్తమంగా ఉంది. క్యాష్ రిజర్వ్ రేషియోను 4.5శాతం నుంచి 4 శాతానికి తగ్గిస్తున్నాం. బ్యాంకులకు రూ.1.16 లక్షల కోట్ల నగదును అందుబాటులో ఉంచుతాం. రూపాయి విలువను బలోపేతం చేసేందుకు ఎన్ఆర్ఐ డిపాజిట్లపై వడ్డీరేటు పరిమితిని పెంచుతున్నాం. వ్యవసాయ రంగంలో తనఖా లేని రుణాల పరిమితిని రూ.1.6లక్షల నుంచి రూ.2 లక్షలకు పెంచుతున్నామన్నారు.



# ఒకే రోజు మూడు ఐపిఒలు

**ముంబై, డిసెంబరు 6:** కేలెండర్ సంవత్సరం చివరి నెల అయిన డిసెంబర్ లోనూ ఐపీఓల సందడి కొనసాగనుంది. హ్యుందాయ్, స్విగ్గీ, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ వంటి పేరు మోసిన కంపెనీలు ఇప్పటికే పబ్లిక్ ఇష్యూకు రాగా.. వచ్చేవారమూ అదే తరహా సందడి నెల కొనబోతోంది. ఈ జాబితాలో విశాల్ మెగామార్ట్, మొబిక్విక్, సాయి లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఉన్నాయి. ఈ మూడు ఐపీఓలు ఒకేరోజు (డిసెంబర్ 11న) సబిస్క్రిప్షన్‌కు రానున్నాయి. మూడు కంపెనీల ఇష్యూ పరిమాణం, ధరల శ్రేణి, ఇతర వివరాలు ఇప్పుడు చూద్దాం.

గురుగ్రామ్‌కు చెందిన ఫిన్టెక్ సంస్థ మొబిక్విక్ (వన్ మొబిక్విక్స్ సిస్టమ్స్) ఐపీఓ డిసెంబర్ 11న ప్రారంభం. 13న ముగియనుంది. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.265278గా నిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లు 53 ఈక్విటీ షేర్లు కలిగిన లాట్ను కొనుగోలు చేయవలసి ఉంటుంది. మిగిలిన ధర వద్ద రూ.14,787 వెచ్చించాల్సి ఉంటుంది. పూర్తి తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూ జరగనుంది. ఐపీఓ ద్వారా రూ.572 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ఈ నిధులను ఫైనాన్షియల్, పేమెంట్ సర్వీసెస్ వృద్ధికి, మెషిన్ లెర్నింగ్, ఏఐ అందిపుచ్చుకోవడంతో పాటు టెక్నాలజీ మెరుగునకు వినియోగించనుంది. కొంత మొత్తం సాధారణ అవసరాలకు వినియోగించబడుతుంది. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న సాయి లైఫ్‌సైన్సెస్ తొలి పబ్లిక్ ఆఫర్ కూడా డిసెంబర్ 11న ప్రారంభమై 13నముగియనుంది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.950 కోట్ల విలువైన షేర్లను జారీ చేయనున్నారు. అలాగే 3.81 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించబడుతుంది. గరిష్ఠ ధర వద్ద మొత్తం రూ.3043 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ఇష్యూలో ధరల శ్రేణిని రూ.522రూ.549గా నిర్ణయించింది. కనీసం 27 పేర్లకు (లాట్) దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రూ.14,823 అవసరం అవుతాయి. ఐపీఓ ద్వారా వచ్చిన నిధులను రుణాల చెల్లింపులకు, సాధారణ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 6:** ఆర్బీఐ పరపతి సమీక్ష నిర్ణయాలు మదుపర్లను మెప్పించగా వరుసగా ఐదు రోజుల లాభాలకు బ్రేకపడింది. కీలకమైన రెపోరేటును స్థిరంగా ఉంచిన ఆర్బీఐ.. క్యాష్ రిజర్వ్ రేషియోను మాత్రం 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. జీడీపీ వృద్ధి మందగించిన వేళ సీఆర్ఆర్ తగ్గించొచ్చన్న అంచనాకు మదుపర్లు ముందే రావడంతో.. ఆర్బీఐ ప్రకటన మార్కెట్లో జోష్ నింపలేదు. దీంతో రోజంతా పెద్దగా మెరుపుల్లేకుండానే సూచీలు ఒడుదొడుకుల్లో చలించాయి. సెన్సెక్స్ ఉదయం 81,881.54 పాయింట్ల వద్ద స్వల్ప లాభాలలో అంచనా. ఇంట్రాడేలో 81,506.19-81,825.81 మధ్య కదలాడింది. చివరికి 56.74 పాయింట్ల నష్టంతో 81,708,12 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 35.85 పాయింట్ల నష్టంతో 24,6725 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.68గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఎల్‌అండ్, బటీసీ ప్రధానంగా లాభపడగా, అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ కంపెనీస్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫినెసర్స్ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 1162 బ్రాండ్ వద్ద కొనసాగగా, బంగారం ఔన్స్ ధర 2660 డాలర్ల వద్ద ట్రేడయింది.



సోషల్ మీడియాలో ఆర్బీఐ ఉన్నతాధికారుల
ద్వారా ఆర్థికసలహాలు ఇస్తున్నట్లు
ప్రసారమవుతున్న నకిలీ వీడియోల పట్ల
అప్రమత్తంగా ఉండాల్సిందిగా భారతీయ
రిజర్వ్ బ్యాంక్ ప్రజలని హెచ్చరించడమైనది.

రిజర్వ్ బ్యాంక్ కొన్ని పెట్టుబడి పథకాలను ప్రారంభించినట్లు లేదా మద్దతు ఇస్తున్నట్లు పేర్కొంటూ సోషల్ మీడియాలో ఆర్బీఐ గవర్నర్‌కు సంబంధించిన నకిలీ వీడియోలు ప్రసారం అవుతునట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దృష్టికి వచ్చింది. ఈ వీడియోలు సాంకేతిక సాధనాలను ఉపయోగించి ఇటువంటి పథకాలలో తమ డబ్బును పెట్టుబడి పెట్టమని ప్రజలకు సలహా ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయి.

భారతీయ రిజర్వ్ బ్యాంక్ యొక్క ఏ అధికారి కూడా అటువంటి కార్యకలాపాలలో పాల్గొనడం లేదా మద్దతు ఇవ్వడం లేదని మరియు ఈ వీడియోలు నకిలీవని స్పష్టం చేయడమైనది. రిజర్వ్ బ్యాంక్ ఇలాంటి ఆర్థిక పెట్టుబడి సలహాలు ఇవ్వదు.

అందువల్ల సోషల్ మీడియాలో ప్రసారం చేయబడిన ఇటువంటి నకిలీ (డీప్‌ఫేక్) వీడియోలతో ప్రభావితులయ్యి వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలని హెచ్చరించడమైనది.

ఆర్బీఐ వెబ్ సైట్‌ని సందర్శించేందుకు ఇక్కడ స్కాన్ చేయండి.

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.